

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-9-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 225, పేజీలు : 10+4 వెల : 6.50



26 నుంచి స్కూళ్లకు దసరా సెలవులు 2వ

అటార్నీ జనరల్‌గా మళ్లీ ముకుల్ రోహత్గి 5వ


# బిజెపిది విద్వేష పాలన

## టిఆర్ఎస్‌ది సంక్షేమ సర్కార్

3 శాతానికి పడిపోయిన దేశ వృద్ధిరేటు

జిడిపి పెరగకపోయినా, పెట్రో రేట్లు పెరుగుతున్నాయి

సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్న కేంద్రం

మోడీ సర్కార్‌ను అసెంబ్లీలో నిశితంగా విమర్శించిన ఆర్థిక మంత్రి హరీష్‌రావు



అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఎనిమిదేళ్లలో విఫలం, విషం, విద్వేషంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మార్క్ పాలన సాగుతోందని తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు తీవ్రంగా విమర్శించారు. బిజెపి పాలనలో దేశం సబ్ కా సాత్, సబ్ కా వికాస్ కాదని సబ్‌కా సత్తెనాష్ అయిందన్నారు. దేశం వృద్ధి రేటు 3 శాతానికి పడిపోయిందని, ద్రవ్యోల్బణం అదుపుతప్పిందని, రూపాయి విలువ క్షీణించిందని ఇదీ నరేంద్ర మోదీ బిజెపి పాలన అని మండిపడ్డారు. దేశ జిడిపి పెరగడం లేదు కాని గ్యాస్, డీజిల్, పెట్రోల్ రేట్లు మాత్రం భారీగా పెరుగుతున్నాయిని ఎద్దేవా చేశారు. ఎఫ్ఆర్ఎంబి, కేంద్ర విధానాలపై శాసనసభలో మంగళవారం స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సుదీర్ఘంగా సమాధానమిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాటాల్లోనే.. కేంద్రం సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోంది. బలమైన కేంద్రం బలహీన రాష్ట్రమనే సిద్ధాంతాన్ని అమలు చేస్తోంది. రైతు వ్యతిరేక చట్టాలు, విద్యుత్ చట్టాలు, ఐఎస్‌లపై నిర్ణయాధికారం తదితర వాటి విషయంలో ఏకపక్ష విధానాలు ≫2



మంగళవారం హైదరాబాద్‌లో విఆర్ఎ జెఎసి నాయకులతో భేటీ అయిన మంత్రి కెటిఆర్

# చర్చలు సఫలం!

## విఆర్ఎ సమస్యల పరిష్కారానికి మంత్రి కెటిఆర్ హామీ

20లోగా జిఒ రాకపోతే మళ్లీ ఉద్యమం తప్పదన్న జెఎసి

అప్పటి దాకా శాంతియుత నిరసనలు

అసెంబ్లీ ముట్టడి యత్నం.. లాఠీచార్జి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పేస్కేల్, అర్హులకు ప్రమోషన్లు, కుటుంబంలో ఒకరికి వారసత్వ ఉద్యోగం డిమాండ్లతో 52 రోజులుగా వీఆర్ఏలు చేస్తున్న ఉద్యమానికి రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చింది. మంత్రి కేటీఆర్ వీఆర్ఏ జేఏసి నేతలతో అసెం బ్లీలో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో పాటు ఆందోళన విరమించాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 20న వీఆర్ఏ జెఎసి నేతలతో మళ్లీ చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. అయితే, ఈనెల 20న తమ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ≫2



అసెంబ్లీ నుంచి ఈటల

# సస్పెన్షన్

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల ఆరోపణ

**హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాత వార్త:** తెలంగాణ శాసనసభ నుంచి బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను సస్పెండ్ చేశారు. స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయన్ను సస్పెండ్ చేయాలంటూ శాసనసభ వ్యవహారాల మంత్రి వేములు ప్రశాంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం స్పీకర్ ఈటలను ఈ సమావేశాలు పూర్తయ్యేవరకు సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశం ప్రారంభం కాగానే మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ స్పీకర్‌ను మరమనిషి అన్నందుకు క్షమాపణ చెప్పాలని సూచించారు. క్షమాపణ చెప్పిన తరువాతే మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని స్పీకర్‌ను కోరారు. ఈ విషయంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ తనకు సభ గౌరవం తెలుసుకునని, స్పీకర్ తండ్రి లాంటి వాడు అంటూ మాట్లాడారు. మళ్లీ మంత్రి జోక్యం చేసుకుని స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. ఈసందర్భంగా టిఆర్ఎస్ సభ్యులకు, ఈటల రాజేందర్‌కు మధ్య స్వల్ప వాగ్వాదం ≫2

# అసెంబ్లీ వద్ద టెన్షన్



## ముగిసిన సమావేశాలు

8 కీలక బిల్లులకు ఉభయసభలు ఆమోదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు13:** తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. ఈ నెల 6న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో మొదటి రోజు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం,కమలాపూర్ మాజీ ఎమ్మెల్యే పరిపాటి జనార్ధన్‌రెడ్డిలకు సంతాపం తెలిపి... ఈనెల 12,13 తేదీలకు సభలను వాయిదా వేశారు. తిరిగి సోమవారంనాడు ప్రారంభమైన సభల్లో ప్రశ్నోత్తరాలు రద్దు చేసి... వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. మూడో రోజైన మంగళవారం కూడా ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. అనంతరం శాసనసభలో 8 కీలక బిల్లులను ప్రవేశపెట్టారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 8 బిల్లులకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా కొత్త పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని మంత్రి కెటిఆర్ తీర్మానం ప్రవేశపెట్టారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా తెలంగాణ వచ్చిందన మంత్రి... రాష్ట్రం ఆయనకు రుణపడి ఉంటుందని వివరించారు. జిఎస్టీ చట్ట సవరణ బిల్లును తలసాని ప్రవేశపెట్టగా... జిహెచ్ఎంసీ,మున్సిపల్ చట్ట సవరణ బిల్లును మంత్రి కెటిఆర్ ప్రతిపాదించారు. ఫారెస్ట్ యూనివర్సిటీ ఏర్పాటు బిల్లు, పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట సవరణ బిల్లు, డిఎంఈ,అదనపు డీఎంఈల పదవీ విరమణ వయసు 65 ఏళ్లకు పెంపు బిల్లును అసెంబ్లీ ఆమోదించింది. ఆజామాబాద్ పారిశ్రామిక చట్ట సవరణ బిల్లు,విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు బిల్లులకు పచ్చజెండా ఊపింది. విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు చైర్మన్‌గా..ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ఉంటారని, వీసీలే కమిటీ చైర్మన్లుగా ఉంటారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మరికొన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇవ్వాలని మంత్రి ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లులో ప్రతిపాదించారు. 25శాతం సీట్లను రాష్ట్రానికి చెందిన విద్యార్థులకే కేటాయించేలా ప్రత్యేక నిబంధన పెట్టినట్లు వెల్లడించారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు ఆమోదంతో కావేరీ,గురునానక్,శ్రీనిధి,ఎంఎన్ఆర్, నిక్‌కుమార్ వర్సిటీలకు అనుమతి లభించినట్లయింది. మోటార్ వాహనాల పన్నుల చట్ట సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి పువ్వాడ ఆజయ్ మాట్లాడుతూ వాహనాల విక్రయంలో ప్రభుత్వానికి పన్నులు సరిగా వస్తాయన్నారు. పన్నులు ఎగ్గొట్టకుండా ఉండేందుకు సవరణ బిల్లు అని వివరించారు. డీలర్ల రాయితీ నిలువరించేందుకే పన్నుల చట్ట సవరణ బిల్లు అని తెలిపారు. లారీల అంతరాష్ట్ర పన్నులపై ఏపీ అధికారులతో మాట్లాడుతున్నామన్నారు. గ్రీన్ ట్యాక్స్ అనేది కేంద్ర ప్రభు త్వం తెచ్చిందని సభకు తెలిపారు. ఈ చట్ట సవరణ వల్ల వినియోగదారులకు పెద్దగా ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. వీటన్నింటికీ సభ్యులు మూజువాణీ ఓటుతో ఆమోదం తెలిపారు.అంతకు ముందు తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి పలుసంఘాలు యత్నించాయి. ≫7

# సర్కార్‌ను ఇంకా నిలదీస్తాం

## అందుకే ప్రజా సంగ్రామయాత్ర

ప్రజలపై మోయలేని భారం మోపుతున్న సిఎం

ముఖ్యమంత్రి తన ఫాంహౌజ్‌కు విద్యుత్ బిల్లు చెల్లిస్తున్నారా?: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్




కుత్బుల్లాపూర్ ప్రాంతంలో మంగళవారం బండి సంజయ్ పాదయాత్ర దృశ్యం

**కత్బుల్లాపూర్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి కుటుంబ పాలనకు మొగ్గుచూపుతూ దోచుకుంటున్న తెలంగాణ ప్రభుత్వ అవినీతి, ప్రజా నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకే ప్రజా సంగ్రామయాత్రను నిర్వహిసుతన్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ప్రకటివచారు. గాజులరామారం శ్రీ చిత్తారమ్మ సమీపంలోని మహారాజా ఫంక్షన్‌హాలు నుండి రెండవ రోజులపాదయాత్రను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్‌తో కలిసి జగద్గిరిగుట్ట, గాజులరామారం, రంగారెడ్డినగర్ డివిజన్లలో భారీ కార్యకర్తల, ప్రజల సమూహంతో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ అధ్యక్షతన లెనిన్‌నగర్ చౌరస్తాలో నిర్వహించిన సమావేశ:లో బండి సంజయ్‌పలు విషయాలపై రాష్ట్రప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్లారు. జగద్గిరిగుట్టలోని ప్రభుత్వస్థలం 14 ఎకరాలకుగాను నేడు రెండు ఎకరాలు కూడా లేదని ఈరెండు ఎకరాలను కూడామింగేందుకు టిఆర్ఎస్ నాయకులు వెనుకాడరని విమర్శించారు. టిఆర్ఎస్ నేతల ధనదాహానికి బళ్లు, గుళ్ల సరిపోవడంలేదని గుడిని, గుడిలో లింగాన్ని మింగే ఘనులు టిఆర్ఎస్ నేతలని విమర్శించారు. ప్రభుత్వ నినాదాలైన నీళ్లు, నిధులు, నియామకాలను వదిలేసి తన ఇంట్లో మాత్రం కొడుకు, కూతురు, అల్లుడు, వియ్యంకుడి కొడుకుకు మొత్తం ఐదు ఉద్యోగాలు ఇప్పించుకున్నారని ఎద్దేవాచేశారు. విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపుతున్న ముఖ్యమంత్రి తన ఫాంహౌస్‌కు బిల్లుచెల్లించకపోవడం పై ప్రజలతో కలిసి నిలదీస్తామన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో ఇప్పటికే 600కోట్లను దండుకుంటున్న ప్రభుత్వం మరో 400కోట్ల రూపాయలను వసూలుచేసేందుకు కుట్రపన్నుతుందన్నారు. నిరుపేద విఆర్ఎలపై లాఠీచార్జి చేయించిన ముఖ్యమంత్రి దౌర్జన్యాన్ని తాము అడుగడుగునా నిలదీసేందుకు వెనుకడుగు వేయబోమన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ≫2

# మొత్తం అప్పు రూ.3,29,980 కోట్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాత వార్త:** తెలంగాణకు మొత్తం అప్పు 3,29,980 కోట్ల రూపాయలు ఉంది. రాష్ట్ర ప్రజల తలసరి అప్పు అయితే 94, 272 రూపాయలు మాత్రమే. అదే కేంద్రం అప్పులు 1,52,17,910 కోట్ల రూపాయలు ఉంది. తద్వారా దేశ ప్రజలపై తలసరి 1,25,679 రూపాయలు అప్పు ఉంది. అప్పులు చేసిన రాష్ట్రాల్లో తెలంగాణ కంటే ముందు 22 రాష్ట్రాలు ఉన్నాయని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు వివరించారు. ఎఫ్ఆర్ఎంబి, కేంద్ర విధానాలపై శాసనసభలో మంగళవారం స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. పంజాబ్ అప్పు జిఎస్‌డిపిలో 42.5 శాతం ఉంది. తెలంగాణ మాత్రం జిఎస్‌డిపిలో 23.5 శాతంగా ఉంది. రిజర్వ్ బ్యాంక్ నోట్‌లో అతి ఎక్కువ అప్పుల్లో కూరుకుపోయి, వాటిని చెల్లించ లేదని స్థితిలో బీహార్, కేరళ, పశ్చిమబెంగాల్, రాజస్థాన్ తదతర 5 రాష్ట్రాల ఉన్నట్లు వెల్లడించింది. ఆ జాబితాలో తెలంగాణ లేదు. తీసుకొచ్చిన అప్పులను ఆస్తులను పెంచేందుకు వినియోగించాం. కాళేశ్వరం ప్రాజెక్టు అతి తక్కువ ≫2





# 86 పార్టీలపై వేటు

## మరో 253 పార్టీలను జాబితా నుంచి తొలగించిన ఎలక్షన్ కమిషన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** దేశవ్యాప్తంగా ఎన్నికలసంఘం గుర్తింపులేని రాజకీయ పార్టీలపై ఫోకస్ పెట్టింది. మంగళవారం కొత్తగా 86 రిజిస్టర అయిన గుర్తింపులేని రాజకీయ పార్టీలను జాబితానుంచి తొలగించింది. ఇవన్నీ కూడా మనుగడలో లేవని తేల్చింది. అంతేకాకుండా మరో 253 పార్టీలు నిరర్ధకంగాను, క్రియాశీలకంగా లేవని ప్రకటించింది. ఈ ఏడాది మేనెలనుంచి ఇప్పటి వరకూ ఎన్నికలసంఘం 537 రాజకీయ పార్టీలపై చర్యలు తీసుకుంది. ఇవన్నీ కూడా తమ లావాదేవీలు, వార్షిక నివేదికలను ఇవ్వడంలోకూడా ఘోరంగా విఫలం అయ్యాయి. సాధ్యమైనంతగాపరిశీలనలో ఇవన్నీ కూడా మనుగడలో లేవని తేలింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్ అనూప్‌చంద్రపాండే ఈ 253 పార్టీలపైనా చర్యలకు ఉపక్రమించారు. బీహార్, ఢిల్లీ, ≫2



కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 61.44 కోట్లు

మరణాలు-65.18 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 4,355

మరణాలు - 6

రాష్ట్రంలో కొత్తగా

**129 కేసులు**

మృతులు జీరో

2వ

# మోడీపై కెసిఆర్ దుష్ప్రచారం

## మోటార్లకు మీటర్ పెట్టాలని కేంద్ర గెజిట్‌లో లేనేలేదు

విద్యుత్ సంస్థల బకాయిలను తేల్చాలి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 13 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి, కేంద్రం ప్రభుత్వంపై సిఎం కెసిఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌ను మించిన నియంత, అప్రజాస్వామిక వాది మరొకరు లేరు అన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం గెజిట్‌లో ఎక్కడా కూడా లేదన్నారు. విద్యుత్ సంస్థల బకాయిలను తేల్చాలంటూ డిమాండ్ చేశారు. ఉద్యోగాలకు జీతాలు ఇవ్వలేదని, డిస్కంలు బాగుపడాలని కోరుకుంటూ కేంద్రం గెజిట్ విడుదల చేసిందని తెలిపారు. భవిష్యత్తులో కోతలు లేని విద్యుత్ అందించాలన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని తామెందుకు చెబుతామన్నారు. ఉచితంగా ఇస్తుంటే ఎందుకు వద్దంటామన్నారు. రైతుల కోసం కేంద్రం కూడా అనేక కార్యక్రమాలు చేస్తుందన్నారు. సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించేందుకు బిజెపి సిద్ధమైందని, అదే రోజు నుంచి తెలంగాణ సమైక్యతా వజ్రోత్సవాలు నిర్వహించాలని టిఆర్ఎస్ ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రచారాలకు యాడ్ ఏజెన్సీలు నో చెప్పాయన్నారు. తమకు అవకాశం ఇవ్వకుండా మెట్రో పిల్లర్లు, ఆర్‌టిసి బుక్ చేసుకుందని, సిఎం కెసిఆర్ చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం కోసం ఆర్‌టిసి బస్సులు అడిగితే మాకు ఇవ్వమన్నారు. లెటర్ అడిగితే భయపడ్డారన్నారు. బస్సు అద్దె రూ.6000 నుంచి రూ. 18000లకు పెంచాన్నారు. అసద్‌ను ఒప్పింది సిఎం కెసిఆరే సమైక్యత దినోత్సవం లేఖ రాయించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సమావేశాలు సిఎం కెసిఆర్ ఎందుకు రావడం లేదన్నారు. మోడి హయాంలో పైరవీలు లేకుండా పోయాయన్నారు. మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవితలకు ఎందుకు కరోనా వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. నేను వాళ్లను చాలా రోజులు అయిందన్నారు. చీఫ్ జస్టిస్ ప్రమాణ స్వీకారంలో కెసిఆర్‌ను కలిశానన్నారు. కెసిఆర్ కుటుంబంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. లోకసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ సీట్లు అందుకే తగ్గాయి. గట్టిగా కొట్లాడేవారుంటే ప్రజలు టిఆర్ఎస్ ఓటేయ్యరు. నాగార్జునసాగర్‌లో మాకు అభ్యర్థి సరిగా లేకనే ఒడిపోయామన్నారు. అంబర్‌పేటపై నాకు జీవితాంతం అఫెక్షన్ ఉంటుందన్నారు.

తెలంగాణ గ్రామల్లో బిజెపి లేకపోతే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామబాద్ ఎంపి సీట్లు ఎలా గెలిచామంటూ ప్రశ్నించారు. తమ కార్యకర్తలు ఒక్క రోజు కూడా ఇంట్లో ఉండకుండా కష్టపడుతున్నాని, సమస్యలపై ఆందోళన చేస్తున్నారన్నారు.

లాఠీ దెబ్బలు తింటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జార్ఖండ్, బిహార్, రాజస్థాన్‌లలో బిజెపి గెలుస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ ఓడిపోతుందన్నారు. బెంగల్‌లో డబ్బు పట్టుబడిన తరువాత మమత వీక్ అయ్యారన్నారు. కలగూర గంప రాజకీయాలు దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయని వాటి వల్ల ఏమీ కాదన్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో నిత్యావసర ఔషధాల జాబితాను విడుదల చేస్తున్న కేంద్ర కుటుంబ సంక్షేమ మంత్రి మన్సుక్ మాండవీయ

## 26 నుంచి స్కూళ్లకు దసరా సెలవులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు13:** రాష్ట్రంలోని పాఠశాలలకు ఈ నెల 26 నుంచి వచ్చే నెల 8 వరకు ప్రభు త్వం దసరా సెలవులు ప్రకటించింది. ఈమేర కు అన్ని జిల్లాల విద్యాధికారులకు సర్క్యులర్ పంపించింది. ఈనెల 25,అక్టోబర్ 9వ తేదీ ఆదివారాలు కావడంతో మొత్తం 15రోజుల పాటు సెలవులు కొనసాగనున్నాయి. అక్టోబర్ 10న స్కూళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. కాగా,అక్టోబర్ 5న దసరాపండుగ జరగనుంది.

# విద్వేష పాలన

>> అవలంబిస్తోంది. గ్యాస్ ధరలు 400 రూపాయల నుండి 1,200 రూపాయలు చేసింది. గ్యాస్ సిలెండర్‌పై మోదీ ఫోటోను పెట్టుకోండి. ?ఇంటిం టికీ ఫోటో పోతుంది. ప్రజలపై ప్రేమ లేదు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గినా దేశంలో మాత్రం తగ్గడం లేదు. బేటీ బచావో, బేటీ పడావో కాదు నా బేటీకి బచావో, నా బేటీక పడావోలా తయారైంది. ఇక అవినీతి గూర్చి చెప్పాల్సిన అవసరం లేనే లేదు. కర్నాటకలో కమీషన్లు ఇవ్వలేక కాంట్రాక్టరు ఆత్మహత్య చేసుకున్నారు. విదేశీ నల్లధనం, పేదల బ్యాంకు ఖాతాల్లో 15 లక్షల రూపాయలు, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం రెట్టింపు, మేక్ ఇన్ ఇండియా,నదుల అనుసంధానం, పెద్ద నోట్లరద్దు,ఎంఎస్‌ఎంఈలకు గంట లోపే రుణాలు, అర్హులందరికీ ఇండ్లు, గంగానదీ ప్రక్షాళన, టెర్రరిజం కూకటి వేళ్లతో పెకిలించడం వంటి హామీలు అమలులో కేంద్రం ఫెయిల్. కేంద్రంలోని బిజెపిది వైఫల్యాల చరిత్ర. అన్నీ ఉత్తమాటలు, భ్రమ పెట్టడం తప్ప ఏమీ లేదు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం బిజెపి సిద్ధాంతం, సంస్థలను అమ్మడం, ఉద్యోగాలను ఊడగొట్టడం, పాలిచ్చే ఆవులాంటి ప్రపంచంలోనే అతి పెద్ద ఎల్‌ఐసిని అమ్మకం పెట్టింది. ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతోంది.

**కేంద్రం తెలంగాణకు 1,05,812 కోట్లు రావాలి**

రాజ్యాంగ పరంగా రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులు ఇచ్చినట్లయితే తెలంగాణ లక్ష కోట్ల రూపాయల అప్పు చేయాల్సిన అవసరం వచ్చి ఉండేది కాదు. కేంద్రం నుండి తెలంగాణకు 1,05,812 కోట్ల రూపాయలు రావాల్సి ఉంది. ఎఫ్ఆర్ఎంబికి సంబంధించి 15,033 కోట్ల రూపాయలు, విద్యుత్ సంస్కరణల్లో భాగంగా వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్ట నందుకుగాను ఎఫ్ఆర్ఎంబిలో 1/2 శాతం మేర 6,104 కోట్ల రూపాయలు, 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం ఇవవ్వకుండా కోత పెట్టిన 5,374 కోట్ల రూపాయలు, 14వ ఆర్థిక సంఘంకు సంబంధించి స్థానిక సంస్థలకు 817 కోట్ల రూపాయలు, విద్యుత్ బకాయిలు 17,800 కోట్ల రూపాయలు, ప్రత్యేక గ్రాంటు 135 కోట్ల రూపాయలు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తదితర వాటికి నిధుల విడుదలలో కోత..ఇలా తెలంణాకు మొత్తంగా 1,05,812 కోట్ల రూపాయలు కేంద్రం నుండి రావాల్సి ఉంది.

**కేంద్రానికో నీతి, రాష్ట్రానికో నీతా?**

ఎఫ్ఆర్ఎంబి చట్టంలో కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోంది. కేంద్రం, రాష్ట్రాలు తమ రుణ పరిమితిపై సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. దీని కోసం హైపదర్ ఇంటర్ గవర్నమెంట్ కమిటీ అంటే కేంద్ర, రాష్ట్రాల నుండి సభ్యులతో కూడిన కమిటీని వేసి ఎఫ్ఆర్ఎంబిపై చర్చించాలని 15వ ఆర్థిక సంఘం తన నివేదికలో పేర్కొంది. కానీ ప్రభుత్వం ఇటువంటిది చేయకపోగా, ఏకపక్షంగా ఎఫ్ఆర్ఎంబి చట్టాన్ని సవరించింది. కమిటీని ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు తీసుకున్నట్లయితే సరైన నిర్ణయం జరిగేది. అయితే రాష్ట్రాలను బలహీనపరచాలనే ఉద్దేశ్యంతో కమిటీని వేయకుండా ఎఫ్ఆర్‌బిఎం చట్టానికి సవరణలు చేసింది. పైగా ఆ సవరణలను కేంద్రం పాటించదట, రాష్ట్రాలే పాటించాలట. కేంద్రానికి ఒక నీతి, రాష్ట్రానికి ఇంకో నీతా? ద్వంద్వ వైఖరికి కేంద్రం పాల్పడుతోంది. రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులను దెబ్బతీసేందుకు కుట్రకుపాల్పడుతోంది. తెలంగాణలో రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు ఆమోదం లభించిన తరువాత అప్పుల్లో కోత పెడతామంటే ఎలా? రాష్ట్రాలతో చర్చించకుండా, రాష్ట్రాలపై బలవంతంగా ఎఫ్ఆర్ఎంబిని రుద్దింది. తెలంగాణ ఆర్థిక స్థితి గతులను దృష్టిలో ఉంచుకుని 6,268 కోట్ల రూపాయలు ఇవ్వాని 15వ ఆర్థిక సంఘం సూచించింది. కుట్ర, కక్షతో కేంద్రం తెలంగాణకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా రాష్ట్ర రుణ పరిమితి తగ్గించింది. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ తదితర ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాల్సిందిగా నీతి ఆయోగ్ సిఫార్సు చేసినా ఒక్క రూపాయి కూడా ఇవ్వ లేదు. అంతేకాకుండా రాష్ట్రానికి రావాల్సిన సిఎస్ఎస్ గ్రాంట్ 495 కోట్ల రూపాయలను ఆంధ్రప్రదేశ్‌కు మళ్లించింది. ఈ నిధుల విషయంలో పొరపాటు జరిగినట్లు కేంద్రం అంగీకరించినా ఇప్పటి వరకూ వాటిని తెలంగాణకు ఇవ్వ లేదు. కేంద్రంనుండి రాష్ట్రాలకు ఇచ్చే పన్నుల వాటాను 32 నుండి 42 శాతానికి పెంచినా సెస్‌ల రూపంలో కోత పెట్టింది. సెస్ పేరుతో దొడ్డిదారిన కేంద్రం ఆదాయాన్ని పెంచుకుంది. ఈవిధంగా సెస్‌ల మీద 2021-22లో 22.56 శాతం మేర కేంద్రం ఆదాయాన్ని సమకూర్చుకుంది. వాస్తవంగా తెలంగాణకు వచ్చిన పన్నుల వాటా కేవలం 29.6 శాతం మాత్రమే. 12.4 శాతాన్ని నష్టపోవాల్సి వచ్చింది. ?42 శాతం మేర పన్నుల వాటాను తెలంగాణకు ఇచ్చినట్లయితే 33,712 కోట్ల రూపాయల మేర గ్రాంటు వచ్చేది. కానీ దాన్ని అమలు చేయకపోవడంతో ఆ మేరకు పన్నుల వాటాను నష్టపోవాల్సి వచ్చింది.

**సొంత పన్నుల రాబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్**

తెలంగాణలో అప్పులే కాదు ఆదాయం పెరిగింది. సొంత పన్నుల రాబడిలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచింది. ఆదాయ పెరుగుదలలో 11.5 శాతం వృద్ధి రేటుతో మొదటి స్థానంలో ఉంది. దేశ జీఎస్‌డిపికి రాష్ట్రం జనాభా కంటే 4.9 శాతం కంట్రిబ్యూట్ చేస్తోంది. తెలంగాణ తలసరి ఆదాయం 1,12,162 రూపాయల నుండి 2021-22 నాటికి 2,75,443 రూపాయలకు పెంచుకుంది. పన్నుల రూపంలో కేంద్రానికి 3,65,797 కోట్ల రూపాయలు ఇచ్చాం. అందులో రాష్ట్రం వాటాగా తిరిగి ఇచ్చింది కేవలం 1,96,448 కోట్ల రూపాయలు మాత్రమే. 1,69,349 కోటన రూపాయల మేర సొమ్మును కేంద్రాన్ని, ఇతర రాష్ట్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆదుకున్నారు. అలాగే తెచ్చిన అప్పులను కూడా విద్యుత్, సాగు నీరు, తాగు నీరు వంటి ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఒక్క రూపాయని కూడా ఆస్తుల పెంచడానికే వినియోగించాం. దేశంలోనే మిషన్ భగీరథ ఆదర్శంగా నిలిచి తెలంగాణ ఛాంపియన్ అయిందని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:13/09/22

DAY - SINGAM SERIES Dr No:152
1st Prize Rs.100000/- 561378
2nd Prize Rs.7000/- 55010
3rd Prize Rs.3500/-
00146 12560 19450 48894 49654
62082 74201 86164 87927 95034
4th Prize Rs.200/-
0731 1310 2890 3685 3715 4016 4079
4093 6954 9706
5th Prize Rs.100/-
1708 2298 3231 3840 3914 5200 5509
6275 7481 9211
6th Prize Rs.50/-
0035 1523 3507 4806 6107 7649 9324
0095 2041 3545 4864 6192 7794 9412
0102 2090 3701 4924 6284 7854 9505
0400 2295 3733 5208 6315 7944 9572
0481 2403 3822 5318 6473 8124 9628
0565 2453 3939 5429 6542 8224 9673
0688 2634 3972 5442 6750 8349 9678
0707 2899 4080 5491 6911 8475 9687
0821 2967 4089 5533 6930 8516 9716
1070 3254 4198 5664 6947 8536 9904
1206 3284 4399 5802 7010 8753
1339 3319 4520 5846 7066 8849
1347 3382 4538 5865 7419 8892
1420 3407 4646 6031 7439 9051
1493 3447 4649 6079 7546 9060

DAY - KUIL SERIES Dr No:152
1st Prize Rs.100000/- 435163
2nd Prize Rs.7000/- 19559
3rd Prize Rs.3500/-
15582 25908 39364 51074 64090
76256 76357 77157 77250 93799
4th Prize Rs.200/-
0481 1365 1941 2083 3627 5162 6755
7986 8269 9357
5th Prize Rs.100/-
0175 1259 3464 3945 4453 6202 6293
6947 7367 8063
6th Prize Rs.50/-
0059 1128 2993 5009 6582 8285 9477
0412 1177 3296 5200 6773 8295 9509
0454 1358 3317 5219 6901 8384 9514
0476 1535 4063 5309 6910 8505 9537
0569 1600 4176 5341 6924 8510 9560
0590 1650 4222 5366 7134 8627 9583
0683 1683 4419 5376 7216 8732 9654
0734 1757 4562 5380 7316 8843 9684
0782 1829 4598 5419 7389 8974 9904
0804 1855 4637 5584 7597 8984 9984
0814 1874 4789 5903 7776 9095
0820 2033 4821 6201 7893 9099
0912 2103 4887 6264 7944 9109
0964 2675 4906 6328 7979 9142
0989 2859 4954 6439 8204 9415

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:13/09/22

DAY - ROSA SERIES Dr No:152
1st Prize Rs.100000/- 227186
2nd Prize Rs.7000/- 29141
3rd Prize Rs.3500/-
13672 14919 20800 23434 34626
39406 48005 75321 96907 97489
4th Prize Rs.200/-
0114 0157 0926 0931 5772 7286 7576
7620 7723 8981
5th Prize Rs.100/-
0398 0719 1651 2896 4900 6671 6818
7665 9498 9951
6th Prize Rs.50/-
0101 1088 2171 3335 5612 7227 8777
0110 1219 2178 3560 5701 7279 8913
0136 1351 2379 3854 5873 7524 8928
0166 1376 2385 3904 5955 7735 9089
0211 1378 2474 4059 6024 7923 9166
0215 1555 2507 4321 6056 8001 9203
0262 1582 2530 4465 6192 8002 9245
0293 1690 2572 4770 6288 8047 9376
0312 1710 2737 4807 6339 8179 9570
0580 1760 2845 4984 6464 8400 9895
0592 1881 2946 5179 6665 8430
0782 1945 2957 5261 6768 8512
0795 1991 2979 5282 6834 8544
0806 2013 3195 5573 6882 8633
0916 2098 3275 5608 7143 8688

DAY - DEER SERIES Dr No:152
1st Prize Rs.100000/- 647241
2nd Prize Rs.7000/- 24727
3rd Prize Rs.3500/-
01069 11925 14664 21319 23697
29214 48231 48272 53869 58479
4th Prize Rs.200/-
0173 0712 3916 5020 5116 6409 6804
7079 9059 9213
5th Prize Rs.100/-
0536 0547 3133 5155 5779 6466 7691
8496 8937 9850
6th Prize Rs.50/-
0121 1418 2882 4492 5748 7017 9397
0255 1517 3094 4507 5806 7056 9424
0268 1539 3121 4548 6129 7213 9452
0380 1574 3188 4583 6196 7463 9545
0439 1820 3210 4827 6314 7500 9556
0441 1936 3413 4841 6342 7532 9576
0539 2037 3679 4852 6395 7547 9641
0636 2198 3840 5043 6418 7548 9711
0709 2368 4001 5188 6521 8186 9784
0866 2371 4178 5202 6603 8236 9907
0992 2549 4398 5212 6624 8289
0997 2567 4401 5370 6737 8396
1045 2615 4454 5391 6887 8620
1117 2770 4460 5394 6923 9338
1166 2783 4461 5530 7013 9394

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:13/09/22

DAY - THANGAM SERIES Dr No:152
1st Prize Rs.100000/- 589749
2nd Prize Rs.7000/- 32204
3rd Prize Rs.3500/-
05688 13430 17153 21096 38756
44037 58457 71803 78979 98077
4th Prize Rs.200/-
2718 2771 4123 4516 5464 6013 6232
6441 7231 8477
5th Prize Rs.100/-
0022 0273 0970 3798 3866 5200 6804
7591 8595 9765
6th Prize Rs.50/-
0065 1564 3141 3995 5988 8146 9298
0104 1636 3154 4094 6029 8479 9429
0181 1717 3181 4385 6338 8565 9439
0235 1784 3213 4475 6385 8585 9514
0277 1860 3406 4488 6474 8647 9598
0357 1966 3457 4670 6907 8648 9716
0389 1989 3462 5071 6994 8664 9819
0396 2023 3504 5100 7105 8799 9823
0464 2071 3547 5187 7259 9052 9835
0490 2526 3591 5442 7465 9104 9979
0510 2577 3596 5654 7554 9130
1188 2637 3701 5746 7556 9246
1200 2734 3840 5919 7586 9254
1335 2869 3882 5948 7973 9259
1433 3014 3973 5951 8099 9260

DAY - VAIRAM SERIES Dr No:11
1st Prize Rs.50000/- 746923
2nd Prize Rs.7000/- 05760
3rd Prize Rs.3500/-
08206 10139 18511 26885 39540
48827 50960 66799 67449 97435
4th Prize Rs.200/-
0786 1294 3517 4412 4836 5182 8006
8279 9436 9787
5th Prize Rs.100/-
1205 2479 3372 3878 5288 6043 6747
7273 8629 9332
6th Prize Rs.50/-
0175 1694 3315 4671 5737 7161 8703
0379 1708 3357 4738 5836 7212 8910
0694 1808 3426 4749 5965 7261 9155
0803 1959 3432 4788 5992 7298 9221
0873 2085 3595 4808 6478 7328 9379
0892 2158 3780 4897 6592 7454 9498
0920 2224 3891 4975 6642 7550 9574
0959 2418 3895 5141 6673 7700 9627
1011 2460 3938 5148 6738 7874 9635
1080 2491 4030 5360 6820 8008 9936
1162 2508 4124 5389 6837 8178
1213 2978 4160 5507 6866 8382
1261 3011 4210 5537 6882 8394
1384 3217 4367 5610 6917 8463
1492 3289 4378 5694 7134 8517

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:13/09/22

DAY - NALLANERAM SERIES Dr No:152
1st Prize Rs.50000/- 124995
2nd Prize Rs.7000/- 99202
3rd Prize Rs.3500/-
10545 10569 12979 20505 22999
37427 61654 74045 74276 75817
4th Prize Rs.200/-
1329 1438 2986 3472 6841 7552 7661
7952 8615 9814
5th Prize Rs.100/-
1183 1340 1683 3955 5023 7134 7581
7676 8047 8462
6th Prize Rs.50/-
0007 1621 3553 5244 6176 7789 8956
0037 1763 3715 5300 6246 7810 9022
0058 1901 3816 5314 6394 7883 9376
0105 1904 3927 5315 6568 7929 9407
0348 2291 3967 5345 6625 7934 9452
0397 2319 4199 5371 6751 8192 9515
0484 2669 4294 5586 6760 8208 9764
0722 2905 4377 5593 6871 8351 9915
0770 2974 4416 5607 6983 8404 9924
1059 3152 4485 5674 7116 8555 9941
1116 3162 4721 5753 7211 8677
1176 3219 4768 5837 7619 8816
1275 3372 4905 5868 7718 8863
1465 3478 4921 6139 7719 8920
1566 3505 5084 6154 7780 8921

DAY - MANI SERIES Dr No:11
1st Prize Rs.50000/- 318267
2nd Prize Rs.7000/- 19173
3rd Prize Rs.3500/-
14657 15675 17171 36298 42417
48005 63334 72559 72621 73155
4th Prize Rs.200/-
0207 0361 2367 2875 3628 5518 7702
8584 9471 9913
5th Prize Rs.100/-
0219 0587 1764 1908 1980 2952 4137
4719 5979 8159
6th Prize Rs.50/-
0129 1513 3114 3923 6023 7521 9345
0232 1688 3119 4191 6138 7537 9396
0376 1787 3190 4275 6148 7622 9456
0436 1875 3195 4350 6255 7785 9527
0463 1884 3250 4437 6355 7848 9659
0491 1922 3424 4699 6411 7945 9740
0505 1974 3471 4745 6580 8034 9829
0647 2164 3598 4820 6858 8059 9886
0834 2429 3667 5123 6950 8297 9890
0855 2556 3673 5142 6964 8358 9969
0904 2680 3706 5231 7028 8763
1120 2839 3714 5295 7090 8894
1125 2924 3716 5532 7152 8902
1360 2939 3799 5639 7373 8955
1440 3074 3910 5735 7388 8993

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:13/09/22

DAY - KUMARAN SERIES Dr No:152
1st Prize Rs.50000/- 826848
2nd Prize Rs.7000/- 35216
3rd Prize Rs.3500/-
21076 39833 48236 50116 51074
51629 58044 64723 69259 81636
4th Prize Rs.200/-
0774 1032 3443 5390 6013 6492 7211
8591 8606 9869
5th Prize Rs.100/-
0610 1190 2723 3338 3526 4117 5779
6647 8177 9989
6th Prize Rs.50/-
0134 1757 3174 4727 5702 7661 8801
0339 1824 3284 4819 6002 7704 8914
0347 1827 3359 4835 6134 7794 9099
0468 2162 3459 4840 6278 7976 9294
0470 2190 3641 4952 6281 7992 9411
0649 2336 3904 4973 6302 8041 9550
0661 2362 3996 5027 6541 8067 9652
0734 2365 4068 5116 6595 8084 9660
0739 2381 4189 5176 6608 8092 9893
0791 2419 4250 5248 6771 8215 9979
0820 2717 4277 5340 6967 8238
0955 2740 4325 5413 6983 8267
1353 2907 4352 5470 7309 8551
1415 2991 4410 5650 7443 8632
1643 3088 4520 5667 7456 8659

DAY - VISHNU SERIES Dr No:152
1st Prize Rs.50000/- 632624
2nd Prize Rs.7000/- 47685
3rd Prize Rs.3500/-
10245 55032 67266 68803 79501
81142 83228 86706 87885 90591
4th Prize Rs.200/-
0741 1681 1904 3127 3695 4513 6315
6666 6718 6972
5th Prize Rs.100/-
0148 0246 1465 2564 2680 4020 4192
4396 7554 8400
6th Prize Rs.50/-
0015 1347 3137 4404 6213 7375 8756
0121 1392 3183 4542 6322 7417 8809
0270 1406 3250 4674 6412 7504 8948
0318 1442 3416 5068 6424 7583 8961
0338 1482 3629 5109 6437 7778 9078
0350 1626 3689 5144 6439 7794 9196
0363 1679 3706 5426 6693 7986 9325
0523 1856 3748 5444 6704 8116 9408
0545 1963 3822 5539 6755 8195 9653
0577 2081 3872 5558 6869 8366 9692
0685 2165 3941 5887 7012 8521
1024 2535 4066 5909 7024 8524
1036 2548 4265 5945 7093 8535
1257 3029 4280 6095 7146 8658
1313 3045 4377 6199 7330 8728

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:13/09/22

SWARNALAXMI SERIES Dr No:152
1st Prize Rs.50000/- 948405
2nd Prize Rs.7000/- 61192
3rd Prize Rs.3500/-
15405 26527 37924 48618 59430
59516 61839 72244 83265 94101
4th Prize Rs.200/-
1639 3418 3537 3653 4137 4659 5867
6563 7639 9947
5th Prize Rs.100/-
1706 1986 3727 4254 4810 5453 5990
7003 7044 8984
6th Prize Rs.50/-
0158 1856 3566 4564 6273 7893 9230
0403 1908 3659 4592 6330 8185 9270
0471 2082 3800 4622 6721 8197 9372
0651 2197 3849 4673 6834 8289 9380
0763 2326 3918 4894 6882 8647 9456
0773 2536 3947 5220 6894 8676 9687
0810 2565 3962 5279 6917 8695 9721
0855 2567 3982 5362 7114 8718 9723
0986 2689 4056 5603 7251 8817 9794
1082 3004 4111 5707 7343 8927 9979
1232 3161 4211 5825 7461 8991
1340 3173 4286 5888 7584 9091
1630 3225 4356 6133 7613 9099
1638 3239 4418 6144 7655 9125
1739 3255 4422 6250 7675 9131

DAY - LION SERIES Dr No:11
1st Prize Rs.50000/- 193845
2nd Prize Rs.7000/- 58864
3rd Prize Rs.3500/-
14732 25986 36595 47403 58315
69780 71116 71813 82373 93228
4th Prize Rs.200/-
0291 0441 0677 4391 6375 6771 6953
8145 8329 9839
5th Prize Rs.100/-
0596 1249 1970 2714 6088 6131 6207
6892 8034 9739
6th Prize Rs.50/-
0075 0913 2497 4164 5833 7642 8464
0196 0928 2604 4198 5889 7644 8600
0213 0966 2622 4379 6164 7741 8783
0565 1346 2670 4437 6165 7862 8930
0604 1358 2921 4643 6509 8004 9349
0627 1383 3123 4796 6536 8110 9371
0679 1695 3314 4959 6581 8124 9554
0718 1764 3444 5017 6591 8148 9630
0722 2019 3451 5038 6605 8152 9631
0740 2070 3540 5110 6644 8162 9717
0785 2150 3595 5302 6773 8168
0807 2172 3621 5317 7136 8262
0850 2217 3873 5321 7411 8344
0863 2251 3972 5522 7443 8446
0875 2439 4040 5735 7538 8455

# అసెంబ్లీ నుంచి ఈటల సస్పెన్షన్

>> చేసుకుంది. ఈ సందర్భంగా సభా గౌరవాన్ని పాటించకుండా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సభ నుంచి ఈటలను సస్పెండ్ చేయాలంటూ సభ్యుల నినాదాలు చేశారు. స్పీకర్‌ను మరమనిషి అంటూ ఈటల సంభోదించారని సభకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ కోరారు. సభలో కొనసాగే అర్హత లేని మరో సభ్యులు బాల్కసుమాన్ అన్నారు. ఈటల మాట్లాడేందుకు ప్రయత్నించగా క్షమాపణ చెప్పిన తరువాత చర్చలో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వాలంటూ స్పీకర్‌కు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈటల అమర్యదగా మాట్లాడారని.. సభలో చర్చ కంటే బయట రచ్చకే ఆయన మొగ్గు చూపుతున్నారని ఈటలను సస్పెండ్ చేయాలన్నారు. ఈటల రాజేందర్ సభలో ఉండాలనే తాము కోరుకుంటున్నామని, క్షమాపణ చెప్పి సభలో అన్ని చర్చల్లో పాల్గొనలన్నారు. అలా జరగని పక్షంలో తదుపరి చర్యలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఆ తరువాత స్పీకర్ స్పందిస్తూ సభా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని, సభ మూడ్‌ను అర్థం చేసుకోవాలని ఈటలకు సూచించారు. మరోవైపు టిఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేస్తుండడంతో ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యుడిగా సభలో మాట్లాడే అవకాశం తనకు ఉందా? లేదా? తనను బెదిరిస్తున్నారా? ఏం చేస్తారంటూ మండి పడ్డారు. 12 సంవత్సరాలు సభలో ఉన్నానని, సభా మార్యాదలు తనకు తెలుసునని, సభ నుంచి తనను బయటకు పంపాలని చూస్తున్నారు, మీ ఉద్దేశ్యం ఏమిటంటూ ప్రశ్నించారు. క్షమాపణ చెప్పకపోవడంతో సభ నుంచి సస్పెండ్ చేయాలంటూ మంత్రి ప్రశాంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం ఈటలను స్పీకర్ సస్పెండ్ చేశారు.

**లోపలికి ఎంట్రీ ఉందా?**

శాసనసభ సమావేశాల్లో భాగంగా ఉదయం బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరు అయ్యారు. అయితే సభలో వచ్చే ముందు లోపలికి ఎంట్రీ ఉందా? అంటూ అసెంబ్లీ చీఫ్ మార్షన్‌ను అగిగారు. అనంతరం అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. అయితే ఈటలనుసస్పెండ్ చేస్తారంటూ లాబీల్లో జోరుగా ప్రచారం జరిగింది.

# 86 పార్టీలపై వేటు

>> కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్టీలు ఎక్కువ ఉన్నట్లు నివేదికలు అందాయి. మొత్తం 253 పార్టీలు నిష్క్రియాపరంగా ఉన్నాయని, కనీసం వాటికిచ్చిన నోటీసులు, లేఖలకు కూడా స్పందించలేదని అలాగే అవేమీ ఒక్క ఎన్నికల్లో కూడా పాల్గొన్న సందర్భాలు లేవని అసెంబ్లీ లేదా పార్లమెంటు ఎన్నికల్లో పాల్గొన్నట్లు లేదని నివేదికలు అందాయి. 2014నుంచి 2019వరకూ ఈ పార్టీలన్నీ కూడా మనుగడలో లేనట్లు తేలిందని ఎన్నికల సంఘం ప్రకటించింది. తమిళనాడునుంచి 14, ఉత్తరప్రదేశ్‌నుంచి 34, ఢిల్లీనుంచి 33, తెలంగాణనుంచి తొమ్మిది, కర్ణాటకనుంచి ఆరు పార్టీలు ఈజాబితాలో ఉన్నాయి. అలాగే ఎన్నికలసంఘం జాబితానుంచి 86 పార్టీలను తొలగించింది. సమగ్ర తనిఖీల్లో ఇవికూడా లేనట్లు తేలింది. సంబంధిత రాష్ట్రాల సిఇఒలు నివేదికలు ఇచ్చినట్లు కూడా సిఇసి వెల్లడించారు. తాజా నిర్ణయంతో ఇప్పటివరకూ ఎన్నికల సంఘం 537 ఇలాంటిపార్టీలపై చర్యలుతీసుకుంది. చట్టపరమైన నిబంధనలను 253 పార్టీలు అనుసరించలేదని తేలింది. మరో 16 పార్టీలు 2015నుంచి ఎలాంటి కదలికలు లేవు. ఎన్నికలసంఘం కింద గుర్తులు, రిజర్వేషన్ కేటాయింపుల ఉత్తర్వులు 1968 ప్రకారం ఎలాంటిప్రయోజనాలుపొందేందుకు అర్హతను కోల్పోయినట్లు సిఇసి తెలిపారు. అభ్యర్థులకు కామన్‌గుర్తు ఇచ్చే అర్హతకూడా తొలగించారు. 253 పార్టీల్లో 66 పార్టీలు కామన్‌సింబల్‌కోసం ఎన్నికలసంఘాన్ని అభ్యర్థించాయి. అయితే ఇప్పటివరకూ ఎన్నికల్లో పోటీచేయలేదని తేలింది. వాస్తవానికి ఒకే గుర్తును పార్టీ అభ్యర్థులందరికీ కేటాయించాలంటే ఆపార్టీ రిజిస్టరు అయి ఉండి గుర్తింపులేకపోయినా కనీసం ఐదుశాతం అభ్యర్థులను పోటీకి దించి ఉండాలి. ఈపార్టీలు ప్రస్తుతం ఆవిధంగా అభ్యర్థులను కూడా పోటీకి పెట్టలేదని ఎన్నికల సంఘం గుర్తించింది. కొన్ని పార్టీలు పోటీకి నిలబెట్టినా అధికశాతం ఉపసంహరించుకున్న సందర్భాలున్నాయి.

# మొత్తం అప్పు రూ.3,29,980 కోట్లు

>> వ్యయంతో పూర్తి చేశాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వ నిధులు వృధా కాలేదు. ఆదా అయ్యింది. ప్రాజెక్టుల నిర్మాణం కారణంగా రైతుల ఆదాయం పెరిగింది. ఇందువల్ల రాష్ట్ర జిఎస్‌డిపి, తద్వారా రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం పెరిగింది. కేంద్రంలా గెద్దలు, కార్పొరేట్లకు పంచడం లేదు, రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నాం. ప్రతీ రైతుకు మోటార్లకు మీటర్లు పెట్టకుండా 24 గంటలూ నాణ్యమైన విద్యుత్, ఇంటింటికీ తాగు నీరు, రైతులకు కృష్ణా, గోదావరి జలాలు పంచడం కోసమే ప్రాధాన్యత ఇచ్చాం. కేంద్రం అయితే రెవెన్యూ వ్యయం కోసం బడ్జెట్ వెలుపల ఎఫ్ఆర్ఎంబికి మించి అప్పులు చేసిందని కాగ్ మొట్టికాలు వేసింది. ఎఫ్ఆర్ఎంబి పరిధి దాటి 6 లక్షల కోట్ల రూపాయలను కేంద్రం అప్పు చేసింది. తెచ్చిన అప్పులను సకాలంలో తిరిగి చెల్లిస్తున్నాం. జిఎస్‌డిపి, తలసరి ఆదాయం, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి.

**రైతుల ప్రయోజనం కోసం రూ.6,104 కోట్లను వదులుకున్నాం**

తెలంగాణ రైతుల ప్రయోజనం కోసం విద్యుత్ సంస్కరణలు అమలు చేయక పోవడంతో 6,104 కోట్ల రూపాయల ఆదాయాన్ని వదులుకున్నాం. నాలుగు శాతం ఎఫ్ఆర్ఎంబి అనుమతి ఉండగా అందులో పాయింట్ ఐదు శాతం వద్దనుకున్నాం. వ్యవసాయ మోటర్లకు మీటర్లు అర శాతం రుణ పరిమితిని పెంచుతామని కేంద్రం తెలిపింది. అయితే ఇందుకు అంగీకరించకుండా ఉండటంవల్ల ఆ మేరకు సొమ్మును కోల్పోయాం. ఈ డబ్బును సమకూర్చుకోవడం ముఖ్యమా లేక రైతుల ప్రయోజనాలు ముఖ్యమా అనే రెండు అంశాలను బేరీజు వేసుకుని రాష్ట్రంలోని 60 లక్షల రైతుల ప్రయోజనాలే ముఖ్యమని భావించాం. పంటల పొలాల్లో రక్త పాతం పారాలని, మత విద్వేషాల తెలంగాణ కావాలా లేక పచ్చని పంటల తెలంగాణ కావాలా అనేదానిపై విస్తృతంగా చర్చ జరగాలని, అందుకు ఆలోచన చేయాలి. ఆరిన్థక వనరులు పెంచుకోవడంలో దేశంలోనే అగ్రస్థానలో ఉన్నాం అని మంత్రి అన్నారు.






మంగళవారం హైదరాబాద్‌లో ఆందోళన చేస్తున్న విఆర్ఏలు

# చర్చలు సఫలం!

>> హామీ రావాలనీ, లేనిపక్షంలో మళ్లీ ఉద్యమం ఉధృతం చేస్తామని వీఆర్ఏ జేఏసి నేతలు హెచ్చరించారు. అంతకు ముందు వీఆర్ఏ జెఏసి నేతల చలో అసెంబ్లీ పిలుపు మేరకు మంగళవారం వందలాది మంది విఆర్ఏలు ఇందిరా పార్కు వద్ద ఉన్న ధర్నా చౌక్‌కు తరలివచ్చారు. వీఆర్ఏల ఆందోళనతో ధర్నా చౌక్ ప్రాంతం దద్దరిల్లింది. తమ న్యాయపరమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతలోనే ఒక్కసారిగా వేలాది మంది వీఆర్ఏలు బిగ్గరగా నినాదాలు చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పాదయాత్రగా బయల్దేరారు. దీంతో పోలీసులు వీఆర్ఏలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వద్ద అడ్డుకుని లాఠీ చార్జి చేశారు. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు, వీఆర్ఏల మధ్య తోపులాట జరిగి కొందరు కిందపడి పోయారు. దాదాపు 200 మందికి పైగా వీఆర్ఏలను అరెస్టు చేశారు. అయినప్పటికీ వెనక్కి తగ్గకుండా వీఆర్ఏలు గుంపులు గుంపులుగా విడిపోయి అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించారు. సీఎం కేసీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకుంటారన్న సమాచారంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో వీఆర్ఏల అసెంబ్లీ ముట్టడి విషయం తెలుసుకున్న మంత్రి కేటీఆర్ జేఏసి నేతలను చర్చలకు ఆహ్వానించారు. 15 మంది జెఏసి నేతలతో అసెంబ్లీ కమిటీ హాల్‌లో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏ జెఏసి నేతలు తమ సమస్యలను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వీఆర్ఏలకు పే స్కేల్ ఇస్తామని అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించారనీ, ఆ హామీ ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. తమకు న్యాయం జరగదేమోనన్న ఆందోళనతో ఇప్పటికే 26 మంది వీఆర్ఏలు వివిధ కారణాలతో మృతి చెందారనీ, ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో మంత్రి కేటీఆర్ వీఆర్ఏల సమస్యలు ఈనెల 18 తరువాత పరిష్కరిస్తానని 20న మరోసారి జెఏసి నేతలతో చర్చించి స్పష్టమైన హామీ ఇస్తానని తెలిపారు. అనంతరం వీఆర్ఏ జెఏసి చైర్మన్ రాజయ్య, కో చైర్మన్ రమేశ్ బహద్దూర్ మాట్లాడుతూ వీఆర్ఏలకు న్యాయం చేస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారనీ, ఆయన హామీపై నమ్మకం ఉందనీ, మాట నిలబెట్టుకుంటారన్న విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సమస్యలను సీఎస్ సోమేశ్ కుమార్‌కు వివరించామనీ, ప్రస్తుతానికి సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామనీ, అయితే, 20 తేదీ వరకూ నిరసన ఎమ్మార్వో కార్యాలయాల వద్ద నిరసన శిబిరాలలో తమ కార్యక్రమాలు శాంతియుతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## వారం - వర్జ్యం

14-9-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, కృష్ణ పక్షం, కార్తె ఉత్తర
చవితి ఉ.11-49; అశ్విని ఉ.9-24
శేష వర్జ్యం ఉ.6-57;
తి.వర్జ్యం రా.7-21 ల 9-00
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** దూర ప్రాంత ప్రయాణ సూచన. శత్రువులు మిత్రులవుతారు. ధన లాభం.

**వృషభం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. ఉద్యోగులకు పదోన్నతి.

**మిథునం:** క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**సింహం:** తీర్థ యాత్రలు చేస్తారు. పెద్దల పట్ల మీ బాధ్యత నిర్వహిస్తారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**వృశ్చికం:** వ్యాపారులకు స్వల్ప నష్ట సూచన లున్నాయి. కుటుంబంలో కలతలు.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోన వుతారు.దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కారం.

**మకరం:** వృద్ధాశ్రమాలకు చేయూతనిస్తారు. కోర్టు తీర్పు అనుకూలం. చర్చలు వాయిదా.

**కుంభం:** రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది. వాహన యోగం.

**మీనం:** అకారణంగా మనోవేదనకు లోనవు తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## రాష్ట్రంలో తాజా కేసులు 129

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు13:** రాష్ట్రంలో కరోనాపాజిటీవ్ కేసు లు మళ్లీ పెరుగుతున్నాయి. మంగళవారం సా యంత్రం వరకు ఒక్క రోజులో 129 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,36,181పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గం టల్లో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమో దు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెం దిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 12,311మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,75,11,984మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు.ఇప్పటి వరకు కరోనానుంచి 8,31, 226మంది కోలుకోగా (99.41శాతం)మంగళ వారం 141 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 844కు చేరింది. మంగళవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 50కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ఇంకా ఇలదీస్తాం

>> ప్రైవేటు ఆసుపత్రులను ప్రోత్సహిస్తూ ప్రజల రక్తమాంసాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి స్థానికంగా100 పడకల ప్రభు త్వ ఆసుపత్రి ఏర్పాటులో మాత్రం ఎందుకు స్పందించటంలేదో ప్రజలతో కలిసి ఆందోళనకు సిద్దమవుతున్నట్లు తెలిపారు. గుంత కనిపిస్తే వెయ్యి రూపాయల పారితోషితమన్న ప్రభు త్వం అడుగడుకునా గుంతలు, డ్రైనేజీలతో ప్రజలు సతమతమవుతుంటే మాత్రం పట్టిం పులేకుండా వ్యవహరించటం సిగ్గుచేటన్నారు. సుమారు 1400 మంది అమరవీరుల త్యాగా లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని దోచు కునేందుకు తాగివడుకునేందుకు తప్ప ప్రజాసమస్యలపై శ్రద్ధలేదన్నారు. ప్రజా సం గ్రామయాత్ర ప్రముఖ్ మనోహర్‌రెడ్డి మాట్లా డుతూ మినీభారత్‌గా రూపొందిన కుత్బు ల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతిఒక్కరికి మౌళిక సదుపాయాల కల్పనకు బిజెపి ఆధ్వ ర్యంలో అభివృద్ధి సాధ్యమన్నారు. కుత్బు ల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ అభివృద్ధి మచ్చుకైనా కనిపించడంలేదని దోచుకునేందుకే వారికి సమయం లేకుండా పోయిందని ఇక ప్రజాసమస్యకు సమయం ఏవిధంగా ఇస్తారని తెలిపారు. మద్యం ధరలు ఎనమిదేళ్లక్రితం పదివేల కోట్లుకాగా ఎన మిదేళ్లలో 36వేల కోట్లరూపాయలకు వెళ్లిందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పతనం ఖాయమన్నారు. గాజులరామారం మహరాజా ఫంక్షన్‌హాలుండి ప్రారంభమైన పాదయాత్ర చంద్రగిరినగర్, లెనిన్‌నగర్, శ్రీనివాసనగర్, జగద్గిరిగుట్ట, రంగారెడ్డినగర్‌ల మీదుగా ఆస్‌బెస్టాస్‌కాలనీగుండా కూకట్‌పల్లి నియోజకవర్గంలోప్రవేశించింది.



వివరాలు వెల్లడిస్తున్న ఎఎస్పీ రోహిత్‌రాజ్

## పోలీసుల అధీనంలో మిలీషియా సభ్యులు

### అరెస్టును ధృవీకరించిన ఎఎస్పీ రోహిత్‌రాజ్

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్‌లోని చర్ల మండల పోలీసులు, సిఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ పోలీసులు మండలం పరిధిలో కొరకట్‌పాడు గ్రామ అటవీ ప్రాంతంలోకూంబింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించారని, వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మిలిషియా సభ్యులుగా తేలిందని భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ .. ఇద్దరు మిలీషియా సభ్యులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలోని కిష్టారం పీఎస్ డోకు పాడు గ్రామానికి చెందిన వండో జోగా, రవ్వ ఉంగల్‌లుగా తేలిందని, వీరు గత 5 సంవత్సరాల నుండి నిమ్మలగూడెం ఆర్‌పీసీలో మిలిషియా సభ్యులుగా పనిచేస్తున్నారని, వీరు ఆరు రోజుల క్రితం చర్ల ఎల్‌వోఎస్ కమాండర్ రజిత, ఇతర దళ సభ్యులతో కలిసి కుర్నపల్లి -బోదనెల్లి అటవీ ప్రాంతంలో పోలీసులను హతమార్చడానికి మందుపాతరలను అమర్చుతుండగా అటుగా కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులను చూసి పారిపోయారని తెలియజేశారు. అయితే మంగళవారం కొరకట్‌పాడు గ్రామానికి సమీపంలో అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా పోలీసులకు తారస పడిన ఇద్దరు మిలీషియా సభ్యులు వండో జోగా, రవ్వ ఉంగల్‌లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకు, సిఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ పోలీసులకు పట్టుబడిన మిలీషియా సభ్యులను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం పంపడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలు నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి ఎవ్వరూ ఎటువంటి సహాయం చేయకూడదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఎవరైనా సహాయం చేసినట్లు తమ విచారణలో తేలితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.


**తెలంగాణ ప్రభుత్వము**

**కలెక్టర్ వరంగల్ జిల్లా గారి ప్రాథమిక ప్రకటన**

**ఫారం-6**

వరంగల్ జిల్లా రాజ పత్రము నెం.28/వరంగల్/2022, దివి: 08-09-2022
శ్రీయుత జిల్లా కలెక్టర్, వరంగల్ వారి దివి: 06-09-2022
ఉత్తర్వు నెం. జి./846/2020,

(భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్-1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017))

జిల్లా కలెక్టర్, వరంగల్ వారి ఆదేశానుసారం, శ్రీయుత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, JCRDLIS, డివిజన్.3, కే సి కాలనీ, చింతగట్టు, వరంగల్ గారి రిక్విజిషన్ ప్రకారం ఈదిగువ నిర్దిష్టపరచిన వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలం కొలనుపల్లిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.7-05 గుంటలు ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా 4R of 7L Minors of 7L Distributory on Nashkal Main Canal from Nashkal Tank to Palakurthy Tank under JCRDLIS కొరకు, ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్-1 రూల్ 19 రీడ్ విత్ తెలంగాణ సవరణ చట్టం, 2016 (నెం.21/2017) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు నెం.63 ఇరిగేషన్ & కాడ్ శాఖ దివి.29-07-2017 ద్వారా ఈ JCRDLIS ప్రాజెక్ట్ ప్రజా ప్రయోజనార్థం భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం-30/2013 రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) లోని సెక్షన్ 10 ఎ లోని నిబంధనలు అనుసరించి చాప్టర్ 2 లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్ 3 లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు మినహాయింప బడినది.
కావున, ఈ ప్రాజెక్ట్ వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలం కొలనుపల్లి లో ఉన్న భూమి విస్తీర్ణం ఎ.7-05 గుంటలు గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణలో ఉన్నదని ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

గ్రామము: **కొలనుపల్లి** మండలం: **రాయపర్తి** జిల్లా: **వరంగల్**

| క్రమ సంఖ్య | సర్వే నెం./సబ్ డివిజన్ నెం. | ప్రభుత్వ/పట్టా | భూమి రకం | భూసేకరణ చేయు విస్తీర్ణం (ఎ.గుంటలలో) | భూమికి సంబంధించిన వ్యక్తుల వివరాలు | చెట్లు/కట్టడములు |
|---|---|---|---|---|---|---|
| 1 | 490/1 | పట్టా | ఖుష్కి | 1-01 | **పట్టాదారు** కాడబోయిన మంజుల (యాదయ్య), కాడబోయిన శోభ (కుమారస్వామి), గజ్జి శ్రీనివాస్ (బిక్షపతి) **అనుభవదారు** కాడబోయిన మంజుల (యాదయ్య), కాడబోయిన శోభ (కుమారస్వామి), గజ్జి శ్రీనివాస్ (బిక్షపతి) | |
| 2 | 491 | పట్టా | ఖుష్కి | 1-13 | **పట్టాదారు** పనికెర యాదయ్య (నర్సయ్య), నాగండ్ల కొంరయ్య (నర్సయ్య), కాడబోయిన రాజ్ కుమార్ (మల్లయ్య), గజ్జి రాములు (కర్రయ్య), గజ్జి అనిల్ (రాములు) **అనుభవదారు** పనికెర యాదయ్య (నర్సయ్య), నాగండ్ల కొంరయ్య (నర్సయ్య), కాడబోయిన రాజ్ కుమార్ (మల్లయ్య), గజ్జి రాములు (కర్రయ్య), గజ్జి అనిల్ (రాములు) | |
| 3 | 577 | పట్టా | ఖుష్కి | 2-20 | **పట్టాదారు** గుగులోతు దేవేందర్ (నర్సింగ్), రావిండ్ల యెల్లమ్మ (మల్లయ్య), గుగులోతు రవి (హరి కిషన్), గుగులోతు నర్సింగ్ (భద్రు), కొంద్ర కరుణాకర్ (సోమయ్య) **అనుభవదారు** గుగులోతు దేవేందర్ (నర్సింగ్), రావిండ్ల యెల్లమ్మ (మల్లయ్య), గుగులోతు రవి (హరి కిషన్), గుగులోతు నర్సింగ్ (భద్రు), కొంద్ర కరుణాకర్ (సోమయ్య) | |
| 4 | 578 | పట్టా | ఖుష్కి | 2-10 | **పట్టాదారు** గుగులోతు దేవేందర్ (చంద్రు), గుగులోతు సోమన్న (బిచ్యా), గుగులోతు రవి (మంగ్య), గుగులోతు నర్సింగ్ (భద్రు), గుగులోతు లచ్చు (స్వామి) **అనుభవదారు** గుగులోతు దేవేందర్ (చంద్రు), గుగులోతు సోమన్న (బిచ్యా), గుగులోతు రవి (మంగ్య), గుగులోతు నర్సింగ్ (భద్రు), గుగులోతు లచ్చు (స్వామి) | |
| 5 | 575 | పట్టా | ఖుష్కి | 0-01 | **పట్టాదారు** కాడబోయిన సోమయ్య (సోం మల్లయ్య), గుగులోతు భాస్కర్ (పంతు), గుగులోతు బిచ్చ (పంతు), గుగులోతు లచ్చు (స్వామి), గుగులోతు సూర్య (అమ్రు) **అనుభవదారు** కాడబోయిన సోమయ్య (సోం మల్లయ్య), గుగులోతు భాస్కర్ (పంతు), గుగులోతు బిచ్చ (పంతు), గుగులోతు లచ్చు (స్వామి), గుగులోతు సూర్య (అమ్రు) | |
| | పూర్తి విస్తీర్ణం | | | 7-05 | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం, 2013 (నెం.30/2013) నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం రీడ్ విత్ తెలంగాణా సవరణ చట్టం, 2016 (నెం.21/2017) సంబంధిత భూయజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీచేయనైనది.
భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, వరంగల్ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పనిదినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. జిల్లా కలెక్టర్, వరంగల్ గారు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.
సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, వరంగల్ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.
భూసేకరణ విషయములో సంబంధించిన భూయజమానులకు ఏదైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, వరంగల్ లేదా భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారికి లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.
ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల, ముందు వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయ వలసి ఉన్నది.

సం/- భూసేకరణ అధికారి మరియు, రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ | సం/- అదనపు కలెక్టర్, వరంగల్ | సం/- జిల్లా కలెక్టర్, వరంగల్

DIPR R.O. No.: 641/LA/PP/AGENCY/ADVT.1/2022-23


## తెలంగాణ ప్రగతికి అడ్డం పడుతున్న కేంద్రం

### టిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రగతి, అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అడ్డు పడుతోందని టీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ విమర్శించారు. శాసన సభలో మంగళవారం ఎఫ్ఆర్ఎంబిపై జరిగిన స్వల్ప కాలిక చర్చలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందన్నారు. కేంద్రం ఇష్టా రాజ్యంగా అప్పులు చేస్తోందని, రాష్ట్రాలను మాత్రం ప్రతీ అప్పునూ ఎఫ్ఆర్ఎంబి పరిధిలోకి తీసుకొస్తోందని చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఆర్థిక సంఘం సిఫార్సులను కేంద్రం బేఖాతరు చేస్తోందని వ్యాఖ్యానించారు. న్యాయంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇవ్వడం లేదన్నారు. హామీలను మరచి కేంద్ర మంత్రులు దిగజారుడు కార్యక్రమాలకు పాల్పడుతున్నారి తెలిపారు. తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో కేంద్రంపై పోరాడకుండా బిజెపి ఎంపిలు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందని చెప్పారు.

# సికిందరాబాద్ హోటల్‌లో అగ్నిప్రమాదం.. ఎనిమిదికి చేరిన మృతులు

**ఎలక్ట్రిక్ స్కూటర్ల బ్యాటరీల పేలుడు వల్లే అగ్ని ప్రమాదం: ఫైర్ సర్వీస్ అనుమానాలు**

**ఫైర్ సేఫ్టీ అనుమతులు లేవని నిర్ధారణ**

**హోటల్ యజమాని రంజిత్‌సింగ్ బగ్గా అరెస్టు**

**మృతుల భౌతికకాయాలకు పోస్టుమార్టం పూర్తి**

**హైదరాబాద్, (కంటోన్మెంట్, సికిందరాబాద్) సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** సికిందరాబాద్‌లోని ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం సమీపంలో గల రూబీ హోటల్‌లో సోమవారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. అగ్నిప్రమాద సమయంలో ఐదుగురు, ఆ తరువాత ఆసు పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మరణించగా మంగళవారం తెల్లవారుజామున మరొకు చనిపోయాడు. మరో ఎనిమిదిమంది గాయపడి పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా ముగ్గరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. మృతుల్లో ఢిల్లీకి చెందిన ఇద్దరు సోదరులతోపాటు అదే నగరానికి చెందిన మరో వ్యక్తి, చెన్నైకి చెందిన ఓ కంపెనీ ఉద్యోగులు ఇద్దరు, వైజాగ్, విజయవాడతోపాటు కోల్‌కతాకు చెందిన మరో ముగ్గురు ఉన్నారు. ఈ ప్రమాదానికి హోటల్ మొదటి అంతస్తు, సెల్లార్‌లోని ఎలక్ట్రిక్ స్కూటర్లోని బ్యాటరీలు పేలడం కారణమై వుంటుందని అగ్నిమాపక విభాగం అధికారులు భావిస్తున్నారు. ఈ భవనానికి బల్దియా, అగ్నిమాపక విభాగం నుంచి సరైన అనుమతులు లేవని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ప్రమాదానికి భవన యజమాని నిర్లక్ష్యం కారణమని తేలింది. దీంతో యజమాని రంజిత్‌సింగ్‌బగ్గాపై పోలీసులు కేసు నమోదుచేసి అరెస్టు చేశారు. ఎనిమిదిమంది భౌతికకాయాలకు గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాలను వారి బంధువులకు అప్పగించ డంతోపాటు సర్కారు తరపున వారి స్వస్థలాలకు తరలించారు.

గత మార్చి నెలలో సికిందరాబాద్‌లోనే బోయిగూడ కట్టెలమండిలో టింబర్ డిపోలో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 12మంది కూలీలు దుర్మరణం చెందడం తెలిసిందే. ఇందులో అనేకమంది బిహార్‌కు చెందినవారు కావడం, వీరంతా నిరుపేదలవడం గమనార్హం. ఈ ఘటన జరిగి ఆరు నెలలు కూడా గడువక ముందే సికిందరాబాద్‌లోని ఓ హోటల్‌లో మరో దుర్ఘటన చోటు చేసుకుంది.

ఈ ఘటనకు హోటల్ మొదటి అంతస్తుతోపాటు సెల్లార్‌లోని ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూంలో సంభవించిన మంటలు ఒక కారణం కాగా ఈ మంటలకు స్కూటర్లకు వున్న ఎలక్ట్రిక్ బ్యాటరీలు పేలడం మరో కారణంగా అగ్నిమాపక విభాగం అధికారులు భావిస్తున్నారు. అంతేతప్ప హోటల్‌లో ఎలాంటి షార్ట్ సర్క్యూట్ సంభవించలేదని అగ్నిమాపక విభాగ అధికారులు ప్రాథమికంగా నిర్ధారణకు రాగా ఇదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లో 37 ఎలక్ట్రిక్ స్కూటర్లతోపాటు వాణిజ్య అవసరాలకోసం వున్న సిలిండర్లు పెద్దసంఖ్యలో వుండడాన్ని అగ్నిమాపక విభాగం అధికారులు గుర్తించారు. మొదటి అంతస్తులోని ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూంలో కూడా కొన్ని ఎలక్ట్రిక్ స్కూటర్లు వుండడాన్ని వారు గమనించారు. మొదటి అంతస్తు లేదా సెల్లార్‌లో గల ఎలక్ట్రిక్ స్కూటర్లలోని బ్యాటరీలలో పేలుడు సంభవించి వీటివల్ల మంటలు చెలరేగడంతోనే అగ్ని ప్రమాదం చోటుచేసుకుందిన వారు భావిస్తు న్నారు. ఈ ఘటనలో సెల్లార్‌తోపాటు మొదటి అంతస్తులోని అన్ని ఎలక్ట్రిక్ స్కూటర్లు కాలిపోయాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు హోటల్‌లోగల ఐదు అంతస్తులకు వ్యాపించడంతో గదుల్లోని పర్యాటకులు పొగకు ఉక్కిరి, బిక్కిరి అయి బయటకు వచ్చేందుకు వీలులేక పోవడంతో అస్వస్థతకు లోనయ్యారని, ఇందులో ఎనిమిదిమంది మరణించారని అగ్నిమాపక విభాగం అధికారులు తేల్చారు. హోటల్‌లో వున్న ఐదు అంతస్తులకు ఒకే మార్గం వుండడం, మంటలు వ్యాపించిన సమయంలో లిఫ్టును ఆపేయడంతో పైనవున్న వారు ఆదరబాదరాగా ఎలాగైనా తప్పించుకోవాలనే ఆత్రుతతో కిందకు రావడంతో మృతుల సంఖ్య పెరిగిందని పోలీసుల విచారణలో తేలింది. హోటల్ గదుల్లోని వున్న వారు ప్రమాద సమయంలో భవనం పైభాగంలో గల టెర్రస్‌కు వెళ్లివుంటే ప్రాణాలతో బయటపడే వారని అగ్ని మాపక శాఖ అధికారులతోపాటు పోలీసులు సైతం చెబుతున్నారు.

కాగా ఈ భవనానికి నాలుగు అంతస్తులకే అనుమతి వుండగా అదనంగా మరో అంతస్తుతోపాటు పెంట్‌హౌస్ కూడా గమనార్హం. సెల్లార్‌ను కేవలం వాహనాల పార్కింగ్ కోసమే వినియోగించాల్సి వుండగా ఎలక్ట్రిక్ స్కూటర్లను వుంచేందుకు గోదాముగా మార్చారు. దీంతో పాటు సిలిండర్లను కూడా నిలువవుంచారు. సెల్లార్‌తోపాటు మొత్తం భవనంలో ఎలాంటి ఫైర్ సేఫ్టీ పరికరాలను ఏర్పాటు చేయలేదు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు కూతవేటు దూరంలో పాస్‌పోర్టు కార్యాలయానికి అత్యంత సమీపంలోగల ఓ హోటల్ అడ్డగోలుగా నిర్మాణం జరుపుకుని వ్యాపార కార్యకలాపాలు సాగించి, చివరకు ఎనిమిది మంది ప్రాణాలను బలిగొంది. ఈ నేపథ్యంలో భవన యజమాని, హోటల్, ఎలక్ట్రిక్ స్కూటర్ల యజమాని రంజిత సింగ్ బగ్గాపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ఇతన్ని విచారిస్తున్నారు.

కాగా ఈ ఘటనలో ఢిల్లీకి చెందిన సోదరులు రాజీవ్ మైక్ (26), సందీప్ మైక్ (24) మరణించగా వీరిద్దరు వ్యాపారులుగా తేలింది. వీరితోపాటు ఢిల్లీకే చెందిన వ్యాపారి వీరేంద్రకుమార్ దేవ్‌కర్ (50) కూడా మరణించాడు. వీరితోపాటు చెన్నైకి చెందిన ఒకే కంపెనీ ఉద్యోగులు బాలాజీ (58), సీతారామన్ (48)లు కూడా ఈ ప్రమాదంలో చనిపోయారు. సీతారామన్ ప్రమాదం సంభవించడానికి కొన్ని నిమిషాల ముందు చెన్నైలోని కుటుంబసభ్యులతో మాట్లాడాడు. అప్పుడే మంటలు చెలరేగడంతో హెల్ప్...హెల్ప్ అంటూ కేకలు వేయగా ఇతని కేకలు వారి చెన్నైలోని అతని కుటుంబసభ్యులు విని తెలంగాణ పోలీసు కంట్రోల్ రూమ్‌కు తెలియచేయడంతో వారు వెంటనే అగ్నిమాపక విభాగానికి సమా చారం అందించారు. వీరే కాకుండా మృతుల్లో విజయవాడకు చెందిన అల్లాడి హరీష్ (33), కోల్‌కతాకు చెందిన దేబాషిస్ గుప్తా (36), వైజాగ్‌లోని పెందుర్తికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ యోగిత (26)లు వున్నారు.

**ప్రమాదంపై హోంమంత్రి దిగ్భ్రాంతి**

**హోటల్ యజమానిపై చట్టప్రకారం చర్యలు**

కాగా ఈ ఘటనపై హోంమంత్రి మహమూద్‌అలీ విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం సంభవించడానికి హోటల్ యజమాని నిర్లక్ష్యం వున్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యిందని ఆయన అన్నారు. మంగళవారం నాడు ఆయన ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై విచారణ జరుగుతుందని, హోటల్ యజమానిపై చర్యలు వుంటాయని తెలిపారు. ఈ ఘటనలో మరణించిన వారికి సర్కారు తరపున మూడు లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని, వారిని అన్నివిధాల ఆదుకుంటామని ఆయన తెలిపారు.

# రూబీ హోటల్ అగ్నిప్రమాదంపై నివేదిక

**సెల్లార్‌లోని ఎలక్ట్రిక్ స్కూటర్లలోని లిథియం బ్యాటరీలు పేలడం వల్లే ప్రమాదం**

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** సికిందరాబాద్‌లోని రూబీ హోటల్‌లో సోమవారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంపై అగ్నిమాపక శాఖ సర్కారుకు మూడు పేజీల ప్రాథమిక నివేదికను అందించింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించగా మరో ఎనిమిది మంది గాయపడడం తెలిసిందే. రంగంలో దిగిన అగ్నిమాపక శాఖ అన్ని కోణాల్లో దర్యాప్తుచేసి అసలు కారణాలను తేల్చింది. భవనం సెల్లార్‌లో వుంచిన ఎలక్ట్రిక్ స్కూటర్లలోని లిథియం బ్యాటరీలు ఒత్తిడికి తట్టుకోలేక ఒక్కసారిగా పేలడం ప్రధాన కారణమని స్పష్టం చేసింది. ఆ కారణంగా అక్కడున్న 37 ఎలక్ట్రిక్ స్కూటర్లు మంటలకు ఆహుతయ్యాయని, అలాగే సెల్లార్‌లో మంటలు చెలరేగి మొదటి అంతస్తును కమ్మేశాయని ఆ నివేదికలో అగ్నిమాపక శాఖ పేర్కొంది.

లిథియం బ్యాటరీలు మండడం వల్ల వచ్చిన విషవాయువు తాలూకు పొగలు హోటల్ అంతటా వ్యాపించాయని, హోటల్‌లో కరెంటు తీగలు అంటుకుని విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు, దాంతో గదుల్లోని వారు బయటకు వచ్చి సిబ్బందిని పిలిచేందుకు యత్నించగా అప్పటికే పొగలతోపాటు మంటలు హోటల్ గదులను కమ్మేశాయన్నారు. వారు ప్రాణ భయంతో కిందకు దిగేందుకు యత్నించారని, పొగవల్ల ఊపిరి పీల్చుకోవడం కష్టంగామారి పలువురు మెట్లపైనే పడిపోయి మరణించారని, ఇంకొందరు హోటల్ పైభాగం నుంచి కిందకు దూకి గాయాల పాలయ్యారని అగ్నిమాపక శాఖ నివేదికలో వెల్లడించింది. దీనికి భవన యజమాని రంజిత్‌సింగ్ బగ్గా నిర్లక్ష్యమే కారణమని ఆ శాఖ పేర్కొంది. ఇక ఈ భవనం క్లోజ్‌డ్ సర్క్యూట్‌లో వుందని, ఎక్కడా కారిడార్ లేదని, మంటలు చెలరేగిపుడు అగ్నిమాపక యంత్రాలు వేగంగా నీటిని చిమ్మేందుకు వీల్లేకుండా పోయిందని ఆ శాఖ సర్కారుకు అందించిన నివేదికలో వుంది. ఫైర్ సేఫ్టీ ఉపకరణాలు వున్నా ప్రమాదం జరిగిన సమయంలో ఇవి పనిచేయలేదని, వాటిని పనిచేసేలా చేసేందుకు నిపుణులైన సిబ్బంది హోటల్లో లేరని ఆ శాఖ పేర్కొంది. హోటల్ పైభాగంలో తప్పనిసరిగా వుండాల్సిన ఓవర్ హెడ్ ట్యాంక్ లేకపోవడం వల్ల తగిన నీటి వనరులు తమకు సకాలంలో అందలేదని, దీనివల్ల మంటలు వేగంగా వ్యాపించాయని ఆ శాఖ వెల్లడించింది. ఈ విషయంలో భవన యజమానిపై చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ సర్కారును కోరింది.

**ప్రమాదంలో మృతులకు ఎక్స్‌గ్రేషియా**

ఇదిలావుండగా రూబీ హోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మరణించి వారికి రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల రూపాయలను ఎక్స్‌గ్రేషియాగా ప్రకటించింది. ఇదే స మయంలో కేంద్ర ప్రభుత్వం మరో రెండు లక్షల రూపాయలను మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాగా ప్రకటించింది. కాగా ఈ ఘటనపై ఉత్తర మండల పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ కేసులో ఇప్పటికే భవన యజమాని రంజిత్ సింగ్ బగ్గాపై క్రిమినల్ కేసులతో పాటు పేలుడు పదార్థాల చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయగా అతన్ని విచారిస్తున్నారు. ఈ కేసులో పూర్తి ఆధారాల కోసం పోలీసులు విచారణను వేగం చేశారు.

# అసెంబ్లీ ఏమైనా టిఆర్ఎస్ ఆఫీసా?

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** అసెంబ్లీలో పరిణామాలపై మాజీ మంత్రి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఘాటుగా స్పందించారు. బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను అకారణంగా శాసనసభ నుంచి సస్పెండ్ చేయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అ సెంబ్లీ ఏమైనా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయామా? అని నిలదీశారు. ముఖ్య మంత్రి కెసిఆర్‌కు బిజెపి ఎమ్మెల్యే అంటే అంతభయం ఎందుకు? ఎమ్మెల్యే ఈటలను ఏకారణంతో సస్పెండ్ చేసి పోలీసు వాహనంలో తరలించారు? అంటూ అమె ప్రశ్నల వర్షం కురిపించారు.

# ఎఫ్ఆర్‌బిఎం పరిమితిలో కోతపై అసెంబ్లీలో రగడ

### బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు మైక్ కట్ చేసిన స్పీకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** కేంద్రం ఎఫ్ఆర్‌బిఎం పరిమితిలో కోత విధింపుతో తెలంగాణ ఆదాయంపై ప్రభావంపై మంగళవారం అసెంబ్లీలో చర్చ జరిగిన సందర్భంగా రగడ చోటు చేసుకుంది. ముందుగా చర్చపై ప్రసంగించిన మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బిఎం పరిమితిలో కోత విధింపు పేరుతో రాష్ట్రాలను ఇబ్బంది పెడుతున్నదని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో అసలు జీడీపీ తగ్గి మరో జీడీపీ గ్యాస్, డీజిల్, పెట్రోల్ దరలు పెరిగాయని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు ఒక న్యాయం అన్న విధంగా వ్యవహరిస్తున్నదనీ, ప్రజాస్వామ్య దేశంలో ఇది మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. ఈ సమయంలో మాట్లాడేందుకు స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావుకు అవకాశం ఇవ్వగా మంత్రి హరీష్ రావు ఆరోపణలను తిప్పికొట్టారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నదనీ, టీమ్ ఇండియా కెప్టెన్ మాదిరిగా అన్ని రాష్ట్రాలను కలుపుకుని పోతున్నారని పేర్కొన్నారు. అయితే, రఘునందన్ రావు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని పొగుడుతుండటంతో స్పీకర్ పోచారం సభ్యులకు ఇచ్చిన సమయంలో ప్రసంగం ముగించాలని కోరినప్పటికీ రఘునందన్ ప్రసంగాన్ని కొనసాగించడంతో స్పీకర్ రఘునందన్ మైక్ కట్ చేశారు. దీంతో రఘునందన్ తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై కామెంట్ చేశారు.. ఈ సమయంలో స్పీకర్ పోచారం రఘునందన్ రావును ఉద్దేశించి సభలో రన్నింగ్ కామెంట్రీ సరికాదనీ, సభ్యులకు ఇచ్చిన సమయానికి మించి ప్రసంగిస్తే సభా సమయం దృష్ట్యా మిగతా సభ్యులకు అవకాశం ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# భరించలేని అప్పల రాష్ట్రంగా తెలంగాణ

**ముందే హెచ్చరించినా ఖాతరు చేయని ప్రభుత్వం**

**కాంగ్రెస్ సభా పక్ష నేత విక్రమార్క**

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ భరించ లేదని అప్పుల రాష్ట్రంగా తయారైందని కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రణాళికా బద్దంగా లేకపోవడంతో ఆదాయం, ఖర్చులకు ఎక్కడా పొంతన లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. శాసనసభలో ఎఫ్ఆర్‌బిఎంపై మంగళవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో మాట్లాడుతూ అప్పుల కోసం కార్పొరేషన్లను ఏర్పాటు చేశారన్నారు. ఎఫ్ఆర్‌బిఎం పరిధి దాటుతున్నారని గతం నుండి అప్పుల విషయంలో హెచ్చరిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, దాని పర్యవసానమే ఈ పరిస్థితని చెప్పారు. కార్పొరేషన్ల ద్వారా తీసుకొచ్చిన అప్పులను బడ్జెట్ అప్పుల్లో చూపకుండా చేశారని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు, కార్పొరేషన్ల ద్వారా తీసుకొచ్చిన అప్పులను ఎఫ్ఆర్‌బిఎం పరిధిలోకి తీసుకురావడంతో అది దాటిపోయి కేంద్రం కట్టడి నిర్ణయం తీసుకుని అప్పుల్లో కోత పెట్టిందన్నారు. ఈవిధంగా అప్పులు తీసుకురావడం మంచిది కాదని గతం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని వెల్లడించారు. ఇందువల్ల ఇబ్బంది పడతారని ముందుగానే చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం బేఖాతరు చేసిందని పేర్కొన్నారు. రాష్ట్ర అప్పులు 4.97 కోట్ల రూపాయలకు చేరి ఎఫ్ఆర్‌బిఎం పరిధి దాటిపోయిందని, ఇప్పుడు కేంద్రం కోత పెట్టడంతో ప్రస్తుతం నడుస్తున్న వివిధ ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటనేది చెప్పాలని డిమాండ్ చేశారు. సరైన ప్రణాళిక లేకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడిందని, భరించలేని అప్పుల రాష్ట్రంగా మారిపోయిందని తెలియచేశారు. కోటి ఆశలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల మయంగా చేశారని అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేవు, నీళ్లు లేవు, నిధులు లేవని ఆరోపించారు.

# కక్షతో నిండుగర్భిణి దారుణ హత్య

**● నిందితుడిని అరెస్టు చేసిన గచ్చిబౌలి పోలీసులు**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** కుటుంబకలహాలతో కక్ష పెంచుకొని, నిండు గర్భిణిని వేట కొడవలితో నరికి దారుణంగా హత్య చేసిన నిందితుడిని గచ్చిబౌలి పోలీసులు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. గచ్చి బౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం పేరుపాలేనికి చెందిన కావూరు శ్రీరామకృష్ణ(35)కు అదే ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని లక్ష్మిప్రసన్న అనే మహిళతో 2020లో వివాహం జరిగింది. ఇరు కుటుంబాలకు బంధువైన హైదరాబాద్‌లోని కొండాపూర్ జెవికాలనీలో కుటుంబంతో నివాసం ఉండే వెంకట రామకృష్ణ వీరి పెళ్లికి మధ్యవర్తిగా వ్యవ హరించాడు. కాగా పెళ్లి అనంతరం శ్రీరామకృష్ణ, లక్ష్మిప్రసన్నల మధ్య గొడవలు ప్రారంభం అయ్యాయి. అదనపుకట్నం కోసం శ్రీరామకృష్ణ తన భార్య లక్ష్మిప్రసన్నను మానసికంగా, శారీరకంగా వేధిస్తుండడంతో సంవత్సరం క్రితం పేరుపాలెంలో పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించారు. పెళ్లికి మధ్యవర్తిగా వ్యవహరించిన వెంకటరామకృష్ణ, అతని కుటుంబసభ్యులు సైతం ఈ పంచాయితీకి లక్ష్మిప్రసన్న తరపున వెళ్లారు. పంచాయతీ సమయంలోనూ శ్రీరామకృష్ణ తన భార్యను దూషిస్తూ మాట్లాడడంతో పంచాయితీ ఏ నిర్ణయం తీసుకోకుండా అర్థాంతరంగా ముగిసింది. దీంతో అప్పటినుంచి లక్ష్మిప్రసన్న తన తల్లితో హైదరాబాద్‌లో నివాసం ఉంటుంది. లక్ష్మిప్రసన్న తన భర్త శ్రీరామకృష్ణ, అతని కుటుంబసభ్యుల మీద చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా వెంకట రామకృష్ణ మద్దతుతోనే తన భార్య తన మీద పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందని కక్ష పెంచుకున్న శ్రీరామకృష్ణ పగతో రగిలిపోయాడు. ఈ క్రమంలో వెంకట రామకృష్ణ కుటుంబసభ్యుల్లో ఒకరిని హత్య చేయాలని పథకం పన్ని సమయం కోసం వేచి చూస్తున్నాడు. ఇందుకోసం నెల రోజుల క్రితం హాఫీజ్‌పేటలో ఓ గది అద్దెకు తీసుకొని ఇక్కడే నివాసం ఉంటున్నాడు.



స్రవంతి (ఫైల్)

ఈనెల 6న సాయంత్రం 4 గంటల ప్రాంతంలో వెంకట రామకృష్ణ తన కుమార్తెను స్కూలు నుంచి తీసుకువచ్చేందుకు బయటకు వెళ్లగా ఇంట్లో వెంకటరామకృష్ణ భార్య, 8 నెలల గర్భవతి అయిన వాసంశెట్టి స్రవంతి(32) ఒక్కరే ఉన్నారు. అదే సమయంలో శ్రీరామకృష్ణ కారులో వెంకటరామకృష్ణ ఇంటికి వెళ్లాడు. తనతోపాటు బ్యాగులో వేట కొడవలిని తీసుకొని వెంకటరామకృష్ణను హత్యచేసే ఉద్దేశంతో కొండాపూర్‌లోని జెవికాలనీలో గల ఇంటికి వెళ్లాడు. వెంకట రామకృష్ణ ఇంట్లో లేకపోవడంతో గర్భవతి అయిన అతని భార్య స్రవంతితో వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో తనతోపాటు బ్యాగులో తెచ్చుకున్న వేటకొడవలితో స్రవంతి మీద దాడిచేసి మెడమీద నరికి అక్కడి నుంచి పారిపోయాడు. స్థానికులు గమనించి స్రవంతిని ఆసుపత్రికి తరలించగా, అదేరోజు రాత్రి ఆమె మృతి చెందింది. ఈ హత్యపై కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు నిందితుడు కావూరు శ్రీరామకృష్ణను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.


**తెలంగాణ ప్రభుత్వం**

**జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్ కార్యాలయం, PIU ములుగు**

టెండర్ ప్రకటన నం.T1/05/టెండర్లు/2022 తేది: 08.09.2022
నిట్ నం. 02 మరియు 04 నుండి 07. పనుల సంఖ్య (05) ములుగు జిల్లా ములుగు (మం) మల్లంపల్లి (గ్రా) వద్ద SC కమ్యూనిటీ హాలు నిర్మాణం మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో GAD (ఆయుష్ సౌకర్యం)కు ప్రత్యేక మరమ్మతులు క్రింది సంతకందారునిచే. మొత్తం ECV రూ.31.50 లక్షలు. బిడ్ ప్రారంభం 12.09.2022 తేది నుండి. బిడ్ ముగింపు తేది: 19.09.2022. తదుపరి వివరాలు జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్ PIU, ములుగు నుండి పొందవచ్చును. E.mail ID: eeprmulugu@gmail.com

సం/-. జిల్లా PR ఇంజనీర్, PIU ములుగు.

DIPR.No.1560-DP/CL/Advt/1/2022-23 తేది: 13.09.2022

**తెలంగాణ ప్రభుత్వం**

**పురపాలక సంఘ కార్యాలయము :: జనగామ**

**కొటేషన్ నోటీస్**

ఆర్.ఓ.సి.నెం.ఇ1/2144/2022 తేది: 12.09.2022
జనగామ పురపాలక సంఘం, జనగామ - ఇంజనీరింగ్ విభాగము 1) చిన్న బతుకమ్మ, సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భముగా పట్టణంలో లైటింగ్, స్టేజీ, సౌండ్ సిస్టమ్, టెంట్, కుర్చీలు, బారికేడింగ్ మరియు లెవలింగ్ కొరకు జె.సి.బి., డోజర్‌లు ఎంగేజ్ చేయుటకు. 2) జనగామ ఆర్.టి.సి. చౌరస్తాలో నాలుగు దిక్కుల సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు. అంచనాలు తయారు చేయుటకు కొటేషన్లు కోరబడుతున్నవి. కావున సంబంధిత కొటేషన్‌దారులు తేది: 15.09.2022 మ.3.00గం.లలోపు జనగామ పురపాలక కార్యాలయము యందు సమర్పించవలెను.

సం/-. కమిషనర్, పురపాలక సంఘం, జనగామ.

DIPR.No.6682-PP/CL/Advt/1/2022-23 తేది: 13.09.2022

**తెలంగాణ ప్రభుత్వం**

**మునిసిపల్ కౌన్సిల్ భూపాలపల్లి వారి కార్యాలయము, జిల్లా: జయశంకర్ భూపాలపల్లి**

**కొటేషన్ ప్రకటన**

Roc.No.E1/ /MCBHPL/2022 తేది: 13.09.2022
భూపాలపల్లి మునిసిపాలిటీకి అద్దె ప్రాతిపదికన "నిర్దేశిత ఐటమ్‌లను సరఫరా చేసేందుకుగాను దిగువ సంతకందారు ఆసక్తిగల ఏజెన్సీల నుండి సీల్డు కొటేషన్లను ఆహ్వానించుచున్నారు. కొటేషన్లు దిగువ సంతకందారునకు 15.09.2022న సా.3.00గం.లకు ముందుగా చేరవలెను. మరిన్ని వివరములకు దయచేసి వెబ్‌సైట్ bhupalapallymunicipality.telangana.gov.in ను సందర్శించగలరు. గమనిక: 1.కొటేషన్లు కేవలం అంచనా కొరకు మాత్రమే ఆహ్వానింపబడుచున్నవి.

సం/-. కమిషనరు, భూపాలపల్లి మునిసిపాలిటీ.

DIPR.No.6700-PP/CL/Advt/1/2022-23 తేది: 13.09.2022

**తెలంగాణ ప్రభుత్వం**

**మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, పెద్దపల్లి**

**జిల్లా: పెద్దపల్లి**

**ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వాన ప్రకటన**

ఆర్.నెం.ఇ1/338/ఎమ్‌సిపి/2022 తేది: 13.09.2022
పెద్దపల్లి మునిసిపాలిటీ యందు 2022-23 సంవత్సరానికి గాను వివిధ గ్రాంట్ల క్రింద అభివృద్ధి పనులకు DPR లను తయారు చేసేందుకుగాను అనుభవం గల (ఇదే తరహా పనులలో) కన్సల్టెంట్ల నుండి ఆసక్తి వ్యక్తీకరణలను సీల్డు కవర్లలో ఆహ్వానింపబడుచున్నవి. ఇందుకుగాను రూ.2,000/- విలువ గల డిమాండ్ డ్రాఫ్టును కమిషనరు, పెద్దపల్లి మునిసిపాలిటీ వారి పేరిట తీయవలెను. సీల్డు ఆసక్తి వ్యక్తీకరణల సమర్పణకు చివరి తేది: 21.09.2022న సా.3.00గం.లు. నిబంధనలు: (1) కన్సల్టెంటు రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఏదేని డిపార్టుమెంటు యందు నమోదై ఉండవలెను. (2) ఇదే తరహా పనుల్లో అనుభవం గల కన్సల్టెంట్లు మాత్రమే పరిశీలింపబడతారు. (3) పై నిబంధనలను పూర్తి చేయగల వారు మాత్రమే దరఖాస్తు చేయవలెను. (4) సీల్డు EOI ని అంగీకరించు లేదా తిరస్కరించు అధికారం పెద్దపల్లి మునిసిపల్ కమిషనరు వారికి కలదు. (5) EOI కమిషనరు, పెద్దపల్లి మునిసిపాలిటీ వారి పేరిట రూ.2,000/-ల విలువకు తీయబడిన డిడి (వ్యక్తిగత)తో జత చేయబడవలెను. (6) DPR కన్సల్టెన్సీ ఛార్జీలు అంచనా విలువపై 1% శాతం మొత్తానికి మించరాదు. ఏదేని ఇతర వివరాల కోసం పెద్దపల్లి మునిసిపాలిటీ యొక్క ఇంజనీరింగ్ విభాగాన్ని పనివేళలయందు సంప్రదించవచ్చును. సంప్రదించాల్సిన మొబైల్ నెం.మునిసిపల్ కమిషనరు (9100902361) మునిసిపల్ అసిస్టెంట్ కమిషనరు: (9490862431).

సం/-. కమిషనరు, పెద్దపల్లి మునిసిపాలిటీ.

DIPR.No.6687-PP/CL/Advt/1/2022-23 తేది: 13.09.2022

వార్త

సంకోచించే మనస్సుతో పనిచేసే వాడికి కార్యనాశనం తప్పదు.

-సోక్రటీస్

# ప్రజారోగ్యాన్ని పీల్చేస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతికి మహాభాగ్యం, దేశప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాదికోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యవిషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ దేశప్రజలందరికీ కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్రాల పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగిస్తున్నాయి. భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులతో తీవ్ర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఆ ప్రభావంతో రకరకాల మహమ్మారులు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నాయి. తమ నివాస ప్రాంతాల్లో వాతావరణం ఉన్నట్టుఉండి మారిపోవడంతో ఆ మార్పులు తట్టుకోలేక కొన్నిరకాల కీటకాలు, జంతువులు వేరే ప్రాంతాలకు వలసవెళ్లడం, అక్కడి వాతావరణం సరిపోక వైరస్‌ల ఉత్పరివర్తనాలు చోటు చేసుకుంటున్నాయి. గత ఒకటిన్నర దశాబ్దంగా ఎన్నో వైరస్‌ల వ్యాప్తిని వాతావరణ మార్పులకు పరోక్షంగా కారణం అవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి. ఇలా వస్తున్న వ్యాధుల్లో కొన్నింటిని నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూ వీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. మన శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్త కొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాదిమంది రోగపీడితులు అవుతున్నారు. లక్షల సంఖ్యలో ప్రాణాలు పోతున్నాయి. కొత్తగా ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా ప్రస్తుతం తాత్కాలికంగా కొంతమేరకు శాంతించింది. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో డెంగ్యూవ్యాధి విజృంభించిందనే చెప్పొచ్చు. ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రులన్నీ కిటకిటలాడిపోతున్నాయి. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్‌గున్యా తదితర వ్యాధుల నుంచి రోగనిరోధక శక్తిఉన్నవారు బయటపడిన దాఖలాలున్నట్లు వైద్యులు చెప్తున్నారు. అయితే మధుమేహం, గుండెపోటు తదితర వ్యాధులున్నవారు వీటిని తట్టుకోవడం కష్టమని జాగ్రత్తగా ఉండాలని సూచనలు ఇస్తున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదిక్, హోమియో అన్ని విభాగాల డాక్టర్లు వైద్యరంగ నిపుణులందరూ శరీరంలోని ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఈ విషయం ఇప్పుడు కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. అయితే ఈ వాస్తవాలు ప్రజలకు కూడా తెలుసు. అయినా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధకశక్తి ఒక్కరోజులోనో, వారం రోజులోనో, నెల రోజుల్లోనో పెరిగేది కాదు. బాల్యం నుండే సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన ఆహారం అందివ్వాలి. ఏమేరకు అందిస్తున్నామో, ఎంతవరకు అందుతున్నదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పౌష్టికాహారం లోపంతో దేశంలో ప్రధానంగా కోట్లాది మందినిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలోనే ఉన్నారు. వారికి రోగనిరోధక శక్తి ఎలావస్తుంది, ఎక్కడి నుండి వస్తుంది. ఇవన్నీ ప్రకృతి పరంగా వాతావరణంలో వస్తున్న మార్పులవల్ల సోకుతున్న వ్యాధులు అయితే ఇక కొందరు తమకుతాముగా వ్యాధులను తెచ్చుకొని సమాజంపై వదులుతున్నారు. ఆర్థికంగా, ఆరోగ్యకరంగా ధూమపానం, మద్యపానం, మత్తుపదార్థాల వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. మద్యపానం, ధూమపానం ఈరెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలని చెప్పొచ్చు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే, మరొకటి పిశాచి. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ఆదాయ వనరులుగా మలుచుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో ఏదో నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నారు. కానీ ఆచరణలో చూపించలేకపోతున్నారు. ధూమపానంవల్ల అది తాగేవారే కాదు వారు వదులుతున్న పొగను పీలుస్తున్న చుట్టు పక్కల వారు కూడా అనారోగ్యం పాలవుతున్నారనే విషయాన్ని ధూమపాన ప్రియులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రపంచ వ్యాప్తంగా నూటముప్పై కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతుంటే భారత్ లో ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. చుట్టా, బీడీ, సిగరెట్ హుక్కా, రూపురేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకే. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండో స్థానానికి చేరుకున్నది. ఈ సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని గుర్తించారు. ఇదేకాదు కల్తీ కూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తుంది. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగనిరోధకశక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పెద్దలు మనసు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది.

# ప్రోత్సాహం లేని పాడిపరిశ్రమ

**ఎక్కువ నాణ్యమైన పాలుపోసే మహిళలకు, పురుషులకు ఆదర్శ రైతు అవార్డులతో పాటు నగదు, ప్రశంసాపత్రం ఇవ్వాలి. పాడిరైతు మరణిస్తే వైకుంఠ ధామం ఖర్చుల కింద రూ.పదివేలు ఇవ్వాలి. 1000 లీటర్లు, అంతకన్నా ఎక్కువ పాలుపోసే డెయిరీఫామ్‌లకు గడ్డియంత్రాలు, పాలక్యాన్లు, విద్యుత్తు, దాణా, మినరల్ మిక్చర్, ఇన్సూరెన్స్‌కు సబ్సిడీ ఇచ్చి, పాడి రైతులకు సంక్షేమపథకాలు అమలు చేసేం దుకు రూ.10 కోట్లు నిధి ఏర్పాటు చేసి అంకుర సంస్థలు డెయిరీ ఫామ్‌లకు ప్రోత్సాహకాలు, సిబ్బందికి పిఆర్‌సీ అమలు, పదవీ విరమణ పొందిన వారిస్థానంలో తక్షణమే సిబ్బందిని నియమించి క్షీర విప్లవానికి నాంది పలకాలి.**

ముచ్చుకోట సురేష్‌బాబు

దేశంలో పాడి పరిశ్రమపై కోట్ల మంది ఆధారపడి ఉన్నారు. ఆత్మనిర్భర భారత్ ప్యాకేజీ, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా వారిని ప్రభుత్వాలు ఆదుకునే ప్రయత్నం వృథాగా మిగిలిపోయింది. కరోనా లాక్‌డౌన్ సమయంలో పాలకు భారీగా డిమాండ్ పడిపోయి డెయిరీ కో ఆపరేటివ్ సంస్థల ద్వారా కేవలం 4100 కోట్లు కొనుగోలు చేసి రైతులకు చెల్లించినట్లు కేంద్ర ఆర్థిక శాఖమంత్రి తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా పశువుల ఫీడ్, డెయిరీ ప్రాసెసింగ్‌లో ప్రైవేట్ పెట్టుబడులకు పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టారు. పేద రైతులకు ఊతమిచ్చే ఒక్క పథకం లేకపోవడం, నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా కేవలం గొర్రెలు, పౌల్ట్రీ పరిశ్రమలకు పరిమితం చేయడం వలన పాడి పరిశ్రమకు గడ్డుకాలం దాపురించింది. పాడి పరిశ్రమలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.15వేల కోట్ల యానిమల్ హస్బెండరీ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఫండ్ ఏర్పాటు చేస్తామని ఉత్తర ప్రగల్భాలు పలికారు. ఆచరణలో పాడిరైతులకు ఒనగూరేది శూన్యం. పాడిపరిశ్రమ, ఫిషరీపై ఆధారపడిన వారికి ప్రభుత్వం అండగా నిలవాలి. సన్నకారు రైతులు ఎక్కువగా పాడి పరిశ్రమ మీద ఆధారపడుతున్నారు. లాక్‌డౌన్ సమయంలో హోటళ్లు వంటివి మూతపడడంతో పాలకు దాదాపు 28శాతంవరకు డిమాండ్ తగ్గిపోయింది. రోజువారీగా 560 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుండగా, 360 లక్షల లీటర్లు మాత్రమే అమ్ముడుపోయేది. పశువైద్యశాలలు అందుబాటులో లేక, సిబ్బంది లేక నిర్వహణ లేక మూతపడ్డాయి. అలాగే పశువుల్లో మూతి, కాలి వ్యాధుల నివారణ, పశువులలో గాలిసోకు వ్యాధి, జెనిగలు, నట్టలు, ఏలిక పాముల నివారణ కోసం నేషనల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ కిందనిధులు సమకూర్చుకోవాలి. దేశవ్యాప్తంగా గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు, పందులకు 100 శాతం వ్యాక్సినేషన్ చేసేందుకు ఈ నిధులు వినియోగించుకొని పాడి పరిశ్రమను గాడిలో పెట్టాలి. పశువులలో గొడ్డుమోతుతనం వలన విపరీతమైన ఆర్థికనష్టం వాటిల్లి భారతదేశంలో పాడి పరిశ్రమ కుంటుపడుతోంది. గొడ్డుపోయిన పశువుల పోషణ ఆర్థికపరంగా భారమవుతుంది. చాలా రాష్ట్రాల్లో ఇలాంటి పశువులను కబేళాలకు తరలిస్తారు. ఒకప్పుడు పంట కలిసిరాకపోతేనేం ఇంటి ఖర్చులకు పాడి ఆదుకుంటుందని ఆశపడేవారు. అష్టకష్టాలు పడి పశువులను పెంచుతున్నారు. ఎంత శ్రమించినా గిట్టుబాటు కాక విలవిల్లాడుతున్నారు. రైతుల కష్టంతో డెయిరీలు లాభాలార్జిస్తున్నాయి. పాల సేకరణ ధరను పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. పశుగ్రాసం దొరక్క రైతాంగం అవస్థలు పడుతోంది. డెయిరీలు దాణా ధరనుతరచూ పెంచుతుండడంతో నష్టాల బాటపడుతోంది. దేశంలో పాడి పరిశ్రమకు కష్టకాలం దాపురించింది. పాడిపశువుల ద్వారా వచ్చే ఆదాయం ఏమాత్రం గిట్టుబాటు కావడంలేదు. పెరుగుతున్న దాణా ధరలు, అందుబాటులో లేని పశుగ్రాసంతో అన్నదాతలు పశువుల పెంపకంలో అష్టకష్టాలుపడుతున్నారు. దాణా ధరలు పెంచడంలో డెయిరీలు బహిరంగ మార్కెట్‌తో పోటీపడుతున్నాయి. విజయ డెయిరీతోపాటు హెరిటేజ్, సుప్రజ, శ్రీచక్ర, గాయిత్రి, హాట్సాన్, తిరుమల తదితర ప్రైవేట్ డెయిరీల ద్వారా పాలసేకరణ కేంద్రాల్లో పాలకు సరైన ధర లభించడం లేదు. గతంలో మినీ డెయిరీలు, పాడిపశువుల పెంపకంపై అందరు ఆసక్తి చూపించేవారు. నిరుద్యోగులకు పాడి పరిశ్రమ ఉపాధి అవకాశంగా ఉండేది. ప్రస్తుతం పాల డెయిరీలు చెల్లిస్తున్న ధరలతో మినీ డెయిరీలు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదన్న ఆందోళన




వ్యక్తమవుతోంది. ఆయా డెయిరీల ద్వారా ఉత్పత్తి చేస్తున్న పాల పదార్థాల ధరలను ఏడాదికి రెండుమూడు సార్లు పెంచేస్తున్న యాజమాన్యాలు రైతుల నుంచి సేకరిస్తున్న పాలకు ధర పెంచడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. డెయిరీ యాజమాన్యాలు పాలకు గిట్టుబాటు ధరను చెల్లించడం లేదని రైతులు యాజమాన్యాలను కూడా నిలదీస్తున్నారు. పూటకు రెండు లీటర్ల పాలిచ్చే పశువుకు రోజుకు సుమారు మూడు కేజీల దాణా పెట్టాలి. పచ్చగడ్డి లేదంటే అందుబాటులో ఉన్నట్టయితే ఎండుగడ్డిని పెట్టాలి. రోజుకు నాలుగు లీటర్ల పాలకు 8.0 వెన్న శాతం వస్తే లీటరుకు రూ.37వరకు డెయిరీలు చెల్లిస్తున్నాయి. ఈ లెక్కన నాలుగు లీటర్లకు రూ.148 వస్తే దాణాకు సుమారుగా రూ.80ఖర్చవుతున్నది. రైతుకు రోజు కూలీద్వారా వచ్చే ఆదాయం రూ.300 నుంచి రూ. 450లు. దీంతో పాడిపశువులను మేపుతున్న రైతులు రోజుకు రూ. 150నుంచి రూ.200వరకు నష్టపోవలసి వస్తోంది. ప్రస్తుతం దాణా, పశుగ్రాసం కొరత వల్ల వెన్నశాతంకూడా తక్కువగానే ఉంటోంది. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పాలసేకరణ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పాలలో వెన్నశాతం ఆరు నుంచి ఎనిమిది శాతం వరకు మాత్రమే ఉంటోంది. పదిశాతం వెన్న ఉన్నట్టయితే డెయిరీలు లీటరు గేదె పాలకు రూ.50చెల్లిస్తున్నాయి. వెన్నశాతం లేకపోవడంతో రైతులు నష్టాలు చవిచూడవలసి వస్తోంది. రాష్ట్రంలో చాలాకుటుంబాలు పాడి పశువుల పెంపకంపై ఆధారపడి జీవించేవి, ప్రభుత్వసహకార డెయిరీల ద్వారా 21.7 లక్షల లీటర్లు అలాగే ప్రయివేటు డెయిరీల ద్వారా రోజుకు 47.5 లక్షల లీటర్ల వరకు పాలసేకరణ జరుగుతోంది. అసంఘటితంగా ఉన్న పాడిరైతులు 220లక్షల లీటర్లు అమ్ముతున్నట్లు తెలుస్తున్నది. ప్రైవేట్ డెయిరీలతోపోటీ ఉన్న గ్రామాల్లో రూ.2 నుంచి రూ.10, ఆవుపాలకు రూ.5 అదనంగా చెల్లిస్తేనే గిట్టుబాటు అవుతుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. మార్కెట్‌లో పెరుగుతున్న దాణా ధరలతో పాడిరైతులు మరింత నష్టపోవలసి వస్తోంది. గత సంవత్సరం నుండి దాణా ధర రూ.200 పెంచేశారు. ఇక మార్కెట్‌లో ఏడాదిక్రితం వరకు రూ.500 ఉన్న తౌడు బస్తా ధర రూ.600కు చేరింది. వరిగడ్డి అందుబాటులో లేకపోవడంతో ట్రాక్టరు ఎండుగడ్డిని రూ.10వేల నుంచిరూ.12వేల వరకు కొనుగోలు చేస్తున్నారు. పాడిపశువుల కొనుగోలుకు రూ. 20వేలు సబ్సిడీ, పాడిపశువు ఇన్సూరెన్స్‌కు రూ.2000 పశువులకు కృత్రిమ గర్భధారణ సదుపాయం, సబ్సిడీపై నాణ్యమైన దాణా సరఫరా చేసి అధికశాతం నాణ్యత కలిగిన పాలకు ప్రీమియం ధర ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పాడి రైతు కుటుంబంలో పెళ్లి జరిగితే పెళ్లికానుక పేరుతో రూ.పదివేలు, వారి కుటుంబాలలో పదో తరగతిలో 9జిపిఏ సాధించిన విద్యార్థికి విద్యాకానుక పథకం కింద ఐదువేల రూపాయల నగదు, ఎంసెట్ లో 10వేల కన్నా తక్కువ ర్యాంకు సాధించిన విద్యార్థికి, ప్రభుత్వ వైద్య కళాశాల, ఐఐటీ, జెఈఈలో సీటు సాధించిన విద్యార్థులకు రూ.పదివేల నగదు, అఖిలభారత సర్వీసు ఉద్యోగం సాధించిన వారికి ప్రశంసాపత్రాలు ఇచ్చి ప్రోత్సహించాలి. ఎక్కువ నాణ్యమైన పాలుపోసే మహిళలకు, పురుషులకు ఆదర్శ రైతు అవార్డులతో పాటు నగదు, ప్రశంసాపత్రం ఇవ్వాలి. పాడిరైతు మరణిస్తే వైకుంఠ ధామం ఖర్చుల కింద రూ.పదివేలు ఇవ్వాలి. 1000 లీటర్లు, అంతకన్నా ఎక్కువ పాలుపోసే డెయిరీఫామ్‌లకు గడ్డియంత్రాలు, పాలక్యాన్లు, విద్యుత్తు, దాణా, మినరల్ మిక్చర్, ఇన్సూరెన్స్‌కు సబ్సిడీ ఇచ్చి, పాడి రైతులకు సంక్షేమపథకాలు అమలు చేసేందుకు రూ.10 కోట్లు నిధి ఏర్పాటు చేసి అంకుర సంస్థలు డెయిరీ ఫామ్‌లకు ప్రోత్సాహకాలు, సిబ్బందికి పిఆర్‌సీ అమలు, పదవీ విరమణ పొందిన వారిస్థానంలో తక్షణమే సిబ్బందిని నియమించి క్షీర విప్లవానికి నాంది పలకాలి. ●

# జాతీయోద్యమాన్ని జాగృతం చేసిన హిందీ

కామిడి సతీష్ రెడ్డి

భారతదేశంలో అధిక సంఖ్యలో మాట్లాడే భాష హిందీ. అనేక రాష్ట్రాల్లోని ప్రజలు హిందీ భాషలోనే మాట్లాడుతారు. పలకడానికి సులభంగా, అందరికీ అర్థం అయ్యే భాష హిందీ. అక్షర జ్ఞానము లేని వారు కూడా అనర్గళంగా మాట్లాడే భాష హిందీ. పాఠశాలల్లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు హిందీ నేర్పుతారు. పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి హిందీ నేర్పుతూ ఉన్నారు. హిందీ భాషా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14న జరుపుకుంటారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపైనడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహదపడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్రప్రభుత్వ అధికారభాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుంచి ప్రతి యేటా సెప్టెంబరు 14 రోజున హిందీ భాషా దినోత్సవాన్ని జరుపుకుంటారు. దేవనాగరి లిపిలో రాయబడిన హిందీ భాషను రిపబ్లిక్ ఆఫ్ ఇండియా రెండు అధికారిక భాషలలో ఒకటిగా భారత రాజ్యాంగ సభచే జరుపుకుంటారు. ఈ మేరకు హిందీకి అనుకూలంగా బీహార్ రాజేంద్ర సింహాతో పాటు హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలి శరణ్ గుప్త్, సేథ్ గోవింద్ దాస్‌లు ర్యాలీలు చేశారు. అందుకని, 1949 సెప్టెంబరు 14న బీహార్ రాజేంద్ర సింహా 50వ పుట్టినరోజున, హిందీని అధికారిక భాషగా స్వీకరించిన తర్వాత వారి ప్రయత్నాలు ఫలించాయి. ఈ నిర్ణయం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ఆమోదించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 ప్రకారం, దేవనాగరి లిపిలో రాసిన హిందీని అధికారిక భాషగా స్వీకరించారు. మొత్తం మీద, భారతదేశంలో 22 షెడ్యూల్డ్ భాషలున్నాయి. వాటిలో రెండు అధికారికంగా యూనియన్ స్థాయిలో ఉపయోగించబడతాయి. హిందీ,




ఇంగ్లీష్, ఆధునిక హిందీని నేడు 350 మిలియన్లకుపైగా ప్రజలు మొదటి భాషగా మాట్లాడుతున్నారు. మనదేశంలో కోట్లాది ప్రజల హృదయ స్పందన వినిపించే భాష హిందీ. హిందీ జాతీయ భాషగా రాజభాషగా, అంతర్జాతీయ భాషగా గుర్తించి పొందింది. 200విశ్వవిద్యాయాల్లో హిందీకి సంబంధించి అధ్యయనం, పరిశోధనలు జరుగుతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. బంగ్లాదేశ్, నేపాల్, మారిషస్, ఫిజీ, జపాన్, గయానా, సురినామ్, ట్రినిడాడ్, హాలెండ్, హాంకాంగ్, థాయిలాండ్, సింగపూర్, జాంబియా, హుడాంగా, కెనడా, హాలాండ్, స్విట్జర్లాండ్, హంగేరి, రష్యా, చైనా, ఖతర్, అమెరికా మొదలగు దేశాల్లో హిందీ గుర్తింపు పొందింది. నేడు అన్ని సామాజిక వర్గాల్లో హిందీ ప్రాముఖ్యత పెరుగుతోంది. ఇందులో విశేషంగా భారతీయ సినిమా రంగం పాత్ర కనిపిస్తుంది. నేడు అమెరికాలో, కెనడా, స్విట్జర్లాండ్ మొదలైన దేశాలలో హిందీ తరగతులు నిర్వహిస్తున్నారు. దీని ద్వారా ఎంతో మంది హిందీ నేర్చుకుంటున్నారు. హిందీని శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన శబ్దకోశాలచే సన్నద్ధం చేస్తూ మరోవైపు ప్రసార, ప్రచార రంగాలకు కూడా విస్తరింపచేస్తున్నారు. సాంకేతిక విజ్ఞానంలో వచ్చిన మార్పులతో ప్రతి ఇంట్లో ప్రతి గ్రామంలో శ్రవ్య, దృశ్య సాధనాల ద్వారా హిందీ ప్రచారంలోనూ ప్రగతిలోనూ విశేషమైన ప్రగతి కనిపిస్తుంది. వార్తలు ప్రసారం అవుతూ ఉన్నాయి. హిందీ ఒక సమృద్ధమైన, సంపన్నమైన భాష. దీనికి వ్యాకరణం. లిపి, శబ్దసంపద ఉంది. జనాభా దృష్ట్యా చూస్తే హిందీ మాట్లాడే వారి సంఖ్య ఇంగ్లీష్, చైనీస్ తర్వాత మూడోస్థానంలో ఉంది. ప్రసార మాధ్యమంలో కూడా హిందీ తన సుస్థిరమైన స్థానాన్ని సాధించింది. ఇంటర్నెట్, కంప్యూటర్, మీడియా, ఎలక్ట్రానిక్, మీడియా, సినిమా, అన్నిఛానల్స్ హిందీలో ప్రసారం చేస్తున్నారు. కన్నడ, మలయాళం, తమిళం, ఒరియా, తెలుగు, అస్సామీ, గుజరాతీ, పంజాబీ, మరాఠీ, మణిపురి ఇలా భాష ఏదైనా అందరికీ అర్థమయ్యేదిహిందీ. హిందీ..ఇది కేవలం భాషకాదు. కోట్లాది మంది మాట్లాడే భాష. హిందీలో మాట్లాడుతాం, హిందీ భాషని గౌరవించుదాం. హిందీ భాష గొప్పతనాన్ని చాటుదాం. ●

సంపద ఉప్పునీరు లాంటిది, ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది.



గోల్డ్‌స్మిత్

సవ్య వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్యకృత్యంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామనేదే ముఖ్యం.



వివేకానంద

# ప్రజావాక్కు



## పశు సంచారాన్ని కట్టడి చేయాలి

రాత్రిపగలు తేడా లేకుండా పట్టణాలు, నగరాల రహదారులపై తిరుగుతున్న పశువులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పశువుల పెంపకందారులు వాటి ఆలనా పాలనను గాలికొదిలేస్తున్నారు. దీంతో అవి రహదారుల వెంటతిరుగుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నాయి. ప్రధాన రహదారులపై తిష్ట వేయడంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. వాహనాలు శబ్దం చేస్తున్నా కదలడం లేదు. వీటివల్లప్రమాదాలు సైతం జరుగుతున్నాయి. రోడ్డు డివైడర్ల మధ్యలో ఉన్న మొక్కలను సైతం తినేస్తున్నాయి. తోపుడుబండ్లవ్యాపారస్తులు, నడిచివెళ్లే వారు ఇబ్బందిపడుతున్నారు. పురపాలక, నగరపాలక అధికారులు వీటి యజమానులతో మాట్లాడి నియంత్రణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో సంచరించే వాటిని బందలదొడ్డికి తరలించాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## శ్రీలంకలోని తెలుగువారిని ఆదుకోవాలి

శ్రీలంకలో ఎక్కువమంది ప్రజలు భారతదేశం నుండి వలస వెళ్లిన వారిలో తెలుగు వారు కూడా ఉన్నారు. తూర్పు శ్రీలంకలోని అంపారాజిల్లాలోని అలైయదివేంబు డివిజన్‌లో అలిక్కంబాయి అటవీ ప్రాంతంలో యాచక వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. రాజురాజ సింహ 2 భారత్ నుండి శ్రీలంకకు వలస వెళ్లినప్పుడు ఆయన వెంట ఈ తెలుగు ప్రజలు కూడా వెళ్లారని కొంతమంది చరిత్రకారులు చెబుతు న్నారు. కొంత మంది వీరు నేరుగా శ్రీలంకకు వెళ్లారని చెబుతున్నారు. మొదట్లో వీరు హిందువులుగా ఉన్నారు. వీరు విద్య, వైద్యం, తాగునీరు, ఇల్లు, రవాణా వంటి సౌకర్యాలు లేక వందల సంవత్సరాల నుంచి జీవిస్తున్నారు. వీరికి నాగరికత ప్రజలతో సంబంధాలు లేకపోవడంతో సింహళం, తమిళ్ మాట్లాడకుండా కేవలం తెలుగులో మాట్లాడుకుంటారు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## ఇడుపుల పాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఏడారి, స్మశానం అని కీర్తించిన పాలకులు ఇక్కడక్కడ భూములు రాష్ట్రంలోని పేద వారందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాతగారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారా? ఆ భూముల ముందుఅక్కడి పేదవారికిపంచవచ్చుకదా! అలాగే మూడు రాజధానులుఅంటున్నవారు, విశాఖలో ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? మరి కర్నూలు పేదలు అమరావతి వచ్చి ఉంటారా? ఇదెక్కడి చోద్యం?

-తలశిల రాజేంద్రప్రసాద్, కృష్ణాజిల్లా

## కోర్టు ఖర్చులు రాబట్టాలి

చంద్రబాబునాయుడు గారు ప్రతి సంవత్సరం తన, తన కుటుంబ సభ్యుల ఆస్తులను బహిరంగంగా ప్రకటిస్తున్నారు. అయినా ఆయన మీద వ్యక్తిగత కక్షలతో లక్ష్మీపార్వతిగారు ఆయన ఆస్తులపై విచారణ జరపాలని సుప్రీంకోర్టుకు వెళ్లితే పిటిషన్ కొట్టి వేయడమే కాకుండా కోర్టు చీవాట్లు పెట్టడం జరిగింది. ఇలా చంద్రబాబు మీద తుంటరి పిటిషన్లు వేయడం రాజశేఖర్‌రెడ్డి నుంచి మొదలైంది. ఆ తర్వాత ఆయన భార్య వేయడం, ఉపసంహరించుకోవడం. ఈవిధంగా కోర్టుల సమయాన్ని, తద్వారా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ఆపైన ఆయనేదో స్టే తెచ్చుకున్నాడన్న దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలా దురుద్దేశాలతో వేసిన పిటిషన్లపై కోర్టులు వారి వద్ద నుంచి కోర్టు ఖర్చులు వసూలు చేయాలి.

- కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## దమ్ముచక్రాలతో రహదారులు ధ్వంసం

వర్షాకాలం వచ్చిందంటే గ్రామాల్లో వ్యవసాయ పనులు జోరుగా సాగుతాయి. రైతులు వరినాట్లు వేసే పనిలో బిజీగా ఉంటారు. ఇదే సమయంలో కొందరు ట్రాక్టర్ల యజమానులు దమ్ముచక్రాలతో ట్రాక్టర్లని రహదారులపై నడపడం ద్వారా రోడ్లు బాగా దెబ్బతింటున్నాయి. వర్షాలు, వరదలు, నాణ్యత లేకుండా రోడ్లు వేయడం భారీ వాహనాలు వెళ్లడం తదితర కారణాలతోపాటు, దమ్ముచక్రాలతో ట్రాక్టర్లని నడపడంవల్ల కూడా రహదార్లు దెబ్బతింటున్నాయి. దమ్ముచక్రాలతో రహదార్లపై ట్రాక్టర్ల నడపవద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ, సమాజంలో రైతుల పట్ల సానుకూల ధోరణి ఉండటంతో ప్రభుత్వాలు ఎటువంటి ఆంక్షలను వీరిపై విధించడం లేదు. రోజురోజుకు రవాణా వాహనాలు పెరగడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటువంటి నేపథ్యంలో వివిధ కారణాలతో రహదార్లు మరింత దెబ్బతింటే మరిన్ని రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.

-యం.రాంప్రదీప్, తిరువూరు

## పరిశోధనలు జరపాలి

ప్రపంచంలో టెక్నాలజీ పెరిగిపోతుంది. టెక్నాలజీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ఉపయోగించుకోవాలి. అందులో భాగంగానే హైడ్రోజన్‌తో నడిచే వాహనాలను, విద్యుత్ బ్యాటరీలతో నడిచే కాలుష్యరహిత వాహనాల తయారీకి కావలసిన పరిశోధనలు జరగాలి. ప్రస్తుతం వాహనాలకుఉపయోగిస్తున్న ఇంధనాల వల్ల కాలుష్యం కారణంగా వాతావరణ అసమానతలు జరిగి విపత్తులుసంభవిస్తున్నాయి. కావునప్రస్తుతం ఉపయోగిస్తున్న ఇంధనాలను ప్రభుత్వం ప్రత్యామ్నాయ అవసరాలకు ఉపయోగించాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

# మోడీ మధ్యవర్తిత్వం ఫలించేనా?



డా.సంగని మల్లేశ్వర్

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నిరంతరాయంగా కొనసాగిస్తోంది. ఇప్పటికిప్పుడుయుద్ధం ఆపేటట్లు లేదు. రష్యా గెలవలేదు. ఉక్రెయిన్ తలవంచలేదు. ఉక్రెయిన్‌పై ఫిబ్రవరి 24న రష్యా సైనిక చర్య ప్రారంభించింది. బాంబుల మోత వినపడుతూనే ఉంది. ఏడు నెలలుగా యుద్ధం జరుగుతున్న కారణంగా ఉక్రెయిన్ ప్రజలు ఇతర దేశాలకు వలస వెళ్లిపోతున్నారు. ఉక్రెయిన్ మొత్తం జనాభా మూడు కోట్ల 70లక్షలు. ఇందులో 80 లక్షల మంది దేశంవిడిచి వెళ్లిపోతే ఇప్పుడా దేశంలో మిగిలింది మూడు కోట్లలోపుగానే ఉంటుంది. ఉక్రెయిన్‌ను వదిలిపెట్టి వెళ్లిన వారిలో అత్యధికులు మహిళలు, పిల్లలే. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో అతిపెద్ద శరణార్థి సంక్షోభం మొండి దేశాల పుణ్యమే. స్వదేశాన్ని కాపాడుకోవడానికి యుద్ధంలో పాల్గొనాలన్న 18-80 ఏళ్ల వయస్కులైన పురుషులు ఎవ్వరు ఉక్రెయిన్‌ను విడిచిపెట్టి వెళ్లలేదు. గతంతో పోల్చుకుంటే సరిహద్దులు దాటుతున్నవారి సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తోందని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఈ భీకర యుద్ధంలో ఏడువేల మంది పైగా ప్రాణం నష్టం జరిగింది. ఇప్పటికిప్పుడు జరిగిన యుద్ధం కాదు. 2014 లోనే ఉక్రెయిన్‌లోని రష్యా అనుకూల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు పాశ్చాత్య రాజకీయ నేతలు భారి ఎత్తున ప్రజాందోళన చేపట్టినారు. ఆ సందర్భంగా జరిగిన సంఘర్షణలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. దానితో రష్యా అనుకూల ప్రభుత్వం పతనమై, పాశ్చాత్య దేశాలకు వత్తాసు పలికే డమ్మీ ప్రభుత్వం ఏర్పాటు అయింది. రష్యన్ భాషా మాట్లాడే ప్రాంతాలపై దాడులను విస్తృతం చేశారు. అందులో భాగంగానే క్రిమియా రష్యాలో విలీనం కావడానికి దారితీసింది. రక్తసిక్తమైన రష్యా చరిత్రలో, అంతటి మహాసామ్రాజ్యం కుప్పకూలిన ఒక రక్తపుబొట్టు నేలరాలకుండా అధికారం బదలాయింపు జరిగిందంటే అది గోర్బచేవ్ గొప్పదనం. కమ్యూనిజానికి కాలం చెల్లి, సోవియట్ యూనియన్ ఆఖరి సజీవ చిహ్నం కనుమరుగైపోయింది. రష్యా, ఉక్రెయిన్ మధ్య పోరు క్రిమియాతో మొదలైన యుద్ధం క్రిమియాతోనే ముగుస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ బహిరంగంగానే వ్యాఖ్యానించడం గమనార్హం. రష్యాదాడుల్లో ఉక్రెయిన్ ఇప్పటికే కకావికలమైంది. ఇరువైపులా వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా జీవన వ్యయం బాగా పెరిగిందని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో వెల్లడించింది. వందేళ్లలో ఇలాంటి సంక్షోభాన్ని చూడలేదని పేర్కొన్నది. దీన్ని తట్టుకొనే సామర్థ్యం ప్రజలకు లేదని ఆందోళన వ్యక్తంచేసింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచంపై ప్రభావానికి సంబంధించి యూఎన్



విడుదల చేసిన రెండో నివేదిక ఇది. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచం మీద పెద్ద బండఎత్తేసిందని, ప్రజలు నలిగిపోతున్నారని యూఎన్ నివేదికలో పేర్కొన్నది. పెరుగుతున్న ఆహార, చమురు, ఎరువుల ధరలే ఆ రాయి అని తెలిపింది. ఎఫ్ఏఓ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఆహార ద్రవ్యోల్బణం 20,8శాతం ఉన్న విషయాన్ని ప్రస్తావించింది. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరిగాయి. ఫలితంగా రవాణా వ్యయం పెరిగింది. ఎరువుల ధరలు పెరిగాయి. ఆహార ఉత్పత్తి వ్యయం పెరిగింది. జీవన వ్యయం పెరిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ విషవలయంలోకి వెళ్తున్నది అని యూఎన్‌పేర్కొన్నది. ఈయుద్ధ వాతావరణంలో రష్యా ఆర్థికంగా చాలా నష్టపోయింది. ఈ నష్టాన్ని భర్తీ చేసుకోవడానికి రష్యా భారత్‌ను ఆశ్రయించింది. రానున్న రోజుల్లో తమ నుంచి చమురును కొనుగోలు చేసి, ఇక్కడ పెట్టుబడులు పెంచాలని ఇండియాను రష్యా కోరింది. రష్యా 30 శాతం తగ్గింపు రేట్లకు ముడి చమురును మన దేశానికి అమ్ముతోంది. చైనా, భారత్ రెండు దేశాలు రష్యా నుంచి చమురు దిగుమతులను భారీగా పెంచాయని రష్యాసెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. మే నెలలో రష్యా నుంచి చైనా చమురు దిగుమతులు 55 శాతం పెరిగినట్లు సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. జూన్ నెలలో మనదేశ చమురు దిగుమతులు 21 శాతం పెరిగిందని, రష్యా ఇచ్చిన బంపర్ ఆఫర్‌వల్ల కరోనాకు ముందు నాటి స్థాయికి చేరుకుంటోందని ప్రభుత్వం వెల్లడించడం ముదావహం. రష్యాతో భారత్‌కు ఉన్న స్నేహం రీత్యా పుతిన్‌తో మాట్లాడి యుద్ధాన్ని ఆపేలా చూడాలని, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన నాటి నుంచి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ భారత్ జోక్యం చేసుకోవాలని పలుమార్లు విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. అయితే భారత్ మాత్రం ఆ విషయంలో తలదూర్చేందుకు పెద్దగా ఇష్టపడలేదు. ఉక్రెయిన్ అంశంలో భారత్ అనుసరిస్తున్న వైఖరి వల్ల ప్రధాని మోడీని జీ7 సదస్సుకు ఆహ్వానించడం లేదని కొన్ని వార్తలు వచ్చాయి. రష్యా నుంచి చమురు కొనుగోలుతోపాటు యూఎన్ ఓటింగ్‌లో ఇండియా తటస్థంగా ఉన్న కారణంగా జర్మనీ ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకూ ఈ విషయంలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని భారత్, ముమ్ముందు ఇరు దేశాల మధ్య శాంతి స్థాపనకు కీలక పాత్ర పోషించే అవకాశం ఉన్నదని, రష్యా-ఉక్రెయిన్ శాంతిచర్చల ప్రక్రియలో భారత్ మధ్యవర్తిగా వ్యవహరిస్తుందా? వాస్తవానికి సమస్యకు పరిష్కారం చూపించే పెద్దన్న పాత్రను భారత్ పోషించదలుచుకుంటే అంతర్జాతీయ సమస్యల పట్ల న్యాయమైన, హేతుబద్ధమైన దృక్పథంతో అటువంటి ప్రక్రియకు శ్రీకారం చుట్టాల్సి ఉంది. జీ7 దేశాలను కాదని తోక జాడిస్తే భవిష్యత్‌లో రష్యాతో సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందోనన్న ఆలోచనతో భారత్ ఆచీతూచి అడుగులు వేస్తుంది. జాతీయ ప్రయోజనాలపై దృష్టిపెట్టి ఓ పరిష్కారాన్ని అందించగలిగే భారత్ మధ్యవర్తిత్వం వల్ల సుముఖత వ్యక్తం చేయడం, ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు మధ్యవర్తిగా భారత్ వ్యవహరించవచ్చునని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీలావ్‌రోవ్ వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సుదీర్ఘంగా కొనసాగితే దాని కారణంగా సంక్షోభం పెరిగితే, రైతులు, జవాన్లు, నష్టపోవాల్సి వస్తుంది. రష్యా, ఉక్రెయిన్‌లతో చమురు, ఎరువులు, క్షిపణులు, ఆయుధాలు దిగుమతిలో భారతదేశ వాణిజ్యసంబంధాలు చాలాబలంగా ఉన్నాయి. ఇంతటి ఆధునిక స్వేచ్ఛా యుగంలోనూ యుద్ధాలు ప్రపంచాన్ని కలవరపెడుతున్నాయనేది జగద్విదితం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# యూరియా యేతర ఉత్పత్తుల ధరలు పెరగనీయం

## దేశంలో ఎరువులకు కొరత లేదు

### కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మన్‌సుఖ్‌మాండవీయ

**గ్రేటర్ నోయిడా, సెప్టెంబరు 13:** దేశంలో పంటల పోషకాలకు, సస్యరక్షణకు ఎటువంటి కొరత లేదని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మాన్‌సుఖ్‌మాండవీయ మంగళవారం తెలిపారు. యూరియాయేతర ఉత్పత్తుల ధరల పెరుగుదల ఎట్టిపరిస్థితుల్లోనూ ఉండబోదని కేంద్రమంత్రి నొక్కి చెప్పారు. రబీ సీజన్ (అక్టోబరు 2022 నుంచి మార్చి 2023)కు అవసరమైన ఫోస్ఫాటిక్, పోటాసిక్ (పి అండ్ కె) ఎరువులకు సంబంధించిన పంటల పోషకాల ఆధారిత విధానాన్ని (ఎన్‌బిఎస్) త్వరలో ప్రకటించనున్నట్లు కేంద్రమంత్రి మాన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. అంతర్జాతీయ డెయిరీ ఫెడరేషన్ (ఐడిఎఫ్) ప్రపంచ డెయిరీ సదస్సు సందర్భంగా మాండవీయా మీడియాతో మాట్లాడారు. దేశంలో ఎరువులకు కొరత లేదన్నారు. వచ్చే నెల నుంచి మొదలు కానున్న రబీ సీజన్‌లో సాగుకు అవసరమైన ఎరువుల సరఫరాపై అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి మాండవీయ పైవిధంగా సమాధానమిచ్చారు. అలాగే ఎన్‌బిఎస్ పాలసీని కేంద్రప్రభుత్వం ఎప్పుడు ప్రకటిస్తుందన్న ప్రశ్నకు ఎరువులకు సంబంధించి అంతర్జాతీయ ధరలను విశ్లేషించిన తర్వాత ప్రభుత్వం నుంచి త్వరలో ప్రకటన వెలువడుతుందన్నారు. యూరియా యేతర ఎరువులు, డిఎపి ఎరువుల రిటైల్ ధరలను ఎటువంటి పెరుగుదలను కేంద్రం అనుమతించబోదని కేంద్రమంత్రి మాన్‌సుఖ్ మాండవీయ అన్నారు. అధిక ధరల భారాన్ని కేంద్రమే భరిస్తుందన్నారు. అంతకుముందు రైతులకు గత ఆర్థిక సంవత్సరం 1.62 లక్షల కోట్ల సబ్సిడీని కేంద్రం అందించగా ఈ ఆర్థిక సంవత్సరం కర్షకులకు అందజేసే సబ్సిడీ 2.25 నుంచి 2.5 లక్షల కోట్ల మేర ఉండే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ప్రస్తుతం రైతులు ఎక్కువగా నానో ద్రవరూ యూరియాను వినియోగిస్తున్నారని, సంప్రదాయ యూరియాతో పోల్చితే సాగు నేలకు మరింత పుష్టికరంగా ఉంటుందనా కేంద్రమంత్రి అన్నారు. ఈ నానో యూరియాను దేశంలో సహకార రంగంలో అగ్రగామి అయిన ఇఫ్కో విడుదల చేసింది. ఇదిలా ఉండగా



దేశీయంగా రైతులకు సాలీనా అవసరమైన సంప్రదాయ యూరియాతోపాటు నానో లిక్విడ్ యూరియా దేశం లోనే ఉత్పత్తి అవుతుందని, 2025 వరకూ కూడా మనం యూరియాను దిగుమతి చేసుకోవాల్సిన అవసరం రాదని కేంద్ర మంత్రి అన్నారు. ప్రస్తుతం దేశంలో 260 లక్షల టన్నుల సంప్రదాయ యూరియా ఉత్పత్తి జరుగుతున్నదని, దాదాపు 90 లక్షల టన్నుల యూరియా దిగుమతి అవుతున్నది. అలాగే ఎరువులు ఉత్పత్తిదారులు, దిగుమతిదారుల నుంచి సబ్సిడీ ధరలకే యూరియాను, 25 గ్రేడ్ల పిఅండ్‌కె ఎరువులను కేంద్రం రైతులకు అందుబాటులో ఉంచు తుందని కేంద్రమంత్రి మాన్‌సుఖ్ మాండవీయ వివరించారు.



# గుజరాత్‌లో అధికారం విపక్షాలకు కలే!

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**అహ్మదాబాద్, సెప్టెంబరు 13:** గుజరాత్ అసెంబ్లీఎన్నికలు ఇపుడు ఎవరి కలలు సాకారం అవుతాయన్నది పెద్ద ఉత్కంఠగా మారుతోంది. ఇప్పటికే గుజరాత్‌లో మకాం వేసిన ఆప్ అధినేత కేజ్రీవాల్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలమధ్య మాటలయుద్ధం నడుస్తోంది. గుజరాత్‌లో అధికారంలోకి రావాలని కలలుకనేవారికి ఎంతమాత్రం సఫలీకృతులు కాలేరని అమిత్‌షా ఇప్పటికే పరోక్ష వ్యాఖ్యలుచేసారు. ఆప్ బాస్ కేజ్రీవాల్‌కూడా అదికూడా నిజమేనని, ఎవరైతే నల్లధనం వెలికితీసి ప్రతి ఒక్కరికీ 15 లక్షలు ఇస్తామని చెప్పారో అదికూడా ఎంతమాత్రం సాధ్యం కాదని ఎద్దేవాచేసారు. తన లోక్‌సభా నియోజకవర్గం గాంధీనగర్‌లో కొన్ని ప్రాజెక్టులనుప్రారంభిస్తూ విడియోకాల్‌లో మాట్లాడిన అమిత్‌షా బిజెపి గుజరాత్‌లో అధికారంలో కొనసాగడమే కాకుండా భారీ మెజార్టీతో గెలుస్తుందని చెప్పారు. అమిత్‌షా వ్యాఖ్యలపై కేజ్రీవాల్ అహ్మదాబాద్‌లో స్పందిస్తూ ఆయన చెప్పింది నిజమేనని, ఎవరైతే అబద్దాలు వల్లెవేస్తారో, భూటకపు కలలను ప్రచారంచేస్తారో వారిని నమ్మకూడదని చెప్పారు. ఇపుడు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి వ్యతిరేకిస్తున్న ఉచితాలపైనే అందరి ఫోకస్‌పడింది. కేజ్రీవాల్ ఇప్పటికే ఉచిత విద్యుత్ బిల్లులు, ఇతరత్రా పలు హామీలు కుమ్మరించారు. ప్రధాని నరేంద్రమోడీ ఆరాష్ట్రానికి సుమారు 12 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగాపనిచేసారు. కేజ్రీవాల్ అమిత్ వ్యాఖ్యలపై స్పందిస్తూ బిజెపి కలలు కంటున్నదని, అమిత్‌షా ఆయన సొంతపార్టీకే వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని, కల్లబొల్లి కలలు మాటలు చెప్పేవారిని నమ్మవద్దని ఆయనే స్వయంగా చెపుతున్నారన్నారు. ఆపార్టీనుంచి ఎవరు వచ్చినా 15 లక్షలు మీ బ్యాంకు ఖాతాలో జమచేస్తామని చెపుతున్నారని, ఇలాంటి వారిని ఎప్పుడూ నమ్మదవద్దని చెపుతున్నారని, ఇదే నరేంద్రమోడీ 2014 ఎన్నికలకు ముందిచ్చిన హామీ అని కేజ్రీవాల్ చెప్పారు. ఇలాంటి హామీలు అన్నీ బోగస్ అని ప్రసంగానికి మాత్రమే పనికొస్తాయని అన్నారు. అభివృద్ధిపై తలసరి 15 లక్షలు ఖర్చుచేస్తామని చెప్పారని బిజెపి వివరణ ఇచ్చుకుంది. వాస్తవానికి ఆమ్ ఆద్మీపార్టీకి గుజరాత్ అతిపెద్ద సవాల్‌గా నిలుస్తోంది. 2022 డిసెంబరులో జరిగే ఎన్నికలకు ఇప్పటినుంచే కసరత్తులు ముమ్మరం చేసింది. కేవలం ఆరునెలల్లోనే ఎన్నికలకు వస్తోంది. 2017లో కూడా ఒకసారి ప్రయత్నం చేసినా విఫలం అయింది. పంజాబ్ కంటే తక్కువ అంచనాలే వెలు వడ్డాయి. ఆప్ అధినేత కేజ్రీవాల్ రాష్ట్రంలో సుడిగాలిపర్యటనలుచేస్తున్నారు. కొన్ని కెమేరా ఆకర్షక కార్యక్రమాలుకూడా నిర్వహిస్తున్నారు. ఆటోరిక్షా డ్రైవర్ ఇంట్లో భోజనం చేయడం, పోలీసులతన కాన్వాయ్‌ను చెక్‌చేయడంపై భారీ ఎత్తునధుమారంరేపడంలో కృతకృత్యులయ్యారు. అయితేపోలీసులు మాత్రం ఆయన్ను ఆటోలో ప్రయాణించవద్దని, సెక్యూరిటీ సమస్యలున్నాయని హెచ్చరించారు. అయినా కూడా ఆయన తనదైనశైలిలో వెళుతూ ఆమ్ ఆద్మీపార్టీ గుజరాత్‌లో బల పడుతుండటంతో బిజెపికి ఓటమి భయం పట్టుకుందని ఎన్నికల ప్రచారంలో పదేపదే చెపుతుండటంచూస్తే ఇపుడు గుజరాత్ఎన్నికలు ప్రధాని మోడీకి ప్రతిష్టాత్మకం అనేకంటే అమిత్‌షా, కేజ్రీవాల్‌కు ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయని చెప్పవచ్చు.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ ఉధృతి

**జెనీవా, సెప్టెంబరు 13:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి కొనసాగుతోంది. రోజురోజుకూ కొత్తకేసులు పెరుగుతూ వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి పదిలక్షల జనాభాలో 79 వేలమందికి కరోనా సోకుతోంది. అలాగే 836 మంది చనిపోతున్నారు. ప్రపంచ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 61.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.18 లక్షలమంది చనిపోయారు. మరో 41,501 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 59.34 కోట్లకుపైగా నమోదు కాగా మరో 14.47 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సత మతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధి తులు 22.35 కోట్ల కుపైగా నమోదుకాగా వారిలో 19.09 లక్షల మంది చని పోయారు. మరో 9047 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.78 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 38.40 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.53 కోట్లమందికి కరోనాసోకి 15.30 లక్షల మంది చనిపోయారు. మరో 8975 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.94 కోట్ల వరకూ నమోదయితే మరో 42.93 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.73 లక్షలమంది చనిపోయారు. మరో 11,988 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.43 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.38 కోట్ల మందికి కరోనాసోకి 13.27 లక్షల మంది చనిపోయారు. మరో 10,361 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రిక వరీలు 6.20 కోట్లకు పైగా నమోదు కాగా మరో 5.20 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశా ల్లో మొత్తం 1.26 కోట్ల మందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,494 మంది చని పోయారు. రికవరీలు 1.19 కోట్లకు పైగా నమోదు కాగా మరో 4.04 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీప కల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.22 కోట్ల మందికి కరోనాసోకి 20,124 చనిపోయారు.

**61.44 కోట్లకుపెరిగిన కరోనా బాధితులు**

**65.18 లక్షలకు చేరుకున్న మరణాలు**

# బీహార్‌లో బహిరంగంగా మద్యం సరఫరా

## నితీష్ ప్రభుత్వాన్ని నిలదీసిన చిరాగ్ పాశ్వాన్

**బీహార్, సెప్టెంబరు 13:** భారతీయ జనతా పార్టీ (బిజెపి)తో రాజకీయ సంబంధాలు తెంచుకున్నప్పటి నుంచి బీహార్ సిఎం నితీష్ కుమార్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, ఇతర పార్టీల నుంచి ఎడతెగనిదాడి ఎక్కువైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు చిరాగ్ పాశ్వాన్, ప్రశాంత్ కిషోర్, ఆర్‌సిపి సింగ్ వంటి నేతలు నితీష్ కుమార్ ప్రభుత్వాన్ని విమర్శించడంలో ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. బీహార్‌లో నేరాలు పెరిగిపోతున్నాయంటూ లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ ఇటీవలే నితీష్ ప్రభుత్వంపై పెద్దఎత్తున విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా సామాజిక మాధ్యమాల్లో కూడా అతనిపై పలు విమర్శలు చేస్తూ, ట్వీట్లు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే చిరాగ్ పాశ్వాన్ బీహార్‌లో మద్యం పూర్తిగా నిషేధించబడిందంటూ నితీష్ కుమార్ ప్రభుత్వం చేస్తున్న వాదనలను తిప్పికొట్టే ప్రయత్నంలో భాగంగా ఒక విడియోను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ఆ విడియోలో ఒక వ్యక్తి బల్లియా నుంచి దరౌలికి బహిరంగంగా మద్యం సరఫరా చేస్తానంటూ బైక్ నడుపుతూ వెళ్లుతుంటాడు. అయినా సిఎం దృష్టి ప్రధాని కుర్చీపైనే ఉంది. ఆయన దయచేసి ఇక్కడ దృష్టిసారించి ఉంటే ఇదంతా జరిగేది కాదు అని ఆరోపణలు కూడా చేశాడు. ఆ విడియోలో పోలీసులు కూడా ప్రేక్షక పాత్ర వహించినట్లు కనిపిస్తుంది. వాస్తవానికి బీహార్‌లో 2016 నుంచి మద్యాన్ని నిషేధించడమే కాకుండా అతిక్రమించిన వారికి 10యేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే పెద్ద సంఖ్యలో నేరస్తులు జైళ్లల్లో శిక్ష అనుభవించడం ఎక్కువవ్వడం మరోవైపు కేసుల సంఖ్య పెండింగ్‌లో ఉండడం తదితర కారణాల రీత్యా నితీష్ కుమార్ ప్రభుత్వం ఆర్టికల్ 37 ప్రకారం మద్యపాన నిషేధ చట్టాన్ని సవరించింది. మొదటిసారి నేరానికి పాల్పడిఏత మేజిస్ట్రేట్ సమక్షంలో సుమారు రూ.2000నుంచి 5000 వరకు జరిమానా చెల్లిస్తే వదిలేస్తారు. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాలు, ఇతర పక్షాలు పెద్ద ఎత్తున నితీష్ కుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నాయి.



# ఇద్దరు మాజీ మంత్రుల ఇళ్లల్లో డివిఎసి సోదాలు

**చెన్నై,సెప్టెంబరు 13:** తమిళనాడు విజిలెన్స్ అవినీతినిరోధకశాఖడైరెక్టరేట్‌నుంచి వచ్చిన అధికారులు ఎఐఎడిఎంకెకు చెందిన ఇద్దరు మాజీ మంత్రుల నివాసాల్లో సోదాలునిర్వహించారు. సుమారు 40 ప్రాంతాల్లో ఈదాడులుజరిగాయి. మాజీ మంత్రులు సి.విజయభాస్కర్, ఎస్‌పి వేలుమణిల ఇళ్లు, ఇతర ఆవాసాల్లో సోదాలునిర్వహించినట్లు తేలింది. వీరిద్దరిపైనా వేరువేరుగా రెండు అవినీతి కేసులునమోదయ్యాయి. మాజీ ఆరోగ్య మంత్రి సి.విజయ్‌భాస్కర్ ఇల్లుపూర్ నివాసంతోపాటు రాష్ట్రవ్యాప్తంగాను దాడులుజరిగాయి. 2020లో ఒక అత్యావసరసర్టిఫికేట్ జారీకి సంబంధించి లోపాలుచోటుచేసుకున్నాయని, వెల్స్ వైద్యకళాశాల ఆసుపత్రికి ఇచ్చిన ఈ ధృవపత్రం జారీలో అవినీతిచోటుచేసుకుందని, జాతీయ వైద్యకమిషన్ నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని ఆరోపించారు. ఏడుగురుసభ్యులున్న డివిఎసి టీమ్ ఉదయం ఆరున్నరగనుంచే సోదాలుప్రారంభించింది. ఎఫ్ఐఆర్‌ను కూడా రిజిష్టరుచేసారు. అయితే ఆ సమయంలో విజయభాస్కర్ ఇంట్లోలేరు. చెన్నై, సేలమ్, మధురై, థేణి, తిరువల్లూరుల్లో ఈ దాడులుజరిగాయి. గత ఏడాది అక్టోబరులో కూడా ఇదే విధంగా ఏకకాలంలో సోదాలునిర్వహించారు. అలాగే మాజీ మున్సిపల్‌మంత్ర ఇఎస్‌పి వేలుమణి నివాసంలోకూడా దాడులుసోదాలుజరిగాయి. కోయంబత్తూరు ఇతర ప్రాంతాల్లో ఈసోదాలునిర్వహించారు. తన సన్నిహితులకు టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని, వీధిలైట్ల కొనుగోలుకుసంబంధించి ఈ తేడాలు చోటుచేసుకున్నట్లు డివిఎసికి ఫిర్యాదులు అందాయి. మున్సిపల్ మంత్రి నివాసం ఇతరప్రాంతాల్లో దాడులుసోదాలునిర్వహించడం ఇది మూడోసారి. వీధుల్లో ఏర్పాటుచేసే లెడ్‌లైట్లు, గ్రామీణప్రాంతాల్లో ఏర్పాటుకోసం 2015నుంచి 2018లో జారీచేసిన టెండర్లు ఆయన సన్నిహితులకు కట్టబెట్టారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు 500 కోట్లు నష్టం వాటిల్లిందని ఫిర్యాదులు వచ్చాయి. ఎఐఎడిఎంకె ఎమ్మెల్యేలు అమ్మన్ కె అర్జునన్; విపి కందసామి, ఎకెసెల్వరాజ్; పిఆర్‌జి అరుణ్‌కుమార్,ఎస్ దామోదరన్, అమూల్ కందసామి, కెఆర్ జయరామ్ వంటి కీలకనాయకులు ప్రజాప్రతినిధులు వేలుమని నివాసంవద్దకు చేరుకుని మాజీ మంత్రికి తమ మద్దతును తెలిపారు. ఈదాడులు తనిఖీలు అన్నీ కూడా రాజకీయ కుట్రలతో చేస్తున్నవేనని మూడోసారి వేలుమణి ఇంట్లో సోదాలుజరిపారని ఆరోపించారు. డిఎంకెప్రభుత్వం విద్యుత్ బిల్లులనుపెంచడంద్వారా ప్రభుత్వంపై ప్రజలు ఉద్యమించే చర్యలుచేపడుతోందని, డివిఎసి దాడులన్నీ ఇలా ప్రజల ఆందోళనను పక్కదారిపట్టించేందుకేనని అమ్మన్ అర్జునన్ ఆరోపించారు. స్టాలిన్‌ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు, ఎఐఎడిఎంకె కేడర్ మాజీ మంత్రి నివాసం వద్ద పెద్ద ఎత్తున నినాదాలుచేసారు. కోయబత్తూరులోని తొమ్మిదిచోట్లతోపాటు రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో డివిఎసి బృందాలు ఏకకాలంలో సోదాలు, దాడులునిర్వహించాయి.

# అటార్నీ జనరల్‌గా మరోసారి ముకుల్ రోహత్గి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి మరోఆసరి అటార్నీ జనరల్ (ఎజి)గా బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుత ఎజి కెకె వేణుగోపాల్ రిటైర్మెంట్ తర్వాత రోహత్గి ఈ బాధ్యతలను చేపట్టవచ్చు. గతంలో ఎజిగా పనిచేసిన రోహత్గి 2017లో ఈ బాధ్యతల నుంచి తప్పుకోవడంతో 15వ అటార్నీ జనరల్‌గా కెకె వేణుగోపాల్‌ను నాడు ప్రభుత్వం నియమించింది. ఆ తర్వాత ఎజి వేణుగోపాల్ పదవీ కాలాన్ని పొడిగించారు. అది కూడా ఈ యేడాది సెప్టెంబరు 30తో ముగియనుంది. ఆయన ఈ పదవిలో దాదాపు 5 సంవత్సరాలుగా కొనసాగుతున్నారు. 2020లోనే వేణుగోపాల్ మూడేళ్ల పదవీకాలం ముగిసింది. అప్పటికే ఆయన వయస్సు దాదాపు 89యేళ్లు. తన వయస్సును దృష్టిలో పెట్టుకొని విశ్రాంతిని ఇవ్వాలని అప్పట్లో వేణుగోపాల్ కేంద్రాన్ని కోరారు. కానీ, కేంద్రం ఆయన్ను మరో మూడేళ్లపాటు పదవిలో కొనసాగమని అభ్యర్థిచండంతో ఆయన కొనసాగారు. ముకుల్ రోహత్గి పదవీకాలం అక్టోబరు 1 నుంచి మొదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# మూడున్నరేళ్ల బాలికపై స్కూలు బస్సులో అత్యాచారం

**భోపాల్, సెప్టెంబరు 13:** పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళుతున్న స్కూలు బస్సు డ్రైవర్ మూడున్నరేళ్ల నర్సరీ బాలికపై బస్సులోనే అత్యాచారంజరిపిన సంఘటన వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర రాజధాని భోపాల్‌లోనే ఈసంఘటన చోటుచేసుకుంది. పోలీసులు బస్‌డ్రైవర్‌తోపాటు స్కూలుబస్సులో ఉన్న మహిళా అటెండెంట్‌ను కూడా అరెస్టుచేసారు. బాలిక తల్లితండ్రుల కథనం ప్రకారం బస్సులోనే ఆమె ఉన్న సమయంలోనే ఈ సంఘటనకు పాల్పడినట్లు వారు ఫిర్యాదులో వెల్లడించారు. మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా ఈ సంఘటనపై విచారణకు ఆదేశించారు. ఈసంఘటనను మాఫీచేసేందుకు స్కూలు యాజమాన్యం ప్రయత్నించిందని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఆధారాలున్నట్లయితే స్కూలుమేనేజ్‌మెంట్‌పైనా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఆ బాలిక ఒక ఉన్నతస్థాయి ప్రైవేటు స్కూలులో చదువుతోందని, ప్రతిరోజూ బస్సులోనే ఇంటికి వస్తుందని, ఆసమయంలోనే ఈఘోరం జరిగిందని తల్లితండ్రులు వాపోయారు. బాలిక ఇంటికి రాగానే ఆ బాలిక దుస్తులను ఎవరో మార్చినట్లు గుర్తించారు. దీనితో ఆమె తల్లి స్కూలులోని క్లాస్ టీచర్, ప్రిన్సిపాల్‌ను వాకబుచేసింది. వారిద్దరూ కూడా బాలిక దుస్తులు మార్చలేదని చెప్పారు.

ఆ తర్వాత బాలిక తన మర్మావయవంలో నొప్పిగా ఉందని తల్లికి చెప్పింది. బస్సుడ్రైవర్ తనపై ఏదో చేసినట్లు ఆమెచెప్పింది. అంతేకాకుండా తన దుస్తులు కూడా మార్చారని వెల్లడించింది. వెనువెంటనే ఆలశ్యంచేయకుండా పోలీసులకు ఫిర్యాదులు చేసారు. తదు పరి రోజే తల్లి తండ్రులు స్కూలుకు వెళ్లి అధి కారులకు ఫిర్యాదులు చేసారు. బాలిక కూడా డ్రైవర్‌ను గుర్తిం చింది. వెంటనే అప్రమత్తం అయి బస్సు డ్రైవర్, ఆ సమ యంలో బస్సు మహిళా అటెం డెంట్‌ను కూడా అరెస్టు చేసామని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. పోక్సో చట్టం కూడా డ్రైవర్‌పై నమోదు చేసినట్లు తెలిపారు.



# అంబులెన్స్‌లేక బుల్‌డోజర్‌లోనే ఆసుపత్రికి రోగి తరలింపు

**భోపాల్, సెప్టెంబరు 13:** రోడ్డుప్రమాదంలోచనిపోయిన వ్యక్తినిఆసుపత్రికి తరలించేందుకు బుల్‌డోజర్‌ను ఉపయోగించిన వైనం బయటపడింది. బిజెపి పాలిత రాష్ట్రంలో ఆరోగ్యపరంగా పూర్తిస్థాయిలోనిధులు కేటాయింపులుజరుగుతున్నప్పటికీ అవసరసమయాల్లో రోగులను తరలించేందుకు అంబులెన్సులు కూడా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. మధ్యప్రదేశ్‌లోని కంతి ప్రాంతంలో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. అంబులెన్స్‌కోసం అర్ధగంటకుపైగా వేచి చూసామని, రోగికి రక్తం మరింత ఎక్కువ పోతుండటంతో పరిస్థితిపై ఆందోళన వ్యక్తం అయింది. రెండుటూవీలర్లు ఢీకొన్న ప్రమాదంలో గైరితలాయ్‌కి చెందిన మహేష్‌బర్మన్ అనే యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. సకాలంలో అంబులెన్స్ రాకపోవడం వల్ల నిర్మాణరంగంలో పనిచేస్తున్న ఒక బుల్‌డోజర్‌ను తీసుకుని వచ్చి విశ్వకర్మ అనే యువకుడు ఆ బాధితుడిని ఆసుపత్రికి తరలించాడు. తన షాపుబయటనే ఈ ప్రమాదంచోటుచేసుకోవడంతో వెంటనే స్పందించాడు,. ప్రమాదంలో బర్మన్‌కాలికి తీవ్ర గాయం అయింది. ప్రాథమిక చికిత్స అనంతరం ఆతడిని జిల్లా ఆసుపత్రికి పంపించారు. మధ్యప్రదేశ్‌లో ఇలాంటి సంఘటనలు పదేపదే చోటుచేసుకుంటున్నాయి. లాగుడు బండ్లపైనా, సైకిళ్లపైనా, మరికొందరిని భుజాలపైనా ఆసుపత్రులకు తీసుకెళ్లేసంఘటనలు రాష్ట్రంలో నిత్యం దర్శనమిస్తున్నాయి. లాగుడు బండిపై గర్భిణీ అయిన తన భార్యను ఆసుపత్రికి తరలిస్తున్న వైనంపై రాష్ట్రప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రభుత్వ అంబులెన్స్‌సేవలకు 108 డయల్‌చేయమని చెప్పారని, తన భార్యకు నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ రెండుగంటలయినా రాకపోవడంతో లాగుడుబండిపై తీసుకెళ్లానని చెప్పాడు. ఆరోగ్యకేంద్రానికి వెళితే అక్కడ నర్సు, వైద్యుడు ఇద్దరూ లేరన్నారు. ఆ తర్వాత తనభార్యను ప్రభుత్వ అంబులెన్స్‌లో హట్టాకు తరలించామని, అక్కడకూడా సరైన వసతులు లేకపోవడంతో దామోహ్‌జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లానని చెప్పాడు. ముఖ్యమంత్రి స్వయంగా ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ 2052 అంబులెన్స్‌లున్నాయని ప్రకటించారు. అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు వాహనాలు 75 నుంచి 167కి పెంచామని, బేసిక్ సపోర్టు వాహనాలు అలేదా అంబులెన్స్‌లను 531నుంచి 835కి పెంచామని కూడా చెప్పారు. అయితే సకాలంలో అంబులెన్సులు ఇప్పటికీ అందడంలేదు. డయల్108 అంబులెన్స్ సర్వీస్‌కోసమే ప్రభుత్వం 220 కోటులన ఏటా ఖర్చుచేస్తోందని, అయినా కూడా రోజుకు ప్రతిజిల్లాలో కనీసం 53 కేసులను కూడా చూడలేకపోతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాలీనా ప్రైవేటు అంబులెన్స్‌లకోసమే రోగులు సుమారు పదిలక్షలు ఖర్చుచేయాల్సి వస్తోందని వాజ్‌పేయి సుపరిపాలన సంస్థ సర్వేలో తేలింది.

# నా శాఖలో దొంగలున్నారు, వారికి నేనే సర్దార్

## *బీహార్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు*

**పాట్నా, సెప్టెంబరు 13:** బీహార్ మంత్రి, ఆర్జేడీ నేత సుధాకర్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. తన శాఖలో ఎంతో మంది దొంగలున్నారని, వారికి తానే సర్దార్ అంటూ ఆయన మాట్లాడిన తీరు ఆ రాష్ట్ర సంకీర్ణ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేసింది. అక్కడితో ఆగకుండా తనపైన కూడా సర్దార్లు ఉన్నారంటూ జెడియు, ఆర్జెడి అగ్రనేతలను వివాదంలోకి లాగారు. నా వ్యవసాయ శాఖలో చోరీకి పాల్పడని విభాగం ఒక్కటీ లేదు. ఆ శాఖ నా నేతృత్వంలోనే నడుస్తోంది.

కాబట్టి వారందరికి నేను సర్దార్‌ను. నాపైన ఎంతో మంది సర్దార్లున్నారు. ప్రభుత్వం మారింది. పనిచేసే తీరు మాత్రం అదే. అంతా గతంలో వలె ఉంది అంటూ నితీష్‌కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఉద్దేశించి విమర్శనాత్మకంగా స్పందించారు. బీహార్ విత్తన సంఘంలో జరుగుతోన్న అవినీతిని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.


# ఒక్కరోజులో కరోనా కేసులు 4355, మృతులు 6

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,45,02,363

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 4355కేసులు నమోదయ్యాయి.6 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,02,363కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,30,417మంది కోలుకోగా 43,761మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,185కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,11,246కి చేరగా,79,57,095మంది వరకు కోలుకున్నారు.1,48,289మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,72,995కి చేరింది.అందులో 66,90,884మంది కోలుకున్నారు.70,915మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,58,874కి చేరింది.అందులో 40,14,665మంది కోలుకున్నారు.40,264మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,74,093కి చేరింది.అందులో 35,31,216మంది కోలుకున్నారు.38,038మంది మరణించారు.

# బెంగాల్‌లో బిజెపి నబానా చలో మార్చ్‌ను అడ్డుకున్న పోలీసులు

**కోల్‌కతా, సెప్టెంబరు 13:** పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందంటూ ప్రతిపక్ష బిజెపి చేపట్టిన నబానా చలో మార్చ్ ఉద్రిక్తంగా మారింది. సచివాలయాన్ని ముట్టడించేందుకు బిజెపి నేతలు, కార్యకర్తలు చేపట్టిన మెగా ర్యాలీని బెంగాల్ పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకొంటున్నారు. దీంతో



పోలీసులు, కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి సహా పలువురు బిజెపి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టిఎంసి పాలనలో అవినీతి జరుగుతోందని ఆరోపిస్తూ బిజెపి నేడు మెగా నబానా చలో ర్యాలీకి పిలుపునిచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది బిజెపి కార్యకర్తలు రైళ్లు, బస్సుల్లో రాజధాని కోల్‌కతాకు బయల్దేరారు. అయితే రాష్ట్రంలో గతంలో జరిగిన ఆందోళనలను దృష్టిలో పెట్టుకుని ఈ ర్యాలీకి పోలీసులు అనుమతివ్వలేదు. అయినప్పటికీ బిజెపి ర్యాలీపై ముందుకెళ్లడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఇతర జిల్లాల నుంచి కార్యకర్తలు కోల్‌కతాకు రాకుండా రైల్వే స్టేషన్లు, బస్సు స్టేషన్ల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. సెక్రటేరియట్ వద్ద భారీ బందోబస్తు ఉంది. హావుడా వంటి ప్రాంతాల్లో జల ఫిరంగులను ఏర్పాటు చేశారు. ఈ

## ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఉత్తరకొరియా నియంత కిమ్‌లా వ్యవహరిస్తున్నారు : సువేందు అధికారి

క్రమంలోనే పలు చోట్ల పోలీసులు, బిజెపి కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. దీంతో పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా పలువురు నేతలను అరెస్టు చేశారు. కోల్‌కతా ర్యాలీలో పాల్గొనేందుకు వెళుతోన్న ప్రతిపక్ష నేత సువేందు అధికారి, మరో నేత లాకెట్ ఛటర్జీని మార్గమధ్యంలో అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అడ్డుకున్నప్పటికీ కొందరు ఆందోళనకారులు సచివాలంయ దిశగా మార్చ్ చేపట్టారు. దీంతో పోలీసులు జల ఫిరంగులు, భాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ సందర్భంగా దీదీ ప్రభుత్వంపై సువేందు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ప్రజల మద్దతు లేదని, అయినప్పటికీ ఆమె ఉత్తరకొరియా నియంత కిమ్‌లా పాలన చేస్తున్నారని విరుచుకుపడ్డారు.

కేంద్రం ఎఫ్ఆర్బిఎం పరిమితిలో కోత విధిస్తే..

# రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తారు?

అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసిన భట్టి

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బిఎంలో కోత విధించిన కారణంగా తెలంగాణకు ఆదాయం భారీగా తగ్గిందని ఆరోపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరి సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తుందో చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క ప్రభుత్వాన్ని నిలదీశారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం కూడబలుక్కుని రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. మంగళవారం అసెంబ్లీలో తెలంగాణకు ఎఫ్ఆర్బిఎం పరిమితిలో కోత విధింపుపై జరిగిన చర్చ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బిఎం పరిమితిని దాటి అప్పులు చేస్తున్న కారణంగానే కేంద్రం నుంచి రావాల్సిన నిధులతో కోత విధిస్తున్నదనే మాట వాస్తవమా ? కాదా? అని ప్రశ్నించారు. కేంద్రం రూ.15 వేల కోట్ల మేర కోత విధించిందని మంత్రి హరీష్ రావు చెబుతున్నారనీ, మరి అలాంటప్పుడు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం విధించిన ఎఫ్ఆర్బిఎం పరిమితి 3 శాతం దాటిందా ? లేక 4.5 శాతం దాటినందుకు కోత విధించిందా ? అనే విషయం ప్రజలకు చెప్పాలన్నారు. అలాగే, ఎప్ఆర్బిఎం పరిమితి దాటడంతో కేంద్రం విధించిన కోత కారణంగా ఏ రంగంపై అధిక ప్రభావం పడుతుందో చెప్పాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ అంచనాలలో దాదాపు 40 శాతం ఆదాయం ఎక్కువగా చూపించిందనీ, బడ్జెట్లో ఎక్కువ శాతం ఉద్యోగుల వేతనాలు, ఇతర నిర్వహణ ఖర్చులకే సరిపోతాయనీ, అలాంటప్పుడు ఆదాయపు లోటును ఎలా భర్తీ చేస్తారని ప్రశ్నించారు.

# గోదావరి వరద బాధితులకు పరిహారం అందలేదు



- పోడు భూముల సమస్యలు అలాగే ఉన్నాయి
- సభను మూడు రోజులకే పరిమితం చేశారు: సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** ఆరు నెలల తర్వాత సమావేశాలు జరుగుతున్నాయని కనీసం 20రోజులు కేవలం 3రోజులకే పరిమి తం చేశారని సిఎల్పీ నేత మల్లు బట్టివిక్రమార్క అన్నారు. ఈ మేరకు మంగళ వారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. గోదావరి వరదల్లో నష్టపోయిన వారికి ఇంకా పరి హారం అంద లేదని పోడు భూ ములకు సం బంధించి సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. అలాగే తొలగించిన 250 మంది హోంగార్డులను విధుల్లోకి తీసుకోవాలని 317 జీవో కార ణంగా ఉద్యోగ ఉపాధ్యాయులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అవి పరిష్కరించాలన్నారు. అలాగే ఫిషరీస్ డిపార్ట్మెంట్లో సమస్యలు చాలా ఉన్నాయని విఆర్ఏల సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వలేదు. పోడు భూములతోపాటు ధరణి సమస్యలు కూడా పరిష్కరించాలి.

ఎమ్మెల్సీ జీవన్రెడ్డి.. మాట్లాడుతూ శాసన సభ సమావేశాల్లో జీరో అవర్లేదు. విఆర్ఏల హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయింది. ముఖ్యమంత్రి దృష్టిలో విఆర్వో వ్యవస్థ ఉందా అని అనుమానం కలుగుతుంది. విఆర్వోలను ఇతర శాఖలకు బదలీ చేయడం అన్యాయం. నామమాత్రంగా సమావేశాలు నిర్వహించడ కాదు శాసన సభ సమావేశాలను పొడిగించాలి అన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్బాబు .. మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ముఖ్యమంత్రి ఎందుకు పారిపోతున్నారో చెప్పాలన్నారు. . ప్రతి రోజు వివిధ రంగాల వారు వారి సమ్యల పరిష్కారానికి అసెంబ్లీ ముట్టడి నిర్వహిస్తున్నారని ప్రభుత్వం జవాబు దారితనంగా ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజాసమస్యలు పక్కదారి పట్టిస్తున్నారన్నారు.

ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ ప్రతి సందర్భంలో ఎన్నిరోజులైన శాసనసభ సమావేశం నిర్వహిస్తామని చెప్పిన సిఎం కెసిఆర్ కొన్ని రోజులకే పరిమితం చేయడం సమంజసం కాదన్నారు. గోదావరి పరివాహన ప్రాంతాల్లో వరదల వల్ల నష్టపోయిన వారికి ఇంకా పరిహారం అందలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నారు. సమస్యలు ప్రస్తావిస్తే ప్రతిదాన్ని దాటవేసే ధోరణిలో ప్రభుత్వం ఉందని దుయ్యబట్టారు. ఇస్తున్న హామీలకు చేస్తున్న విధానాలకు పొంతనలేదన్నారు. సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ దేవాలయం లాంటిదని దానిలో చర్చించే అవకాశం ఇవ్వాలన్నారు.

## అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగాయి

మంత్రి వేముల ప్రశాంత్రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 13:** శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు సజావుగా,ప్రశాంతంగా ముగిశాయని రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్రెడ్డి అన్నారు. మూడు పని దినాల్లో అసెంబ్లీ సమావేశాలు 11 గంటల పాటు శాసనమండలి సమావేశాలు 11 గంటల 42 నిమిషాల పాటు సాగాయన్నారు. రెండు తీర్మానాలు, ఎనిమిది బిల్లులు సమావేశాల్లో సభ ఆమోదం పొందాయని, మూడు ముఖ్యమైన అంశాలపై స్వల్ప వ్యవధి చర్చలు జరిపామని తెలిపారు. పేదలు,రైతులపై భారం మోపేలా కేంద్ర ప్రభుత్వం తేబోతున్న విద్యుత్ చట్ట సవరణ బల్లును ఉపసంహరించుకోవాలని ఏకగ్రీవ తీర్మానం సభ ఆమోదించిందని వివరించారు. కొత్త పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించడం ఆ మహనీయుడి పట్ల మా ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని చాటుతోందని వెల్లడించారు. బహుశా ఏ శాసనసభ ఇలాంటి తీర్మానాన్ని ఆమోదించి ఉండకపోవచ్చు అన్నారు. విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలను సిఎం కెసిఆర్ సభలో అందరికి అర్ధమయ్యేలా వివరించామన్నారు.ఎఫ్ఆర్బిఎం చట్టాన్ని ఇష్టానుసారంగా అమలు చేస్తున్న తీరును,ఏపీ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన హామీల అమలులో కేంద్రం వైఫల్యంపై సభలో మంచి అర్ధవంతమైన చర్చ జరిగిందన్నారు. కేంద్రం అవలంభిస్తున్న కక్ష పూరిత విధానాలను ఆర్థిక మంత్రి విపులంగా వివరించారన్నారు. సభా సంప్రదాయాలు ఎవరూ అగౌరవ పరిచినా స్పీకర్ను కించపరిచినా ఊరుకునేది లేదన్నారు. ముందే సభ నుంచి సస్పెండ్ కావాలని వేసుకున్న ప్రణాళికతోనే ఆ సభ్యుడు సభకు వచ్చారని వారి వ్యవహారశైలితో అర్థమైందన్నారు. నిబంధనల మేరకు స్పీకర్ చర్యలు తీసుకున్నారు తప్ప రాజకీయ దురుద్దేశాలు లేవని మంత్రి స్పష్టం చేశారు.వర్షాకాల సమావేశాలు సజావుగా సాగడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.



## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద సాహిత్యం

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** యువతకు ఆదర్శం స్వామి వివేకానంద సాహిత్యమని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. మంగళవారం దోమలగూడలోని రామకృష్ణమఠంలో స్వామివివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ 23వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలకు, సమస్యలకు భయపడకూడదని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలనే విషయం వివేకానంద జీవితం నుంచి నేర్చుకోవాలని సూచించారు. స్వామి వివేకానంద సాహిత్యం చదివితే ఆత్మహత్యలే ఉండవని అన్నారు. ఆధ్యాత్మికత, సిద్ధాంతాలు, విలువలు, సౌమ్యత, ప్రేమలకు నిలయమైన భారత్ను స్వామి వివేకానంద ప్రపంచానికి పరిచయం చేశారని గుర్తు చేశారు. స్వామి వివేకానంద కోరుకున్నట్లు భారత్ విశ్వగురువు కాబోతోందని, ఆ దిశగా అడుగులు పడుతున్నాయని అన్నారు. వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతి ఆదివారం యువత కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు. లోక్సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ సత్యం ఒక్కటే అని, దానిని చేరుకోవటానికి మార్గాలు అనేకం ఉన్నాయని స్వామి వివేకానంద చాటిచెప్పారని అన్నారు. భారతీయులంతా ఒక్కటే అనే జాతీయతకు స్వామివివేకానంద పునాదులు వేశారని గుర్తు చేశారు. రామకృష్ణమఠం హైదరాబాద్ అధ్యక్షుడు స్వామి బోధమయానంద మాట్లాడుతూ వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ద్వారా గడిచిన 23 యేళ్లలో 20 లక్షల మందికిపైగా శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దామని తెలిపారు. దేశభక్తి, సమాజిక సేవను ఆచరణాత్మకంగా చూపుతున్న హైదరాబాద్ రామకృష్ణమఠం కార్యక్రమాలలో వలంటీర్లుగా పాల్గొనాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఫ్యాకల్టీతోపాటు వేలాది మంది యువత పాల్గొన్నారు.



**వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రసంగిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్**

## హైదరాబాద్లో యుఎస్ కాన్సులేట్ జనరల్గా జెన్నిఫర్ లార్సన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 13:** హైదరాబాద్ నగరంలోని అమెరికా కాన్సులేట్ జనరల్ ఆఫీసుకు కొత్త కౌన్సుల్ జనరల్గా జెన్నిఫర్ లార్సన్ నియమితులయ్యారు. గతంలో ఆమె ముంబాయిలోని యుఎస్ కాన్సులేట్ జనరల్లో డిప్యూటీ ప్రిన్సిపల్ ఆఫీసర్గా చేశారు. ఇండియాకు తాత్కాలిక డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీగా కూడా చేశారు. హైదరాబాద్కు రావడం అత్యంత సంతోషకరంగా ఉన్నట్లు జెన్నిఫర్ తెలిపారు. అమెరికా,ఇండియా మధ్య బంధాన్ని పెంచే దిశగా తాను ముంబై, వాషింగ్టన్ నుంచి పనిచేసినట్లు ఆమె చెప్పారు. తెలంగాణ, ఏపీ, ఒడిశాలో తమ భాగస్వామ్యాన్ని విస్మరించే దిశగా కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. సంయుక్త సైనిక విన్యాసాలు,వ్యాపారాలు,సంస్కృతిక సంబంధాలు,ఉన్నత విద్య లాంటి అంశాల్లో అమెరికా, హైదరాబాద్ మధ్య బంధం బలోపేతం అవుతున్నట్లు తెలిపారు. జెన్నిఫర్ దౌత్య సంబంధాల్లో 19 ఏళ్ల అనుభవం ఉంది. వాషింగ్టన్లో ఇండియా తరఫున తాత్కాలిక డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీగా ఆమె విధులు నిర్వర్తించారు. అక్కడ ఆమె దక్షిణాసియా సంబందాల మెరుగు కోసం పనిచేశారు. ఇటీవల హైదరాబాద్లో జరిగిన ఇండో పసిఫిక్ రీజినల్ కోఆపరేషన్ ఇన్ ఏ పోస్ట్ కోవిడ్ 19 వరల్డ్ ఆర్డర్ అంతర్జాతీయ సమావేశంలోనూ లార్సన్ ప్రసంగించారు. 2016 నుంచి 2020 వరకు ముంబయిలోని యుఎస్ కాన్సులేట్లో డిప్యూటీ ప్రిన్సిపల్ ఆఫీసర్గా బాధ్యతలు నిర్వహించారు, వాషింగ్టన్ డీసీలోని ఈస్టన్ ఆఫైర్స్లో అధికార ప్రతినిధిగా చేశారు. లిబియా, పాకిస్తాన్, ఫ్రాన్స్, సూడాన్, జెరుసలాం, లెబనాన్ దేశాల్లోనూ ఆమె వివిధ హోదాల్లో పనిచేశారు.

## 3 రోజులు జరిగిన శాసనమండలి సమావేశాలు

**8 బిల్లులకు ఆమోదం.. రెండు తీర్మానాలు చేసిన మండలి**

**గం.11.42 ని. కొనసాగిన సమావేశాలు**

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** శాసన మండలి సమావేశాలు మూడు రోజులపాటు జరిగాయి. శాసనమండలి సమావేశాల్లో 8 బిల్లులను ఆమోదించినట్టు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి తెలిపారు. 3 రోజులపాటు కొనసాగిన సమావేశాలు.. 11 గంటల 42 నిమిషాలపాటు సాగాయన్నారు. సమావేశాల్లో 8 బిల్లులను ఆమోదించగా.. 2 తీర్మానాలు చేసినట్టు చెప్పారు. నాలుగు అంశాలపై స్వల్ప కాలక చర్చ చేపట్టినట్టు తెలిపారు.

వివిధ అంశాలపై శాసనమండలిలో 50 మంది మాట్లాడినట్టు చెప్పారు. శాసనమండలి సమావేశాలు మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం 7 గంటలకు ముగిశాయి. మంగళవారం సాయంత్రం ఎఫ్ఆర్బీఎంపై జరిగిన స్వల్ప కాలిక చర్చకు ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్ రావు సమధానం ముగిసిన అనంతర శాసన మండలి 3వ సెషన్ సమావేశాల వివరాలను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి ప్రకటించారు. మూడు రోజుల పాటు సాగిన సమావేశాలను మంగళవారం సాయంత్రం నిరవధిక వాయిదా వేస్తున్నట్టు ఛైర్మన్ ప్రకటించారు.

## తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ శిక్షణకు అభ్యర్థుల దరఖాస్తులకు ఆహ్వానం

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ గ్రూప్-3, గ్రూప్-4, డిఎస్సి, గురుకులం ఉపాధ్యాయుల ఫిజికల్ కోచింగ్ ప్రోగ్రాంల కోసం ఆన్లైన్ ద్వారా అర్హత కలిగిన బ్రాహ్మణ అభ్యర్థుల నుండి తేదీ 15-09-2022 నుండి 24-09-2022 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది.గ్రూప్-3, గ్రూప్-4 కోచింగ్కు ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో 60శాతం మార్కులు సాధించి ఉండాలి. డిఎస్సి, గురుకులం ఉపాధ్యాయుల కోచింగ్ ప్రోగ్రాం కోసం అదనంగా బిఇడిలో 60శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షిక ఆదాయం 5లక్షల రూపాయల లోపు ఉండాలి.ఈ కోచింగ్ ప్రోగ్రాం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 50 బి.సి స్టడీ సెంటర్ల ద్వారా ఉచితంగా పొందడానికి ఆసక్తిగల అర్హులైన బ్రాహ్మణ అభ్యర్థులు మాత్రమే తమ దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలి. అభ్యర్థులు తమ దరఖాస్తులను వెబ్సైట్ : బ్రాహ్మిన్పరిషత్.తెలంగాణ.జీఓవి.ఇన్ ద్వారా తేదీ : 24-09-2022 లోపల సమర్పించాలి. మరింత సమాచారం కోసం ఫోన్ నంబరు 040-24754811లో సంప్రదరించవచ్చును.

## వైఎస్ షర్మిలపై మంత్రులు, ఎమ్మెల్యేల ఫిర్యాదు

సీరియస్గా పరిగణిస్తా, ప్రివిలేజ్ కమిటీకి సిఫార్సు చేస్తా: స్పీకర్ పోచారం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 13:** రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్న వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్రెడ్డికి మంత్రులు, టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. షర్మిల పాదయాత్ర చేస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చట్టసభల ప్రతినిధులు అనే స్పృహ లేకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసే విధంగా షర్మిల అవమానిస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రజలు ఎంచుకున్న ప్రజాప్రతినిధుల హక్కులకు,గౌరవానికి భంగం కలిగించినందుకు,నిరాధార, జుగుప్సాకర ఆరోపణలు చేసినందుకు షర్మిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పర్యటనలో శాసనసభ్యులపై వైఎస్ షర్మిల శాసనసభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని వారు స్పీకర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు కానీ,ఎవరైనా ప్రజాప్రతినిధులు కానీ అసభ్య పదజాలంతో దూషించిన,అగౌరవ పర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రులు నిరంజన్రెడ్డి, శ్రీనివాస్గౌడ్, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్రెడ్డి, కాలే యాదయ్య,సి.లక్ష్మారెడ్డి స్పీకర్ను వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం సాయంత్రం అసెంబ్లీ భవనంలోని స్పీకర్ ఛాంబర్లో స్పీకర్ను వారు కలిశారు. శాసనసభ్యుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత స్పీకర్గా నాపై ఉన్నది కాబట్టి అ విషయాన్ని అన్ని కోణాల్లో విచారణ చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటానని శాసనసభ్యులకు స్పీకర్ హామీ ఇచ్చారు. ఈ ఫిర్యాదును సీరియస్గా పరిగణిస్తానని,ప్రివిలేజ్ కమిటీకి సిఫారసు చేస్తానని స్పీకర్ స్పష్టం చేశారు.

## జెఇఇ అడ్వాన్స్డ్-2022లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్తో

# నారాయణ ఆల్టైమ్ రికార్డు



శిశిర్ | లక్ష్మీసాయిలోహిత్రెడ్డి | సాయిసిద్ధార్థ్ | ధీరజ్ కె | జ్ఞానమహేశ్ | దివ్యాన్ష మాలు | నందన్మంజునాథ్

**ఫస్ట్ ర్యాంక్ను సొంతం చేసుకున్న విద్యార్థి శిశిర్**

**టాప్-10లో 1, 2, 4, 8, 10 ర్యాంకులు సొంతం**

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఇఇ)-2022 అడ్వాన్స్డ్ ఫలితాల్లో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఓపెన్ కేటగిరీలో దేశంలోనే మరి ఏ ఇతర విద్యాసంస్థకు సాధ్యంకాని రీతిలో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ను నారాయణ విద్యార్థి శిశిర్ కైవసం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఆలిం డియా ఫస్ట్ ర్యాంక్ లాంటి అరుదైన రికార్డును నారాయణ రెండోసారి సాధించటం ఎంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. అదే విధంగా ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1, 2, 4, 8, 10, 11, 12 వంటి టాప్-12 ర్యాంకుల్లో రికార్డు స్థాయిలో 7 టాప్ ర్యాంకులతో 60 శాతం ర్యాంకులు సాధించినట్టు చెప్పారు. అలాగే 100లోపు 17, 26, 33, 40, 43, 44, 58, 59, 61, 74, 77, 79, 81, 82, 86 వంటి ర్యాంకులతో మొత్తం 22 ర్యాంకులు సాధించి తమ ఏకఛత్రాదిపత్యాన్ని మరోసారి కొనసాగించామన్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు 10లోపు 19 ర్యాంకులు, 100లోపు 81 ర్యాంకులను కైవం చేసుకుని ఐఐటీ ఆశయాలను సాకారం చేయడంలో వేరెవ్వరూ నారాయణకు సాటిలేరని, సాటి రారని ఆలిండియా ఓపెన్ కేటగిరీలో శిశిర్ మొదటి ర్యాంక్ను, లక్ష్మిసాయి లోహిత్ రెడ్డి 2వ ర్యాంక్ను, సాయి సిద్దార్థ 4వ ర్యాంక్ను, ధీరజ్ కే 8వ ర్యాంక్ను, జ్ఞానమహేష్ 10వ ర్యాంక్ కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా 165000 మంది విద్యార్థులు పోటీపడిన ఈ పరీక్షా ఫలితాల్లో అత్యధిక సంఖ్యలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో నిర్వహించబడే జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్ష విధానం ఆన్లైన్ ప్రక్రియలో నిర్వహించినప్పటికీ, నారాయణ వినూత్నంగా రూ పొందించిన ప్రణాళిక, వారాం తపు టాపిక్ వైజ్, క్యుములేటీవ్, సెమీగ్రాండ్ మోడల్ మరియు గ్రాండ్ మోడల్ ఆన్లైన్ మాక్ పరీక్షలు, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్లు, ఆన్లైన్ పరీక్షలకు అనుగుణంగా రూపొందించిన స్టడీ మెటీరియల్ వలనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభాపాటవాలను ప్రదర్శించగలిగారని చెప్పారు.

మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా మైక్రోషెడ్యూల్స్, వీక్లీ టెస్టల నిర్వహణలో నిరంతరం మార్పులు చేసుకుంటూ ఇంతటి ఘన విజయానికి కారణమని తెలిపారు. ఈ అద్భుత ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి విద్యా సంస్థల డైరక్టర్ పి సింధూర నారాయణ మరియు శరణి నారాయణ అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణకు కేంద్రం నిధులు ఇస్తోంది

ప్రాధాన్యతలవారీగా ఖర్చు చేయడం లేదు

బిజెపి ఎమ్మెల్యే రఘునందన్రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణకు కేంద్రం నిధులు ఇవ్వడం లేదనే రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్రావు ఆరోపించారు. శాసనసభలో మంగళవారం ఎఫ్ఆర్ఎబిపై జరిగిన స్వల్పకాలిక చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన నిధులను గూర్చి ప్రస్తావించకపోవడం సరికాదన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాల్లో యంత్రాల కోసం 35 శాతం సబ్సిడీ ఇచ్చి పరిశ్రమల స్థాపనకు కేంద్రం తోడ్పాటు నిచ్చిందని వివరించారు. ఇందుకు గాను 2,250 కోట్ల రూపాయలను తెలంగాణకు విడుదల చేసిందని తెలిపారు. అలాగే ఆహార సబ్సిడీ కింద 26,765 కోట్ల రూపాయలను , జిఎస్ పరిహారం కింద 2,379 కోట్ల రూపాయలు రాష్ట్రానికి విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ విధంగా లక్షల కోట్ల రూపాయలు తెలంగాణకు ఇస్తే, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదనడంలో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. పన్నుల వాటా కింద తెలంగాణకు 42 శాతం ఇస్తోందని పేర్కొన్నారు. అప్పులు చేయడాన్ని తప్పు పట్టడం లేదని, అయితే తెచ్చిన వాటిని ప్రాధాన్యత వారీగా ఆస్తులు, సంపదను పెంచేందుకు ఖర్చు చేయాలన్నారు. కానీ తెలంగాణలో అలా జరగడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అప్పుల భారం రాష్ట్ర ప్రజలపై వేస్తున్నారని ఆరోపించారు. మిగులు బడ్జెట్ రాష్ట్రంలో పుట్టబోయే బిడ్డ మీద కూడా ఎందుకు భారం వేయాల్సి వస్తుందని నిలదీశారు. ప్రాజెక్టుల పేరుతో కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని గుర్తించి 3 నుండి 4.5 శాతానికి ఎఫ్ఆర్బిఎంను పెంచిందని వెల్లడించారు. అన్ని రాష్ట్రాలూ అభివృద్ధి చెందుతేనే దేశం సమగ్రంగా అభివృద్ధి సాధిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోరుకున్నారన్నారు.

దేశంలోని 28 రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో ఉన్నారని తెలిపారు. బలహీనంగా రాష్ట్రాలు ఉండవద్దని నీతి ఆయోగ్ సమావేశంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో మోదీ అన్నారని గుర్తు చేశారు. సబ్ కా వికాస్, సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్ నినాదంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. భారత దేశం ప్రధాన మంత్రి మోదీ నేతృత్వంలో ఎంతో అభివృద్ధి సాధించిందని చెప్పారు. మోడీ పాలనలో ప్రపంచ ఆర్థిక దేశాల్లో మన దేశం 5వ ఆర్థిక దేశంగా ఎదిగిందని తెలిపారు. తాము సర్వమత సౌభ్రాతుత్వం కోసం పని చేస్తున్నామని స్పష్టం చేశారు. మత విద్వేషాలు, మత ఘర్షణలు జరుపుతున్నది ఎవరో తెలంగాణలోని భైంసాలో అవి ఎందుకు జరిగాయో ఒక్కసారి ఆలోచించుకోవాలని సూచించారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుండి ఇప్పటి వరకూ దేశంలో ఎక్కడా కూడా మత ఘర్షణలు జరగలేదని తేల్చి చెప్పారు.



# గురుకులాల్లో సన్నబియ్యంతో భోజనం



**ముఖ్యమంత్రి ఆదేశాలతో గైడెన్స్ కేంద్రాలుగా స్టడీ సర్కిళ్లు**

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గురుకుల విద్యార్థులకు సన్న బియ్యంతో తిన్నంత భోజనం పెడుతోంది. ఉచితంగా యూనిఫాం, పుస్తకాల వంటి సౌకర్యాలను అందిస్తోందని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్య ద్వారానే బిసిలలో నిజమైన అభివృద్ధి సాధ్యపడుంది. ఇందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు గురుకులాలకు పెద్ద పీట వేశారని అందులో పేర్కొన్నారు. బిసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని బిసి గురుకుల విద్యాలయాల సంస్థ ఏర్పాటు చేశారు. రాష్ట్రం ఏర్పడక ముందు 19 గురుకుల పాఠశాలలు ఉండగా అవి ఇప్పుడు 310కి చేరాయని, వీటిలో 142 జూనియర్ కళాశాలలు, 152 హైస్కూళ్లు, 16 డిగ్రీ కళాశాలలు ఉన్నాయని చెప్పారు. 2023-24 నుండి 119 బిసి గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్గ్రేడ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటైన గురుకులాల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యుతక్ష ఉన్నత చదువుల్లో విద్యార్థులు మెరుగైన ప్రతిభను కనపరుస్తున్నారని చెప్పారు.

1,65,410 మంది విద్యార్థులు అభ్యసిస్తుండగా, ఇప్పటి వరకూ 2,979 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని వెల్లడించారు. ప్రభుత్వం ఇటీవల నూతనంగా జిల్లాకు ఒక కాలేజీని ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభిస్తోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ విద్యా సంస్థలకు ధీటుగా గురుకలాల్లో విద్యను అందిస్తున్నాయని చెప్పారు. ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధనతో పాటు, కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్ ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు వెల్లడించారు. గురు కులాల్లో చదివే ప్రతీ విద్యార్థి పైనా ఏటా 1.25 లక్షల రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. బిసి గురుకులాలకు సంబంధించి ఈ ఏడాది ఎస్ఎస్సిలో 97.53 శాతం, ఇంటర్లో 93.84 శాతం ఉత్తీర్ణత సాధిం చాయని తెలిపారు. తెలంగాన రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు దేశ, విదేశాల్లో ప్రామాణిక విద్య సంస్థల్లో సీట్లు సాధించి తెలంగాణకు గుర్తింపు తెస్తున్నారని చెప్పారు. ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ప్రవేశాలు సాధిస్తున్నారని వివరించారు. వీటితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 420 ప్రీ మెట్రిక్, 280 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయని, వీటిలో 46,457 మందికి వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్రంలోని స్టడీ సర్కిళ్లను గైడెన్స్ కేంద్రాలుగా రూపొందుతున్నాయని చెప్పారు. 16 బిసి స్టడీ సర్కిళ్లు, 100 స్టడీ సెంట్ల ద్వారా 1,25,000 మందికి బిసి యువతకు ఉద్యోగ, ఉపాధి శిక్షణకు ప్రభ్తువం చర్యలు చేపట్టిందని సమాచార శాఖ కమిషనర్ తెలిపారు.

# మాది స్పెండింగ్ ప్రభుత్వం.. కేంద్రానిది పెండింగ్ సర్కారు

## విభజన చట్టంలో ఏ ఒక్కటీ అమలు చేయలేదు

### శాసనమండలిలో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** కేంద్రానిది పెండింగ్ ప్రభుత్వం అని.. రాష్ట్రంలో ఉన్నది స్పెండింగ్ ప్రభుత్వం అని ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావు శాసనమండలి అన్నారు. విభజనచట్టంలోని ఏ ఒక్క అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. అలాగే ఎఫ్ఆర్‌బీఎం పేరుతో రాష్ట్రానికి రావల్సిన అప్పులను సైతం రాకుండా అడ్డుకుంటోందన్నారు. మంగళవారం శాసనమండలిలో విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అనే అంశంతోపాటు.. ఎఫ్ఆర్‌బీఎం చట్టం అమలులో కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి- రాష్ట్ర ప్రగతిపై ప్రభావం అనే అంశాలపై జరిగిన స్వల్పకాలిక చర్చకు మంత్రి హరీష్ రావు సమాధానమిచ్చారు. శాసనమండలి సమావేశాల్లో 8 బిల్లులను ఆమోదించారు. అయితే 8 బిల్లులలో రాష్ట్రంలోని 15 యూనివర్సిటీల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం కోసం ఏర్పాటు చేయనున్న కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును కాంగ్రెస్ శాసనమండలి సభ్యుడు జీవన్ రెడ్డి వ్యతిరేకించారు. బిల్లును ఆమోదిస్తే యూనివర్సిటీల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసినట్టు అవుతుందని.. కాబట్టి బిల్లును సెలెక్ట్ కమిటీ పంపించాలని.. లేదా పునః పరిశీలించాలని కోరారు. సభలో మిగిలిన సభ్యులందరూ బిల్లును ఆమోదించడంతో కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు మండలిలో ఆమోదం పొందింది. రాష్ట్రంలోని ప్రైవేటు యూనివర్సిటీల బిల్లులో సవరణ కోసం బిల్లును ప్రతిపాదించగా.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతి ఇవ్వొద్దని తాను గతంలో ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు సమయంలోనే చెప్పానని.. ఇప్పుడు అదే బిల్లుకు సవరణ చేయడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకొచ్చారని అన్నారు. మిగిలిన సభ్యులు బిల్లును ఆమోదించడంతో సభలో మొత్తం 8 బిల్లులను ఆమోదించినట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు.

మంగళవారం ఉదయమం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభం కాగానే రెండు తీర్మానాలను సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రం విఫలమైంది అనే అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. చర్చలో సభ్యులు కడియం శ్రీహరి, జాఫ్రీ, గంగాధర్, జీవన్‌రెడ్డి, బండ ప్రకాష్, కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి, అలుగుబెల్లినర్సిరెడ్డి, మాట్లాడారు. అలాగే ఎఫ్ఆర్‌బీఎంపై సభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎఫెండీ, వెంట్రామ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి మాట్లాడారు. అందరూ కూడా ఆంధ్రప్రదేశ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. చివరిగా మంత్రి సమాధానమిస్తూ.. రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు పూర్తవుతున్నా కేంద్రం ఇప్పటికీ పరిష్కరించలేదన్నారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన రాష్ట్ర విభజనను ప్రధానమంత్రి పార్లమెంటులో ఎలా తప్పుపడతారని ప్రశ్నించారు. కేంద్రం రాష్ట్రంపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం 8 సంవత్సరాలలో ఒక్క నవోదయ స్కూల్‌ను రాష్ట్రానికి మంజూరు చేయలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో నప్రజల్లో మంటలు రేపుతోందన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి విషయంలోనూ రిక్త హస్తం చూపుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు దేశంలో 2 శాతంగా ఉన్నప్పటికీ 4.5 శాతం జీడీపీని దేశానికి అందిస్తుందన్నారు. గ్యాస్ ధర బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 400 నుంచి రూ. 1250కి పెంచారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్థికవృద్ధి రేటు 8.5 శాతం నుంచి 3 శాతం తగ్గి 5.5 శాతానికి పడిపోయిందన్నారు. దేశంలోని 23 ప్రభుత్వరంగ సంస్థలను అడ్డికిపావు శేరుకి అమ్ముతున్నారని మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ప్రపంచంలోనే పెద్ద భీమా సంస్థ అయిన ఎల్ఐసీని అమ్మాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వైషమ్యాలను రెచ్చగొడుతోందన్నారు. బీజేపీ పాలనలో దేశంలోని ప్రజలకు అచ్చే దిన్ రాలేదుగానీ.. కచ్చే దిన్‌ను మాత్రం తీసుకొచ్చిందన్నారు. చివరికి సైన్యంలోనూ కాంట్రాక్ట్ విధానాన్ని కేంద్రంలోని బీజేపీ తీసుకొచ్చిందన్నారు.

# తెలంగాణ పారిశ్రామిక ప్రగతిపై హర్యానా రాష్ట్ర అధికారుల స్టడీ టూర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 13:** తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై అధ్యయనం చేయడానికి హర్యానాకు చెందిన పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు(హెచ్ఎస్ఐఐసి) చెందిన ఉన్నతాధికారుల బృందం మంగళవారం హైదరాబాద్‌కు వచ్చింది. ఈ సందర్భంగా నగరంలోని టీ-హబ్ బహుళ అంతస్థుల భవనం, దండు మల్కాపూర్ ఎంఎస్ఎంఈ పార్క్, రావిర్యాల ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌ను సందర్శించింది. మొదట టిఎస్ఐఐసీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణలో నూతన పారిశ్రామిక వాడల అభివృద్ధి, టీ-హబ్ నిర్మాణం, ఐలాల నిర్వహణ విధివిధా నాలపై అధ్యయనం చేశారు. ముఖ్యంగా టీ-హబ్ నిర్మాణంలో అనుసరించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, తదితర అంశాలపై వారు అమితాసక్తిని ప్రదర్శించారు. హర్యానా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆ సంస్థ ఛైర్మన్ గ్యాదరి బాలమల్లు, వీసీ అండ్ ఎండీ నర్సింహారెడ్డి, సీఈవో మధుసూదన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాడు శాంతి ఫైర్‌వర్క్స్.. నేడు రూబీ ఎలక్ట్రిక్ స్కూటర్స్‌లో భారీ అగ్నిప్రమాదం

## రెండుచోట్ల పైఅంతస్తుల్లో వసతుల్లేని లాడ్జీలు

## అప్పట్లో 12 మంది బలి.. తాజా ఘటనలో ఎనిమిదిమంది దుర్మరణం

**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌కు కూతవేటు దూరంలో, ప్రాంతీయ పాస్‌పోర్టు కేంద్రానికి అత్యంత సమీపంలో గల రూబీ హోట ల్ అండ్ లాడ్జిలో సోమవారం రాత్రి సంభవించిన భారీ అగ్ని ప్రమాదంలో లాడ్జిలో వున్న ఎనిమిది మంది అన్యాయంగా ప్రాణాలు కోల్పోగా మరో ఎనిమిది మంది గా యపడ్డారు. బేగంబజార్‌లోని శాంతి ఫైర్ వర్క్స్‌లో సరిగ్గా 20 ఏళ్ల క్రితం 2002లో ఇదే రీతిన చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో పై భాగంలో వున్న కార్తికేయ లాడ్జి లో వున్న 12 మంది బలయ్యారు. ఈ రెండు ఘటనలు ఒకేరీతిన జరగడం ఒక ఎత్తయితే రెండు ప్రమాదాలలోనూ మంటల వల్ల ఏర్పడ్డ పొగ లాడ్జిలోని గదులను చుట్టుముట్టడంతో అందులోని పర్యాటకులు దుర్మరణం చెందారు. ఈ రెండు ప్రమాదాలు పోలీసు, అగ్నిమాపక. బల్దియా విభాగాల వైఫల్యాలకు పరాకాష్టగా చెప్పాలి. ఈ మూడు విభాగాలు తమ సక్రమంగా తమ విధులను నిర్వర్తించి వుంటే 20 మంది ప్రాణాలు దక్కివుండేవనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

2002 అక్టోబర్ నాటి మాట. నగరంలోని బబేగంబజార్ ప్రధాన రహదారిపై గల శాంతి ఫైర్ వర్క్స్‌లో అర్ధరాత్రి తరువాత సంభవించిన భారీ అగ్ని ప్రమాదం ధా టికి అగ్నికీలలు పై భాగంలో మూడంతస్తుల్లో గల కార్తికేయ లాడ్జిని కమ్మేశాయి. లాడ్జిల్లోని గదుల్లో వున్న పర్యాటకులు మంటలతో పాటు పొగకు ఊపిరిఆడక భయంతో కిందకు దిగేందుకు యత్నించారు. అయితే ఈ లాడ్జికి పైకి వెళ్లేందుకు, కిందకు దిగేందుకు ఒకే మార్గం వుండడంతో వారు ఆ మార్గం గుండానే మంటలు, పొగ మధ్యనే రాసాగారు. అయితే చిమ్మచీకటి, మంటలు, పొగవల్ల ఊపిరి ఆడకపోవడంతో అనేక మంది పలువురు మెట్ల మార్గంలోనే స్పృహతప్పి కిందపడిపోయి అక్కడే ప్రాణాలు వదిలారు. ఇంకొందరు హాహాకారాలు చేస్తూ కిందకు దిగినా వారు కూడా పడిపోయారు. ఇంతలో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సహకారం తో కిందపడ్డ వారిని ఆసుపత్రికి తరలించగా అందులో కొందరు సకాలంలో వైద్య సేవలు అందడంతో ప్రాణాలు దక్కించుకున్నారు. కొందరు వైద్యం అందించినా అప్పటి కే వారి ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినడంతో ప్రాణాలు కోల్పోయారు. మొత్తం మీద నాటి ఘటనలో ఒక మహిళతో సహా 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇదే సమ యంలో పది మంది గాయపడ్డారు. ఈ ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఒక లాడ్జి వున్నచోట కింది భాగంలో బాణాసంచా దుకాణం అదికూడా హోల్ సేల్ వ్యాపారంగా సాగేది వుండడం ఏమిట న్నది..? ఎవరికీ తెలియరాలేదు. ఈ ఘటన తరువాత శాంతి ఫైర్ వర్క్స్ యజమానిని పోలీసులు అరెస్టు చేసి, కొ ంతకాలం ఆ దుకాణాన్ని మూసివేసినా ఆ తరువాత శాంతి ఫైర్ వర్క్స్ కార్యకలాపాలు నేటికా యధావిధిగా కొనసాగుతునే వున్నాయి. ఈ ఘటన తరువాత జంట నగ రాలలోని అన్ని హోటళ్లు, లాడ్జిలపై పోలీసులు దా డులు నిర్వహించి కింది భాగంలో ఎలాంటి పేలుడు పదార్థాల వ్యాపారాలు లేకుండా చూశారు.




హోటళ్లతో పాటు లాడ్జిలు వున్న చోట కింది భాగంలో బాణాసంచా లే దా పేలుడు పదార్థాల వ్యాపారాలు వుండరాదని అప్పట్లో సర్కారు నిర్ణయం తీసుకుంది. అయితే ఇది కొంతకాలం అమలయినా ఆ తరువాత షరా మామూలే అన్న చ ందానా దీని గురించి అందరు మరచిపోవడంతో హోటళ్లు, లాడ్జిల కింది భాగంలో ప్రమాదకరమైన బాణాసంచాతో పాటు ఏకంగా ఎలక్ట్రిక్ స్కూటర్ల వ్యాపారాలు మొదలయ్యాయి. దీని పర్యవసానంగానే సికింద్రాబాద్‌లోని రూబీ హోటల్‌లో సోమవారం రాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించి ఎనిమిది మరణానికి దారితీసింది. ఈ ఘటనలో మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రూబీ హోటల్‌లో జరి గిన దుర్ఘటన 20 ఏళ్ల నాటి శాంతి ఫైర్ వర్క్స్ ఘటనను తలపించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. శాంతి ఫైర్ వర్క్స్ వున్నచోట పై భాగంలో కార్తికేయ లాడ్జి, హోటల్ వుండగా రూబీ హోటల్ కింది భాగంలో రూబీ ఎలక్ట్రిక్ స్కూటర్స్ దుకాణం వుంది. నిబంధనల ప్రకారం హోటల్, లాడ్జి వున్నచోట దిగువ భాగంలో సాధార ణ వాణిజ్య కలాపాలు సాగించేందుకు మాత్రమే అనుమతి వుంది. కానీ రూబీ హోటల్ దిగువ భాగంలో ఏకంగా ప్రమాదకరమైదన ఎలక్ట్రిక్ స్కూటర్స్ దుకాణాన్ని ఏ ర్పాటు చేశారు. భారత్‌లో ఇటీవల కాలంలో అనేక చోట్ల ఎలక్ట్రిక్ స్కూటర్స్‌లోలని బ్యాటరీలు పేలుతూ స్కూటర్స్ కాలిపోతుండడం తెలిసిందే. ఆఖరుకు ఎలక్ట్రిక్ కార్లు, ఆర్టీసీ బస్సు కూడా కొన్నిసార్లు కాలిపోయాయి. ఇటువంటి సమయంలో హోటల్, లాడ్జివున్న చోట ఎలక్ట్రిక్ స్కూటర్స్ దుకాణానికి అనుమతి ఎవరు ఇచ్చారనేది మిలి యన్ డాలర్ల ప్రశ్న. ఎలక్ట్రిక్ స్కూటర్స్ దుకాణం వున్న చోట సెల్లార్ వుండగా అందులోనూ పెద్ద సంఖ్యలో ఎలక్ట్రిక్ స్కూటర్స్‌ను నిలువవుంచారు. సరిగ్గా ఇలాంటి సమయంలోనే సోమవారం రాత్రి మొదట సెల్లార్‌లోని ఎలక్ట్రిక్ స్కూటర్స్‌లోని బ్యాటరీలు పేలిపోయి మంటలు చెలరేగా అనంతరం ఇది మొదటి అంతస్తు ఆ తరువాత పై అంతస్తులకు నిమిషాల వ్యవధిలో వ్యాపించాయి. దీంతో పై భాగంలో వున్న వారు ప్రాణాలు కాపాడుకునేందుకు హడావిడిగా కిందకు దిగేందుకు యత్నించి పొగ చూరడంతో ప్రాణాలు కోల్పోయారు. ఇంకొందరు పై భాగం నుంచి కిందదు దూకి గాయపడ్డారు. శాంతి ఫైర్ వర్క్స్‌లో సంభవించిన ప్రమాదం కూడా ఇలాగే జరిగిం ది. ఆ భవనంలోనూ ఒకే మార్గంలో రాకపోకలు సాగించగా రూబీ హోటల్‌లోనూ ఒకే మార్గం వుండడం విశేషం.

శాంతి ఫైర్ వర్క్స్ ప్రమాదం తరు వాత ఫైర్ స ర్వీస్, బల్దియా, పోలీసు విభాగాలు నిబంధనలను కచ్చితంగా అమలు చేసివుంటే రూబీ హోటల్ దుర్ఘటన జరిగి వుండేది కాదనడంలో ఎలాంటి అతిశ యోక్తి లేదు. మూడు సర్కారీ విభాగాల నిర్లక్ష్యం కారణంగా ఎనిమిది మంది ఒట్టి పుణ్యానికి ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదానికి భవన యజమాని నిర్లక్ష్యం కారణమని అత నిపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు కూడా చేశారు. అయితే అంతకన్నా ముందు భవనానికి ఫైర్ సేఫ్టీ అనుమతులు ఇచ్చిన అగ్నిమాపక విభాగం అధికారులను, భవన అనుమతి ఇచ్చిన బల్దియా అధికారులను, నోఅబ్జక్షన్ సర్టిఫికేట్ ఇచ్చిన పోలీసులను ఏం చేయాలని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. రూబీ హోటల్ మిగిల్చిన విషాదం తరువాతైన సర్కారీ విభాగాలు కళ్లు తెరిచి భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# కాంగ్రెస్ యాత్రకు స్థానికుల స్పందన

## ఇబ్బందులునప్పటికీ జోడోయాత్ర కొనసాగుతుందన్న రాహుల్

**తిరువనంతపురం, సెప్టెంబరు 13:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు భారీ స్పందన లభిస్తున్నట్లు కనిపిస్తోంది. దీంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, కనీసం గొడుగు లేకుండానే రాహుల్ గాంధీ పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పాదయాత్రలో పాల్గొన్నవారి కాళ్లకు బొబ్బలు వేధిస్తున్నప్పటికీ అవి మా యాత్రను ఆపలేవన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేపట్టిన సుదీర్ఘ పాదయాత్ర కేరళలో మూడో రోజు కొనసాగుతోన్న యాత్రలో పాల్గొన్న వారిలో కొందరి కాళ్లకు బొబ్బలు వస్తున్నాయి. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన రాహుల్ తన బృందంలో ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. కేరళలో కొనసాగుతోన్న రాహుల్ యాత్ర మంగళవారం ఉదయం 7.15 గంటలకు కనియాపురంలో ప్రారంభమైంది. అంతకుముందు రెండు రోజులతో పోలిస్తే రాహుల్ బృందానికి స్థానికుల నుంచి భారీ మద్దతు లభించింది. వందల సంఖ్యలో స్థానికులు వచ్చి పాదయాత్రలో పాల్గొనడం కనిపించింది. దీంతో వారిని ఉద్దేశించి ప్రసంగించిన రాహుల్ విద్వేషం, హింసతో ఎన్నికల్లో గెలవచ్చేమో కానీ, వాటివల్ల దేశం ఎదుర్కొంటున్న సామాజిక ఆర్థిక సమస్యలు పరిష్కారం కావని అన్నారు. సోమవారం సాయంత్రానికి వంద కిలోమీటర్లు దూరం పూర్తిచేసుకున్న భారత్ జోడో యాత్రలో అన్ని వర్గాల ప్రజలను పలుకరిస్తూ రాహుల్ ముందుకు సాగడం కనిపించింది. సెప్టెంబరు 7న కన్యాకుమారిలో మొదలైన భారత్ జోడో యాత్ర సెప్టెంబరు 10 సాయంత్రం కేరళకు చేరుకుంది. రాష్ట్రంలో 19



రోజులపాటు యాత్ర కొనసాగనుంది. ఏడు జిల్లాల్లో సుమారు 450 కి.మీ. మేర సాగే రాహుల్ పాదయాత్ర అక్టోబర్ 1న కర్ణాటకలోకి ప్రవేశించనుంది. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర మొత్తంగా 150 రోజుల్లో 12 రాష్ట్రాల్లో 3500 కి.మీ. మేర కొనసాగనున్న విషయం తెలిసిందే.

# అసెంబ్లీ వద్ద టెన్షన్

≫ పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు.

కాంగ్రెస్ మత్స్యకార విభాగం, విఆర్ఏ, టీచర్ల సంఘాల ప్రతినిధులు, రెడ్డి సంఘం నేతలు విడతల వారీగా అసెంబ్లీ ముట్టడికి వచ్చారు. ఇందిరాపార్కు నుంచి వందలాది విఆర్ఏలు ర్యాలీగా అసెంబ్లీ వైపు బయల్దేరగా, ట్యాంక్‌బండ్, రవీంద్రభారతి సరిసరాల్లో పోలీసులు వాళ్లను అడ్డుకున్నారు. ఒక్కసారిగా సంఘాల నేతలు అసెంబ్లీ వైపునకు రావడంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్న క్రమంలో తోపులాట జరిగింది. అనంతరం ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు. పే స్కేల్ పెంచుతామంటూ గతంలో ఇచ్చిన హామీని సిఎం కెసిఆర్ నెరవేర్చాలని వీఆర్ఏలు డిమాండ్ చేయగా, మంత్రి కెటిఆర్ వారితో సమావేశమై సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

**కొత్త పార్లమెంటుకుఅంబేద్కర్ పేరు పెట్టాలి.. సభ ఏకగ్రీవ ఆమోదం**

కొత్తగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలంటూ మంత్రి కె.తారకరామారావు డిమాండ్ చేశారు. మంగళవారం అసెంబ్లీలో సమావేశాలల్లో భాగంగా కొత్త పార్లమెంటు భవనానికి అంబేద్కర్‌పేరు పెట్టాలంటూ శాసనసభలో మంత్రి కెటిఆర్ తీర్మానం పెట్టారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. మహాత్మగాంధీకి ఏ మాత్రం తగ్గని మహానుబావుడు అంబేద్కర్ అని, ఆయన పేరుతో కొత్త పార్లమెంటు భవనానికి పెట్టడం సముచితంగా ఉంటుందని మంత్రి కెటిఆర్ అన్నారు. సామాజిక, ఆర్థిక, ప్రజాస్వామ్యాన్ని సాధించకుండా రాజకీయ ప్రజస్వామ్యాన్ని సాధించలేమని, 1949లోనే అంబేద్కర్ గుర్తు చేశారు. చట్టాలు చేసే ముందు, సంస్కరణలు చేసే ముందు భారత సమాజాన్ని అర్థం చేసుకోంఇ అని చెప్పిన మహానుభావుడు అన్నారు. లిబర్టీ, ఈక్వాలిటీ, ఫ్రాటర్నిటీ సమాజం విలసిల్లాలని ప్రవచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ వచ్చినందన్నారు. అంబేద్కర్ చూపిన బాటలోనే తాము నడుస్తున్నామన్నారు. స్వేచ్ఛ, సమానత్వం కోరిన వ్యక్తి అంబేద్కరన అన్నారు. అంబేద్కర్ తత్వాన్ని టిఆర్ఎస్ ఆచరణలోచూపిందన్నారు. అంబేద్కర్ లక్ష్యం సమానత్వం అన్నారు. తాను రాసిన రాజ్యాంగం దుర్వినియోగం అయితే దాని తానే ముందుగా తగులబెడుతానని అన్నారు. అంబేద్కర్ చూపిన బాటలోనే తాము నడుస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. భాషా ఆధిపత్యాన్ని, ప్రాంతీయ ఆదిపత్యాన్ని అంబేద్కర్ వ్యతిరేకించినట్లు మంత్రి తెలిపారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక పార్లమెంటు, టెంపుల్ ఆఫ్ డెమోక్రసీ పేరు పెట్టడానికి ఇంతకు మించిన వ్యక్తి లేరు కాబట్టి అందుకే అంబేద్కర్ పేరును పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి కెటిఆర్ తీర్మానంలో కోరారు.

సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ మంత్రి కెటిఆర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నట్లు తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో దేశ నిర్మాణం సాగాలన్న అంబేద్కర్ ఆశయాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ దేశంలో స్వేచ్ఛ లేదని, ఏవరైనా స్వేచ్ఛగా మాట్లాడితే, ఐటి దాడులతో భయపెడుతున్నారంటూ ఆరోపించారు. ఈదేశ సంపదన కొన్ని వర్గాలకు మాత్రమే అందుతుందన్నారు. సోదరభావంతో ఈ దేశంలో లేకుండా పోయిందన్నారు. ఒకరిపై ఒకరికి విద్వేష పరిస్థితులను సృష్టిస్తున్నామన్నారు. పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెడితే, ఈ దేశ నిర్మానం సరిగ్గా సరిపోతుందన్నారు. పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రవేశపెట్టిన తీర్మానంపై సభ్యులు మద్దతు తెలిపారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ తమ తీర్మానానికి మద్దతు తెలిపిన భట్టి, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి మిత్రులు కూడా మద్దతు తెలిపితే బాగుండేది అన్నారు. పంజాగుట్టలో విగ్రహం ఏర్పాటు అంశంపై మంత్రి స్పందిస్తూ 125 అడుగుల విగ్రహాన్ని ఇక్కడే, తెలంగాణ ప్రజలు, దేశ ప్రజలు గుర్తు పెట్టుకునే రీతిలో నిర్మిస్తున్నామన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో ఈ విగ్రహ నిర్మాణం సాగుతుందన్నారు. పంజాగుట్టలో జరిగిన సంఘటనలు గురించి మంత్రి కెటిఆర్ వివరణ ఇచ్చారు. గతంలో విగ్రహాలు పెట్టిన విషయాన్ని తానేమి కాదనడం లేదని, సుప్రింకోర్టు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. కానీ అక్కడకు కూతవేటు దూరంలో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# 2024 సంక్రాంతినాటికి గర్భగుడిలో రాముడి విగ్రహాప్రతిష్ట

**లక్నో, సెప్టెంబరు 13:** అయోధ్యలోనిర్మిస్తున్న రామమందిరంలో శ్రీరామునిప్రధాన విగ్రహాన్ని 2024 మక సంక్రాంతినాడు ప్రతిష్టచేయడం జరుగుతుందని రామజన్మభూమి తీర్థక్షేత్ర ప్రతినిదులు తెలిపారు. మందిరట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ మాట్లాడుతూ రాముడు, ఆయనసోదరుల విగ్రహాలను 2024 మకరసంక్రాంతిరోజున గర్భగుడిలో ప్రతిష్టిస్తామని చెప్పారు. మూడు అంతస్తుల దేవాలయంలో ప్రస్తుతం భూగర్భం పూర్తి అవుతున్నదని, 2023 డిసెంబరునాటికి



మందిరం పూర్తి అవుతుందన్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి నృపేంద్ర మిశ్రా అద్యక్షతన అయోధ్య సర్క్యూట్ హౌస్‌లో చంపత్‌రాయ్ మీడియాతోమాట్లాడారు. దేవాలయ నిర్మాణానికి వ్యయం సవరించామని, మొత్తం వ్యయం 1800 కోట్లు అవుతుందని అన్నారు. నిర్మాణ వ్యయం 18నెలల్లోపూర్తిచేయాలన్న లక్ష్యం విధించామని, అయితే నిర్మాణ వ్యయం మరింతపెరిగే అవకాశం లేకపోలేదన్నారు. అంతకుముందు మందిరనిర్మాణ వ్యయం 400 కోట్లుగా అంచనావేసారు.

టెంపుల్‌ట్రస్టు ప్రభుత్వ నియమనిబంధనలు అన్నీ పాటిస్తుందని, హిందూ సాంప్రదాయం ప్రకారమే దేవుళ్ల విగ్రహాలను ప్రతిష్టచేయడంజరుగుతుందన్నారు. భవననిర్మాణ కమిటీలు నెలకోసారి సమావేశం అయి సమీక్షచేస్తున్నట్లు తెలిపారు. హైవే అథారిటీకూడా లక్నో గోరఖ్‌పూర్‌హైవే క్రాసింగ్ అయోధ్య రోడ్డుకు టెండర్లు పిలిచింది. అయోధ్యకువెళ్లే రోడ్డును ఆరులేన్ల రహదారిగా మారుస్తున్నారు. మందిరనిర్మాణం పూర్తి అయిన వెంటనే అయోధ్యకు అంతర్జాతీయంగా పర్యాటకులు వెల్లువెత్తుతారన్నారు. అయోధ్య రామమందిరం నిర్మాణం ద్వారా అయోధ్య, లక్నో గోరఖ్‌పూర్ జాతీయ రహదారిపై కొన్ని కుగ్రామాలు, టౌన్‌షిప్‌లు కూడా వస్తున్నాయి. స్థలాభావం ఉన్నచోట ఫ్లై ఓవర్లు నిర్మాణంచేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 40 ప్రాంతాల్లో ఇలా ఫ్లై ఓవర్లునిర్మించాల్సి వస్తోంది. లక్నోగోరక్‌పూర్ అయోధ్య హైవే 269 కిలోమీటర్ల నిడివి ఉందని హైవే అధికారులు వివరించారు.

# పథకాలు, అభివృద్ధి పనుల్లో స్వపక్షం, విపక్షం తేడా చూడం

## ● ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్


**హైదరాబాద్, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:** జిహెచ్ ఎంసి, పురపాలక సం ఘాల చట్ట సవరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోద తెలిపింది. ఆయా సవరణకు మంత్రి కెటిఆర్ సభలో ప్రవేశపెట్టి మాట్లా డారు. ఈ సందర్భంగా సభ ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఆమోదించిన పురపాలక చట్టానికి, తాజాగా సభ ముందుకు సవరణలు తీసుకునివచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ కార్పోరేషన్ హైదరాబాద్‌గా ఉన్నప్పుడు మహా నగరానికి సంబంధించి 100 వార్డులు ఉన్న సమయంలో అప్పటి జనాభా, అప్పటి వార్డుల సంఖ్య ప్రతిపాదికగా కో ఆప్షన్ సభ్యుల సంఖ్యను ఐదుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ సంఖ్యను ఐదు నుంచి 15కు పెంచుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తరువాత కొత్త కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో సమీప గ్రామాల విలీనం, పెరుగుతున్న జనాభా దృష్ట్యా, కార్పోరేషన్‌లలో కూడా ఆప్షన్‌ల సభ్యులను అదనంగా పెంచాలని సవరణ ప్రతిపాదించినట్లు తెలిపారు. రాజ్యాసభ సభ్యులు, శాసనసభ సభ్యులకు, ఎక్స్ అఫిషియో మెంబర్‌షిప్ విషయంలో ఉన్న టైప్ ఎర్రర్‌ను సవరించామని, పంచాయతీరాజ్ చట్టం తీసుకుంటే, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లు గానీ నాలుగేళ్ల పాటు అవిశ్వాసం పెట్టకుండా వీలు లేకుండా అందులో చట్టం తీసుకువచ్చామో, మున్సిపల్ చట్టాన్ని కూడా వాటితో పాటు ఒకటే ప్రాతిపదికన మూడేళ్లు ఉన్నదాన్ని నాలుగు సంవత్సరాలు మారుస్తూ అవిశ్వాసాన్ని తీర్మానాన్ని నాలుగేళ్లకు ప్రవేశపెట్టేలే సవరణ ప్రతిపాదించినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బ్యాలెట్ బాక్సులను భద్రపరుచుకు నేందుకు ఎన్నికల సంఘ వెసులబాటు కోసం ప్రైవేట వ్యక్తుల భవనాలు అద్దెకు తీసుకునేందుకు సవరణ చేస్తున్నామన్నారు. చెన్నూరు నియోజకవర్గంలోని క్యాతన్‌పల్లి అనే మున్సిపాలిటీ ఉందని, అందుబాటులో రామకృష్ణాపూర్ ప్రాంతానికి విస్తరించి ఉందన్నారు. రామకృష్ణాపూర్ బాగా పాపులర్ అని, ఇక్కడ సింగరేణి బొగ్గు గనులు ఉన్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు, శాసనసభ్యుడి విజ్ఞప్తి మేరకు క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని రామకృష్ణాపూర్ మున్సిపాలిటీగా పేరు మారుస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసుకున్నామని, అందులో స్వపక్షం, విపక్షం తేడా లేకుండా పద్ధతి ప్రకారం, శాస్త్రీయంగా గిరిజన ప్రాంతాల్లో భౌగోళిక విస్తీర్ణం ఎక్కువగా ఉండి, జనాభా తక్కువగా ఉన్న, ఆ ప్రాంత ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



**ఆజామాబాద్ భూములను వాణిజ్య అవసరాలకు వాడుకుంటాం**

రాష్ట్రంలో పరిశ్రమల కోసం ఇచ్చిన స్థలాల్లో ఎక్కడా అక్రమాలు జరగలేదని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. భూ కేటాయింపులలో ఒకటికి రెండు సార్లు చూసి చేశామన్నారు. మంగళవారం శాసనసభ సమావేశాల్లో భాగంగా అజామాబాద్ భూములకు సంబంధించి బిల్లును ప్రవేశ పెట్టి మాట్లాడారు. ముషీరాబాద్ ఏరియాలోని అజామాబాద్‌లో 135 ఎకరాల్లో పలు పరిశ్రమలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం 58 కంపెనీలు అక్కడ ఉన్నాయని, వాటిని 30 సంవత్సరాలకు లీజుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రాంగర్ ప్రాంతంలో ఆధునిక చేపల మార్కెట్‌ను నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. బస్‌భవన్‌కు కొంత స్థలముందన్నారు. అక్కడ ప్రజాయోగ్యమైన పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయన్నారు. స్టూడియోల పేరుతో ఇతర నిర్మాణాలు చేపట్టారన్నారు. ప్రభుత్వం ఇప్పటి వరకు 1234 ఎకరాలు స్వాధీనం చేసుకున్నాన్నారు. ఆజామాబాద్‌లో తొమ్మిది యూనిట్లు ప్రభుత్వ రంగ సస్థలు ఉన్నాయన్నారు. 2003లో జిఒనెంబరు.20 ద్వారా కాలుష్య కారణ పరిశ్రమలకు ఔటర్ బయటకు తరలించాలన్నారు. వాణిజ్య అవసరాలకు వాటిని వాడుకుంటామన్నారు. 136 ఎకరాల్లో వివిధ పరిశ్రమలు ఉన్నాయన్నారు. ఆజామాబాద్ ప్రస్తుతం 58 కంపెనీలు ఉన్నాయన్నారు. 30 ఏళ్ల లీజుకు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, 36 మంది వ్యాపారం చేస్తూ, 22 మంది సబ్ లీజుకు ఇచ్చారన్నారు.



# మెగా మాస్ జాతర!

!

ఇండియన్ సినిమా పరిశ్రమలోని ఇద్దరు మెగాస్టార్లు చిరంజీవి, సల్మాన్‌ఖాన్ కలిసి నటిస్తున్న చిత్రం గాడ్‌ఫాదర్.. ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ మూవీ.. బాక్సాఫీసును షేక్ చేయటానికి ఇద్దరు మెగాస్టార్లు తొలిసారిగా చేతులుకలిపారు. అంతకంటే ముందు వీరిద్దరూ కలిసి తమ మాస్ డాన్స్‌లతో మెగామాస్ ప్రభంజనం సృష్టించారు. ఈచిత్రం మొదటి సింగిల్ థార్ మార్ థక్కర్ మార్ ప్రొమోను విడుదల చేశారు. చిరంజీవి, సల్మాన్‌ఖాన్‌లను కలిసి తెరపై చూడటం కనులపండువగా ఉంది.. వీరిద్దరి మాస్ కెమిస్ట్రీ మెస్మరైజ్ చేసింది.. ఒకే రకమైన దుస్తులు ధరించి ఇద్దరూ వెండితెర ఆరాధ్య దైవాలుగా అలరించారు.. ఇద్దరూ బ్లాక్ షేడ్స్ వాడటం స్టైల్‌ను మరింత పెంచింది. థమన్ అద్భుతమైన మాస్ డ్యాన్సన నంబర్‌ను కంపోజ్ చేశారు.. చిరు. సల్మాన్ మాస్ మూమెంట్స్ మెగా మాస్ జాతర సృష్టించాయి.. హుక్ స్టెప్ కచ్చితంగా మాస్‌ను అలరిస్తుంది.. ప్రభుదేవా కొరియోగ్రఫీ అందించారు. సెప్టెంబర్ 15న ఈ పాటకు విడుదల చేయనున్నారు. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ ఫిలింస్ బ్యానర్లపై ఆర్‌బి చౌదరి, ఎన్వీ ప్రసాద్ ఈచిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రం అక్టోబర్ 5న దసరా కానుకగా తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# ఛేజింగ్ మూవీ డబ్బింగ్ పూర్తి..



సీనియర్ హీరో శరత్‌కుమార్ కుమార్తెగా సినీరంగ ప్రవేశం చేసి వెండితెరపై తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకుంది వరలక్ష్మిశరత్‌కుమార్ కంటెంట్ ఉన్న కథలను ఎంచుకుంటూ విభిన్నమైన పాత్రలతో స్పెషల్ క్రేజ్ అందుకుంది.. పాజిటివ్ రోల్స్‌తోపాటు నెగిటివ్ రోల్స్ కూడ చేస్తూ తమిళ, తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది.. ఈ క్రమంలోనే ఇపుడు మరో డిఫరెంట్ కాన్సెప్ట్ స్టోరీ ఛేంజింగ్..పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఇప్పటికే తమిళంలో విడుదలై సూపర్‌సక్సెస్ అందుకున్న ఈచిత్రాన్ని తెలుగులోకి అనువదిస్తున్నారు. శ్రీలక్ష్మీజ్యోతి క్రియేషన్స్ బ్యానర్‌పై ఎఎన్ బాలాజీ రూపొందిస్తున్నారు. ఇప్పటికే డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం వచ్చేనెల్లో ఛేజింగ్ పేరుతో విడుదల కానుంది.



తగ్గేదే లే: సైమా అవార్డులు అందుకున్న తరుణంలో పుష్ప మూవీ టీం విజయదరహాసం

# కలలు కనండి.. నిజం చేసుకోండి...

శింబు హీరోగా గౌతమ్ మీనన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం' వెందు తనిందదు కాడు' ..ఇందులో సిద్ధా ఇధ్నానీ హీరోయిన్. ది లైఫ్ ఆఫ్ ముత్తు'గా ఈసినిమా తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. వేల్స్‌ఫిల్మ్ ఇంటర్నేషనల్ పతాకంపై ఇషారి కె.గణేష్ భారీ ఎత్తున నిర్మించారు.. ఈచిత్రాన్ని తెలుగులో ప్రసిద్ధ నిర్మాణ సంస్థ శ్రీస్రవంతి మూవీస్ విడుదల చేస్తోంది.. తెలుగులో ఈ నెల 17న విడుదల కానుంది.. తమిళంలో 15న విడుదల అవుతుంది.. ఈసందర్భంగా హీరోయిన్ సిద్ధి ఇధ్నానీ మీడియాతో మాట్లాడింది.



ఈ వారమే ' ది లైఫ్ ఆఫ్ ముత్తు' విడుదల కదా.. అందువల్ల చాలా అంటే చాలా ఎగ్జయిటెడ్‌గా ఉన్నాను.. ఈసినిమాపై చాలా అంచనాలున్నాయి..ఎటుచూసినా పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి... గౌతమ్‌మీనన్ సినిమాలు చూశా.. ఆయనతీసిన సినిమాల్లో ఏ మాయ చేసావె , చెలి నా ఫేవరేట్ మూవీస్.. ఆయన దర్శకత్వంలో నటించాలనే కోరిక నాలో బలంగా ఉంది. అయితే అటువంటి పెద్దసినిమా చేసే అవకాశం వస్తుందని అనుకోలేదు.. ఈసినిమా చేసేటపుడు మోస్ట్ లక్కీయెస్ట్ గాళ్ అనుకున్నాను. ఇందులో నా పాత్ర పేరు పావని,. ముంబైలో పెరిగిన తమిళ అమ్మాయి అని చెప్పొచ్చు.. కామ్‌గా ఉంటుంది. సెన్సిబుల్ అమ్మాయి అనొచ్చు. శింబుగారు స్టార్‌డమ్.. ఫ్యాన్‌బేస్ నాకు తెలుసు.. నాకు శింబు అంటే ఇష్టం.. అయితే ఈసినిమా తర్వాత ఆయన ఫ్యాన్‌గా మారిపోయా.. సెట్స్‌లో ఆయన నటన చూశాక ఎవరైనా ఫ్యాన్ అవుతారు. ఆయన నటన మనల్ని కట్టిపడేస్తుంది.. శింబు భాడీ లాంగ్వేజ్, యాక్టింగ్, ఎక్స్‌ప్రెషన్స్, ప్రతిదీ సూపర్.. ముత్తు పాత్రలో ఆయన జీవించారు. చాలా రోజుల తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను.. వారికి నేను చెప్పాలనుకుంటున్నాను.. కలలు కనండి.. నిజం చేసుకోండి... ఫైట్ చేయండి..ఏదీ అసాధ్యం కాదు. ఒక సమయంలో అసాధ్యం అనుకున్నది నేడు నా జీవితంలో సాధ్యం అయ్యింది..

# ఆ నమ్మకం నిజమైంది...

**శర్వానంద్ 30వ సినిమాగా వచ్చిన చిత్రం 'ఒకే ఒక జీవితం'.. నూతన దర్శకుడు శ్రీకార్తీక్ ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. అమల అక్కినేని, రీతూవర్మ, ప్రియదర్శి కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రం ఇటీవల విడుదలై మంచి విజయం అందుకుంది. ఈసందర్భంగా దర్శకుడు శ్రీకార్తీక్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**



కథను రాయటానికి రెండేళ్లు పట్టింది.. సరైనహీరో కుదరటానికి మరో ఏడాదిన్నర పట్టింది... తర్వాత కోవిడ్ వలన రెండేళ్లు సినిమా ప్రేక్షకుల ముందుకు రావటానికి దాదాపు ఐదేళ్లుపట్టింది.. అయితే నా నిరీక్షణకు తగిన ఫలితం దక్కింది.. సినిమా అందరికీ కనెక్ట్ అయ్యింది.. ఒక బరువు దిగిన భావన కలుగుతోంది.. చాలా ఆనందంగా ఉంది.. ఈ కథ ఆలోచన రావటానికి మా అమ్మ కారణం... ఆమె బెడ్‌మీద ఉన్నపుడు నేను తీసిన షార్ట్ ఫిల్మ్ చూపించాలని అనుకున్నా.. కానీ తను అప్పటికే అపస్మారక స్థితిలో ఉన్నారు. నేను ఫిల్మ్‌మేకర్ అవుతాననికూడ తనకు తెలీదు.. ఆ విషయంలో రిగ్రేట్‌ఉండేది... కాలాన్ని వెనక్కి తీసుకెళ్లాలనే ఆలోచన ఈ కథకు బీజం వేసింది.. నాకు సైన్స్ చాలా ఇష్టం.. ఇందులో సైన్స్ లేకపోతే మెలో డ్రామా అయ్యేది.. ఆడియెన్స్‌కు ఒక రోలర్ కోస్టర్‌రైడ్ ఇవ్వాలనే ఆలోచనలతోనే ఈ కథను సైన్స్‌తో ట్రీట్ చేశా.. సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చింది. మేం అనుకున్న విజయం సాధించింది.. భవిష్యత్‌లో మరిన్ని సైన్స్ ఫిక్షన్ సినిమాలు వస్తాయని భావిస్తున్నారు. శర్వానంద్‌తో పనిచేయటం గొప్ప అనుభవం.. ఈసినిమా నాకు, శర్వాకి ఇద్దరికీ ఒక ఎమోషనల్ రైడ్.. శర్వాకి కూడ అమ్మ అంటే ప్రాణం.. శర్వా లాంటి స్టార్ హీరో ఈసినిమా చేయటమే పెద్ద సక్సెస్..ఆయనకు ఒక మంచిసినిమా, మంచి విజయం ఒకే ఒక జీవితం అవుతుందని నమ్మాను.. ఆ నమ్మకం నిజమైంది. అమల గారిని తీసుకోవాలనే ఆలోచన నాదే.. కథ విన్న తర్వాత అమలగారికి చాలా నచ్చిం ది.. వెంటనే సినిమా చేస్తానని చెప్పారు. సినిమా చూశాక నాగార్జునగారు శర్వానంద్‌తో ఇకపై నిన్ను నా కొడుకులా చూస్తా.. అన్నారు. ఈ కాంప్లిమెంట్ నాకు దొరకలేదు కానీ అది నాకు దక్కిన కాంప్లిమెంట్ లానే భావిస్తా. అలాగే అఖిల్ చాలా ఎమోషనల్ అయ్యారు.. మారుతిగారితో పాటు మరికొందరు దర్శకులు సినిమా గురించి గొప్పగా మాట్లాడారు. కొత్తగా చేయబోయే సినిమాలంటారా.. మంచి ప్రొడక్షన్ కోసం చూస్తు న్నా.. నా కొత్త సినిమా తెలుగులో ఉంటుంది.. పెద్ద స్కేల్‌లో థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా చేయాలనే ఆలోచన ఉంది.. అన్ని జోనర్స్ ఇష్టం.. ఒక ఫాంటసీ స్క్రిప్టు ఉంది.. రియలిజం ఫాంటసీలో ఉంటుంది.. నా రెండో సినిమా అల్లు అర్జున్‌గారితోచేయాలనిఉంది.. ఆయన వద్దకు వెళ్లి కథ చెప్పాలి.. చెన్నైలో తెలుగు సినిమా అంటే అల్లు అర్జున్ సినిమానే.. మా ఫ్యామిలీలో అల్లు అర్జున్ ఫ్యాన్సే.. ఆయనతో సినిమా కోసం ఐదేళ్లు నిరీక్షించటానికి కూడ ఓకే.. తెలుగు సినిమా ఇపుడు మంచిస్థితిలో ఉంది..ప్రపంచవ్యాప్తంగా ఆడు తోంది.. నాకు హైదరాబాద్ ఇష్టం.. అమ్మ బిఎస్ఎన్ఎల్ ఆఫీసర్‌గా చేశారు. నాన్న రియల్‌ఎస్టేట్‌లోచేసేవారు. అమ్మ మా కుటుంబాన్ని చూసుకుంది.. నేను ఎస్ఆర్ఎంలో ఇంజనీరింగ్ చేశాను.. అమ్మది తెలుగే.. మనం ఎపుడూ ఓపికతో ఉండాలి.. మనంచేసే పని పట్ల నిజాయితీ ఉంటే ఈ విశ్వం తోడవుతుంది.. ఈసినిమా జరుగుతున్నపుడు చాలా సందర్భాల్లో ఇది అనుభవంలోకి వచ్చింది.



న్యూ వైరల్ పిక్
శాంతాక్రజ్‌లోని పిలేట్స్ స్టూడియో వద్ద పూజాహెగ్డే



మంగళవారం హైదరాబాద్‌లో రెబల్‌స్టార్ కృష్ణంరాజు సంతాప సభలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆయన కుమార్తెలు

vaartha.com

# కామెడీ థ్రిల్లర్ 'శాకిని డాకిని'



సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిలిమ్స్, క్రాస్ పిక్చర్స్ బ్యానర్లపై సౌత్‌కొరియా యాక్షన్ కామెడీ చిత్రం మిడ్‌నైట్ రన్నర్స్‌కు అధికారిక రీమేక్‌గా నిర్మాతలు డి.సురేష్‌బాబు, సునీత తాటి, హ్యున్వూ థామస్ కిమ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం శాకిని డాకిని.. రెజీనా కసాండ్రా, నివేదా థామస్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తు న్నారు.. ఈచిత్రం ఈనెల 16న థియేటర్లలో విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. హీరో అడివి శేష్, దర్శకులు నందిని రెడ్డి, అనుదీప్, విమల్‌కృష్ణ ఈవేడుకలో అతిథులుగా పాల్గొ న్నారు.. అడివి శేష్ మాట్లాడుతూ, ఈచిత్రంలో రెజీనా, నివేధా వండర్‌ఫుల్‌గా నటించారన్నారు.. సునీతగారు మేజర్ మూవీలో హీరోయిన్‌కు మదర్‌గా చేశారన్నారు.. అయితే లెంగ్త్ కారణంగా సినిమాలో సీన్లు ఉంచటం కుదరలేదన్నారు.. ఇందులో ఇద్దరు అమ్మాయిలు చేయటం చాలా క్యూరియాసిటీని పెంచుతోందన్నారు.. థియేటర్లలో కలుద్దాం అన్నారు..

# 'కృష్ణ వ్రింద విహారి' టీం పాదయాత్ర



వెర్సటైల్ హీరో నాగశౌర్య హీరోగా అనీష్ ఆర్ కృష్ణ దర్శకత్వంలో ఐరా క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఉషా మూల్పూరి నిర్మిస్తున్న చిత్రం కృష్ణవ్రింద విహారి.. ఈచిత్రంతో షెర్లీ సెటియా టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది.. శంకర్ ప్రసాద్ మూల్పూరి ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. సెప్టెంబర్ 23న ఈచిత్రం విడుదల కానుంది.. తాజాగా విడుదలై ట్రైలర్ ట్రెండింగ్‌లోంది. ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఈచిత్రం యూనిట్ పాదయాత్రకు శ్రీకారం చుట్టింది.. సెప్టెంబర్ 14 నుంచి 18వ తేదీ వరకు వరుసగా తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, గుంటూరు, ఏలూరు, భీమవరం, రాజమండ్రి, కాకినాడ, వైజాగ్‌లో హీరో నాగశౌర్యతో పాటు యూనిట్ పాదయాత్ర నిర్వహించి ప్రేక్షకులు, అభిమానులను కలిసి సందడి చేయనుంది.. అలనాటి నటి రాధిక శరత్‌కుమార్ ఈచిత్రంలో కీలకపాత్రలో కన్పించనున్నారు.

# 'ఇట్లు' మూవీ టీజర్ లాంచ్

శ్రీజ ఆర్ట్స్, బాచిన వైష్ణవ్ చౌదరి ఫిల్మ్స్ పతాకాలపై అమీర్ ,ప్రణీత, దీపిక జంటగా పూదారి రాజాగౌడ్, పూదరి రాజశేఖర్ గౌడ్, బాచిన నాగేశ్వరరావు నిర్మాణంలో వస్తున్న సినిమా ఇట్లు... ఈ సినిమాకు పందిళ్లపల్లి రోషిరెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈచిత్రం త్వరలో విడుదల కానుంది.. ప్రసాద్ ల్యాబ్స్‌లో టీజర్‌ను విడుదల చేశారు.. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్, లయన్ సాయి వెంకట్,



టీజర్‌ను విడుదల చేశారు.. నటుడు కుప్పిలి శ్రీనివాస్, నిర్మాత తుమ్మల రామసత్యనారాయణ, ఉప్పల మెట్టయ్య, పెంచలస్వామి ట్రైలర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నటుడు నారాయణరావు, నటుడు అనిల్ బుజ్జిలతోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హీరో సుమన్ మాట్లాడుతూ, అన్నయ్య కృష్ణంరాజుగారి మరణం చాలా బాధాకరం అని అనాను.. తనతో మంచి బాండింగ్ ఉందని తెలిపారు.. ఇవాళ ఈ స్టేజ్‌పై ఉన్నానంటే ఆయన సలహాల వల్లే అన్నారు. ఈసినిమా విషయానికసొస్తే ఇది సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ అన్నారు. అందరినీ ఆకట్టుకుంటుందని అన్నారు. ఇందులో పోలీసు ఆఫీసర్ పాత్రలో నటించానని అన్నారు. దర్శకుడు స్టోరీని చాలా చక్కగా డిజైన్ చేశారన్నారు. చిత్ర నిర్మాత పూదరి రాజశేఖర్‌గౌడ్, మరో నిర్మాత ఎ.లింగం., చిత్ర దర్శకుడు పందిళ్లపల్లి రోశిరెడ్డి, హీరో అమీర్ తదితరులు మాట్లాడారు.

# 'లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్'



వినోదంతో కూడిన వైవిధ్యమైన చిత్రాలు రూపొందిస్తూ, విలక్షణమైన కథాంశాలను ఎంచుకుంటూ తనకంటూ ఒక మార్కను సంపాదించుకున్నారు దర్శకుడు మేర్లపాక గాంధీ, తన సినిమాలన్నింటిలో వినోదం ప్రధానంగా ఉండేలా చూసుకుంటారు. ప్రస్తుతం ఆయన కొన్ని సూపర్‌హిట్ లను సాధించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ ప్రామిసింగ్ హీరో సంతోష్ శోభన్‌తో లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.. సంతోష్ హీరోగా నటించిన సూపర్‌హిట్ ఏక్‌మినీ కథ కు మేర్లపాక గాంధీ కథ, స్క్రీన్‌ప్లే అందించినందుకు వారి క్రేజీ కలయికలో వస్తున్న రెండో చిత్రమిది.. యూనిక్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న లవ్ అండ్ ఎంటర్‌టైనర్‌లో సంతోష్ శోభన్‌కు జోడీగా ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. బ్లాక్‌బస్టర్ హిట్ శ్యామ్‌సుందరాయ్‌ని అందించిన వెంకట్ బోయనపల్లికి చెందిన నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి అముక్త క్రియేషన్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది... ఇటీవలే విడుదలైన ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్, టైటిల్‌కు మంచి స్పందన వచ్చింది. హీరో,.హీరోయిన్ లుక్ సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి నెల్లూరు సుదర్శన్ పస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నారు.

# వేల బతుకుల్లో వెలుగులు..



**'చదువుకుంటేనే ఈ లోకంలో నిలవగలం'.. ఈ విషయం అనన్యకు చిన్నతనంలోనే అర్థమైంది. అందుకే ఎన్ని కష్టాలు ఎదురైనా చదువు కొనసాగించింది. అయితే ఆ అభివృద్ధి తనకే పరిమితం అవకూడదనుంది. తన వాళ్లందరికీ చేరాలనుకుంది. వేల బతుకుల్లో వెలుగులు నింపుతోన్న ఓ గిరిజన మహిళ స్ఫూర్తి కథనమిది..**

సరైన ఆహారం, తాగునీరు, రవాణా సదుపాయాలు.. వంటి కనీస అవసరాలూ తెలియని ప్రాంతం అనన్య పాల్ దొద్మనీ వాళ్లది. కాలిబాటన కొన్ని కిలోమీటర్లు వెళితే కానీ చదువు సాధ్యం కాదు.కానీ ఇదే తమ నుదుటి రాతను మార్చే మార్గమని అనన్యకు చిన్నతనంలోనే అర్థమైంది. అందుకే కష్టపడి చదివేది. ఈమెది అసోంలోని ఓ చిన్న గిరిజన గ్రామం. ఓసారి వాళ్ల నాన్నని ఎవరో కిడ్నాప్ చేశారు. అయిదు రోజులు చిత్రహింసలు పెట్టారు. తర్వాత ఆయన తప్పించుకొని ఇంటికొచ్చినా.. ఆ వారం రోజులూ ఆమె కుటుంబం ఆయన ఆచూకీ తెలియక నరకమే చవి చూసింది. తనకే కాదు చుట్టూ ఉన్నవాళ్లకీ ఏం చేయాలో, ఎవరిని సాయమడగాలో తెలియని పరిస్థితి. అప్పుడే అనన్యకి తన ప్రజల్లో మార్పు తీసుకురావడం ఎంత అవసరమో అర్థమైంది.

**12 ప్రాజెక్టులు...** ఎనిమిదో తరగతి నుంచే చుట్టుపక్కల పిల్లలకు చదవడం, రాయడం లెక్కలూ నేర్పించేది. కాలేజీకొచ్చాక కొన్ని ఎన్‌జీఓలతో చేయి కలిపి పిల్లలకు బోధన, చేతి వృత్తుల్లో శిక్షణ ఇప్పించేది. పర్యావరణ హిత మెన్‌స్ట్రువల్ ఉత్పత్తులు వాడేలా చేయడమే కాదు.. వాళ్లతో వాటిని తయారుచేయించి అమ్మించేది. నిధులు సేకరించి చుట్టుపక్కల గ్రామాల్లో లెర్నింగ్ సెంటర్లు, టాయిలెట్లు, విద్యుత్ సదుపాయాల్ని కల్పించింది. తన కృషితో ప్రేరణ పొంది కొంతమంది యువకులు ఆమెతో చేతులు కలిపారు. అందరూ కలసి కూర్చుని చర్చించుకొని సమస్యల్ని పరిష్కరిస్తుంటారు. 2019లో 'ట్రైబల్ కనెక్ట్' ఎన్‌జీఓను ప్రారంభించింది. అన్నపూర్ణ, లల్లి, గ్యాన్, హ్యాపీ ఫుడ్‌బాక్స్, వింగ్స్.. ఇలా 12 ప్రాజెక్టులను నిర్వహిస్తోంది. వృద్ధులకు దన్నుగా ఉండటం, ఆడపిల్లలకు చదువు, వయోజన విద్య, పిల్లలకు నాణ్యమైన ఆహారం. ఇలా ఒక్కో అవసరాన్ని ఇవి తీరుస్తాయి. 'ప్రభుత్వమే సాయం చేయాలని కూర్చుంటే పనులు ముందుకు సాగవని తెలుసు. అలాగని నేనో పరిపూర్ణ మహిళనని అనను. నాకూ తెలియనవి చాలానే ఉన్నాయి. కానీ ఏదో ఒకటి చేసుకుంటూ వెళితే కనీసం ఉన్నచోట నుంచి కొంచెమైనా ముందుకు వెళతామన్న ఆశ నాది. ఆ ఉద్దేశంతోనే నాకు తోచింది చేసుకుంటూ వెళ్లా. అయితే చేసే పని పరిపూర్ణంగా ఉండాలని నమ్ముతా. ఆ తీరు వల్లే ఈశాన్య రాష్ట్ర సరిహద్దుల్లో 150 లెర్నింగ్ సెంటర్లు, దేశవ్యాప్తంగా 80 వేల గిరిజన మహిళలకి పర్యావరణ హిత మెన్‌స్ట్రువల్ ఉత్పత్తుల తయారీలో శిక్షణ వంటివి సాధ్యమయ్యాయి. నా సేవల్ని కర్ణాటక, పశ్చిమ్ బంగాల్లోని గిరిజన గ్రామాలకీ విస్తరించా'నంటే అనన్య సైకాలజిస్ట్. తన జీతంలో అధిక శాతం సేవాకార్యక్రమాలకే ఉపయోగిస్తోంది. ఈమె సేవలు మెచ్చి ప్రభుత్వం, ఐక్యరాజ్య సమితి కర్మవీర్ చక్ర పురస్కారాన్ని చ్చింది. నేర్వాలంటే నిరంతరం నేర్చుకోవడమే మార్గమనే ఈమె ఇప్పటికీ దాన్ని కొనసాగిస్తూనే ఉంది. గిరిజనులందరికీ ఉత్తమ జీవితాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఈమె జీవితం స్ఫూర్తిదాయకమే కదూ! ❑

# వ్యర్థాలతో అందానికి అనర్థం..



**కొంత మహిళలకు మొటిమలు మొదలయ్యాయి. చర్మమంతా పొడారింది. ఆకలి తగ్గింది. ఇవన్నీ జీవక్రియల వేగం తగ్గిందని చెప్పే సంకేతాలు అంటున్నారు నిపుణులు. ఈ సమస్య హార్మోన్ల అసమతుల్యతకూ కారణమవుతుందని, అనర్థాలుగా మారే శరీరంలోని ఈ వ్యర్థాలను ఎప్పటికప్పుడు బయటకు పంపితేనే అందం, ఆరోగ్యమని చెబుతున్నారు.**

తరచూ అతిగా తినడం, వేపుళ్లకు ప్రాముఖ్యత నివ్వడంతోపాటు నీటిని తక్కువగా తీసుకోవడంవల్ల శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఎక్కువసార్లు కాఫీ, టీ తాగడం, పగటిపూట నిద్రపోవడం, అతి చల్లని, ఉడికించని ఆహారాన్ని తీసుకోవడం వంటివి ఈ సమస్యను దరిచేస్తాయి. ఆహారాన్ని బాగా నమిలి తినకపోతే జీర్ణవ్యవస్థ సామర్థ్యం తగ్గుతుంది. దీంతో వ్యర్థాలు బయటకు వెళ్లకుండా శరీరంలో పేరుకుపోతాయి. ఇవి చర్మాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అధికబరువుకు కారణమవుతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ముందుగా ప్రాసెస్ట్ ఫుడ్, నూనెపదార్థాలకు దూరంగా ఉండాలి. రోజుకి ఏడెనిమిది గ్లాసుల గోరువెచ్చని నీటిని తాగడం అలవరుచుకోవాలి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా, చర్మాన్ని తేమగా మారుస్తుంది.

**వంటలో...** మసాలా దినుసులను నువ్వులనూనెలో దోరగా వేయించిన తర్వాతే వంటల్లో వినియోగించాలి. కూరగాయలు, పప్పుదినుసులు లేదా ఆకుకూరలు బాగా ఉడికిన తర్వాతే మిగతా వంట దినుసులు వేయడం మంచిది. పసుపు, ధనియాలపొడి, అల్లం వంటివి వంటల్లో విరివిగా వాడటంవల్ల జీవక్రియల వేగం పెరుగుతుంది. ఉదయం, సాయంత్రం తాజా పండ్లకు ప్రాధాన్యతనివ్వాలి. అలాగే అతిచల్లని నీరు జీర్ణాశయంలో ఆమ్లాల ఉత్పత్తిని బలహీనం చేసి జీర్ణశక్తిని తగ్గిస్తుంది. అలాకాకుండా గోరువెచ్చని నీటికి, అప్పటికప్పుడు వండిన వేడి పదార్థాలకు ప్రాధాన్యతనిస్తే శరీరంలో వ్యర్థాలు పేరుకోకుండా ఉంటాయి. ప్రతిరోజు అరగంటసేపు చేసే నడక, వ్యాయామంతో శరీరంలోని వ్యర్థాలు చెమట రూపంలో పోతాయి. కంటినిండా నిద్ర జీవక్రియలను సక్రమంగా జరిగేలా చేస్తుంది. ఆహారవిధానాలతోపాటు జీవనశైలిలో ఈ తరహా మార్పులు చేసుకుంటే నిండైన ఆరోగ్యం సొంతమవుతుంది. ❑

# కాజూ చికెన్



**కావలసిన పదార్థాలు:** చికెన్ (బోన్‌లెస్): ఒక కప్పు, జీడిపప్పు, పావుకప్పు, శెనపిండి రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్, మైదా, ఒక టేబుల్ స్పూన్ చొప్పున, పచ్చిమిర్చి: రెండు , కారం రెండు టీస్పూన్లు, పసుపు: పావు టీస్పూన్, ఉప్పు తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్ : అర టీస్పూన్, మిరియాల పొడి: పావు టీ స్పూన్, తరం మసాలా, పావు టీసూప్పున్, నూనె: సరిపడా, కరివేపాకు, కొత్తిమీర కొద్దిగా, ఫుడ్ కలర్: చిటికెడు

**తయారీ విధానం :** ముందుగా చికెన్‌ను బాగా కడిగి చిన్నచిన్న ముక్కల్లా కోసు కోవాలి. గిన్నెలో చికెన్, చికెన్, బీడి పప్పు, శెనపిండి, మైదా, కార్న్‌ఫ్లోర్, తురిమిన పచ్చిమిర్చి, కారం మిరియాల పొడి, అల్లం వెల్లుల్లి పేస్ట్ పసుపు, ఉప్పు, గరం మసాలా, ఫుడ్‌కలర్ వేసి బాగా కలిపి అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక చికెన్ మిశ్రాన్ని విడివిడిగా వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. పై నుంచి కరివేపాకు, కొత్తిమీర తురుము చల్లుకుంటే కరకరలాడే కాజూ చికెన్ పకోడి సిద్ధం. ❑

# అత్తాకోడళ్లు స్నేహంగా..



**కుటుంబ బాంధవ్యాల్లో అత్తాకోడళ్లది కొంచెం జటిలం. పిల్లీ ఎలుకల్లా గోడవపడతారని, ఉప్పునిప్పుల్లా చిటపట లాడతారని బోల్డన్ని వెక్కిరింతలూ వ్యంగ్యక్తు ఉన్నాయి. ఆ కోవకి చెందకుండా తల్లీబిడ్డల్లా ప్రేమగా, స్నేహంగా ఉండటం. కొందరు పిండి చేయడం, సముద్రాన్ని తోడిపోయడం అంత కష్టకాదు కానేకాదు. అందుకు మనోవిశ్లేషకులు సూచిస్తున్న ఈ సూత్రాలు పాటిసే**

- అత్తాకోడళ్లు ఇద్దరివీ చిన్న పరిస్థితులూ మనస్థితులూ అవడం వల్ల ఆలోచనలో.అలవాట్లలో తేడాలుండటం సహజం ముఖ్యంగా వంటావార్పూ, ఇల్లు సర్దడం లాంటి పనుల్లో కోడలి అలవాట్లను ఖండించబోతుంది లేదా సరి చేయబోతుంది అత్తమ్మ. ఆ మాత్రానికి వాదించడమో, కించ పడటమో కాకుండా వయసు పెద్ద అయ్యి నచ్చజెప్తే సరిపోతుంది.
- అవతలి వారి చర్యల కంటే మన ప్రతిచర్యల వల్లే కోపతాపాలు పెచ్చరిల్లుతాయి. ఒకవేళ అత్తగారు చెప్పింది సరికాదనిపిస్తే అందుకు రాద్ధాంతం చేసే బదులు శాంతంగా అభిప్రాయాం చెబితే ఆవిడ కూడా తన మనిషి అనే భావన కలగదు కదా!
- అందాకా తనచుట్టూ తిరిగిన కొడుకు కోడలికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో..ఏదో మిషంమీద కోపతాపాలు వ్యక్తం చేసి ఉండొచ్చు. ఆదేం శాశ్వతం కాదు.చిన్నపాటి ఉక్రోషమేనని అర్థం చేసుకుంటే సానుభూతి కలుగుతుందే తప్ప ద్వేషం కాలగదు. నిజానికి ఆలాంటి పరిస్థితి తలెత్తకుండా ఇద్దర్నీ సమంగా చూసుకోవాల్సిన బాధ్యత కొడుకుది. కాస్తంత సర్దుకుపోతే చాలు వాతావరణం కలుషితం కాదు.
- వయసు రీత్యా వచ్చే చిన్న చిన్న చాదస్తాలకు అగ్రం తెచ్చేసుకుని బీభత్సం సృష్టిచ కూడదు. అత్తను మామాలను అమ్మానాన్నలూ అనుకుని చూడండి. అత్తగారిలో తక్షణం మార్పొస్తుంది. తానూ ఒకనాటి కోడలినేనని గుర్తుచేసుకుని ఆత్మీయ సంబంధాన్ని కొనసాగిస్తుంది.
- పనంతా అత్తగారే చేయాలనుకుంటే ఆ దౌర్జన్యంతో మీమీద ప్రేమ ఇంకపోతుంది. వయసు పెరిగేకొద్దీ ఓపిక తగ్గుతుంది కనుక తేలికైన పనులే చేయనివ్వండి కొన్ని భర్తకూ అప్పగిస్తే ఎవరికీ భారమనిపించదు. ❑



# సౌకర్యాన్ని అందించే ఫ్లోర్ సోఫా..

**ఒకే ఫర్నిచర్ భిన్న రకాలుగా ఉపయోగపడాలి.. ఈ తరహా డెకార్‌కి ఈ మధ్య ప్రాధాన్యం పెరిగింది. ఆ కోవలోకే వస్తుందీ ఫ్లోర్ సోఫా.. ఇంట్లో ఏ గదికైనా నప్పేస్తుంది.**

- ముందుగదిలో కిటికీ పక్కగా ఫ్లోర్‌సోఫా గదికి ప్రత్యేక అందాన్ని తెస్తుంది. పనయ్యాక కాళ్లు చాపుకొని సాగిల పడి కూర్చొంటే హాయిగా అనిపిస్తుంది. ఇంకా ఖాళీ సమయాల్లో టివి చూడటానికి లేదా అందరూ సరదాగా కాఫీ తాగడానికీ ఇది చాలా అనుకూలం. కిటికీకి వేసే పరదాల వర్ణంలోనే కుషన్స్ కవర్లుండేలా చూసుకుంటే చూడచక్కగా ఉంటాయి. కిటికీ నుంచి వచ్చే వెలుతురు, దీని పక్కగా చిన్న బల్లపై ఉంచే ఇండోర్ మొక్కలు ఫ్లోర్‌సోఫాను ఆకర్షణీయంగా కనబడేలా చేస్తాయి.
- చిన్న బెడ్ అవసరం ఉన్నవారూ దీన్ని ఎంచుకోవచ్చు. పొడవైన, లేదా చతురస్రాకారంలో ఉండే కుషన్స్ సర్ది వాటికి పూలడిజైన్ల ప్రింట్‌లున్న కవర్లను గది గోడలకు సరిపోయేలా ఎంచుకుంటే చాలు. కూర్చోడానికే కాదు పుస్తకం చదువుకోవడానికీ నిద్రపోవడానికీ కూడా పనికొస్తుంది.
- బాల్కనీలో మొక్కల పక్కగా పొడవుగా ఉండేలా ఫ్లోర్ సోఫాను అమర్చుకుంటే సాయంత్రం సమయాల్లో కూర్చుని విశ్రాంతి తీసుకోవడానికి సౌకర్యంగా ఉంటుంది. సరదాగా ఇంటిల్లిపాదు ఒకేచోట కాసేపు కూర్చోవడానికి అనువుగా ఉంటుంది. దీనిపై రెండుమూడు కుషన్లు, వీటికి ముదురు వర్ణాల్లో ఎంబ్రాయిడరీ చేసిన కవర్లతోపాటు, ఈ సోఫా వెనుకవైపు గోడకు చిత్రలేఖనాలు, డ్రైఫ్లవర్స్‌ను అందంగా సర్దిదతే చాలు. మీ బాల్కనీ కొత్తగా మారిపోతుంది. ❑

# వెనిగర్‌ని రోజూ తీసుకుంటే..



**ముఖంపై యాక్నె తగ్గడం లేదు.. పిసిఓస్ వేధిస్తోంది. బరువు తగ్గే దారేలేదా? ఈ సమస్యలకు పరిష్కారం మన వంటింట్లోనే ఉంది యాపిల్ సిడార్ వెనిగర్ రూపంలో. అదెలానో తెలుసుకోవాలని ఉందా? ..**

- పిపిఓఎస్ సమస్యతో బాధపడుతున్నారా? అయితే రోజూ ఉదయాన్నే ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో కొద్దిగా యాపిల్ సిడర్ వెనిగర్‌ని కలిపి తాగి చూడండి. ఇది హార్మోన్ సమస్యల్ని నియంత్రిస్తుంది. నెలసరులు క్రమంగా రావడానికి సహకరిస్తుంది. మెనోపాజ్, ప్రీమెనుస్ట్రువల్ సమస్యల నుంచీ యాపిల్ సిడర్ ఉపశమనాన్ని ఇస్తుంది.
- బరువు తగ్గాలా? అయితే ఆపిల్ సిడార్ వెనిగర్‌ని తీసుకోండి అంటున్నారు నిపుణులు. ఎన్నో అధ్యయనాలూ దీన్ని రుజువు చేశాయి. ఆహారం లేదా నీటిలో కలుపుకొని ఈ వెనిగర్‌ని తీసుకుంటే చాలాసేపటి వరకూ ఆకలి అనిపించదట. దీంతో తీసుకునే కేలరీల సంఖ్యా తగ్గుతుంది. అలా బరువు తగ్గడానికి కారణముతుంది.
- చర్మ పొడిబారడం, ఎగ్జిమా వంటి సమస్యలున్న వారికి ఈ వెనిగర్ మంచి ప్రత్యామ్నాయమట. యాక్నేకి వ్యతిరేకంగానూ పోరాడుతుంది.
- దీనిలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలెక్కువ. అందుకే దీన్ని ఆహారాన్ని నిల్వ చేయడంలో ఎక్కువ వాడతారు. దీన్ని రోజూ తీసుకుంటే సూక్ష్మక్రిములతో పోరాడి, మనల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది చర్మ సమస్యల్నీ దూరంగా ఉంటుంది.
- రక్తంలో చక్కెరల స్థాయిని క్రమబద్ధం చేయడంలో సాయపడుతుంది. అందుకే మధుమేహులనీ దీన్ని రోజు తీసుకోమంటారు.
- జీర్ణక్రియ సాఫీగా సాగితేనే ఎవరైనా ఆరోగ్యంగా ఉండగలిగేది. జీర్ణ సంబంధిత సమస్యలకూ ఇది బెక్ చెప్పగలదు అజీర్తి, మల, బద్ధకం, గ్యాస్ పట్టేయడం లాంటివి అనిపిస్తే ఓ గ్లాసుల టేబుల్ స్పూను ఆపిల్ సిడార్ వెనిగర్ కలుపుకొని తాగడం వెంటనే సమస్య దూరమవుతుంది.
- రోజూ ఉదయాన్నే గ్లాసు నీటికి 1-2 టేబుల్ స్పూన్ల ఆపిల్ సిడార్ కలిపి తీసుకోవడం అలవాటు చేసుకోండి. అయితే సేంద్రియ పద్ధతిలో రూపొందించిన వెనిగర్ తీసుకుంటేనే ప్రయోజనకరం అందుకే కొనే ముందు దీన్ని సరి చూసుకోవడం మంచిది. ❑

# పదోన్నతి కోసం..



**పనికి గుర్తింపే కాదు.. మరింత ఉత్సాహంగా ముందుకు సాగేలా చేసే అస్త్రం ప్రమోషన్. అందుకే ప్రతి ఉద్యోగీ దానికోసం ఎందురు చూస్తుటారు. మీరూ దాని కోసం ఎందురు చూస్తున్నారా కొన్ని అంశాలపై దృష్టి పెట్టాలి మరి.**

- ఒకటి రెండుసార్లు బాగా చేశావని అనిపించుకోవడంతో సరిపోదు. ఏడాది పొడవునా మీ ప్రదర్శనను అంచనా వేస్తారు. కాబట్టి నిరంతరం మెరుగైన ప్రదర్శనపై దృష్టి పెట్టండి. ఇంకా కొత్త సవాళ్లు, ప్రాజెక్టులు చేయడానికి సిద్ధంగా ఉండండి.
- చిన్న చిన్న ప్రశంసలు, సర్టిఫికెట్లు, అవార్డులు, చాలామంది వీటినో చిన్న అంశాలుగానేపరిగణిస్తారు. కానీ ఇవీ మిమ్మల్ని ప్రమోషన్ రేసులో నిలబెట్టేవే! కొన్నిసార్లు ఏ కారణం చేతైనా వస్తుందనున్న పదోన్నతి రాకపోతే మీ పై అధికారికి మీ పనితీరును గుర్తుచేయడంలోనూ, నేనూ అర్హురాలినే అని చెప్పడంలోనూ ఇవి సాయపడతాయి.
- మనకు ఇంటి వద్ద బోలెడు పనులు, బాధ్యతలు దీంతో సమయానికి ఇచ్చిన పని ఉహించుకొని వెళితే చాలా అన్న ధోరణి ఉండటం సహజమే. అందుకోసమని కొత్త బాధ్యతలు స్వీకరించడానికి వెనకాడతారు. అయితే అది మీరు చేయలేరన్న సంకేతాన్నివ్వొచ్చు. అలాంటప్పుడు పదోన్నతికి ఆస్కారమేది? పదోన్నతి అంటేనే అదనపు బాధ్యతం. మీకు చేయగలను అన్న నమ్మకమున్న ఏ పనైనా నిరభ్యంతరంగా ఎదురెళ్లి స్వీకరించండి.
- సహోద్యోగేల్లో స్నేహితులుండటం మామూలే. కానీ మీతో ఏకీభవించలేదని మాత్రం మిగతావాళ్లలో దూరంగా ఉండిపోవద్దు ప్రదేశంలో సంబంధబాంధవ్యాలూ కెరియర్‌లో మీ ఎదుగుదలపై ప్రభావం చూపుతాయి. కాబట్టి, అందరితో స్నేహంగా మెలగండి. ఏ విషయంలోనైనా అభిప్రాయ బేదాలొచ్చినా వెంటనే పరిష్కరించుకోండి. ఏదీ వ్యక్తిగతంగా తీసుకోవద్దు.
- ఇది వరకే ప్రమోషన్లు అందుకున్న వారిని దగ్గరగా గమనించండి. వాళ్ల వ్యక్తిత్వం విజయాలు అలవాట్లు అన్నింటినీ పరిశీలించండి. అందరితో కలిసిపోవడం, అవసరమైన వారికి అడగకుండానే సాయమందించడం, పైవాళ్లతో అనుబంధం. ఇలా ఏదైనా అవ్వొచ్చు. వాటిని మీరూ అనుసరిస్తే సరి. కెరియర్ పరంగా ముందుకు సాగడానికి ఏం చేయాలో తెలుస్తుంది. ❑

## చెలి చిట్కా



కొబ్బరిచిప్ప నుంచి కొబ్బరి సులభంగా రావాలంటే.. చిప్పని కాసేపు గ్యాస్ మంటపై అన్నివైపులా దోరగా కాల్చి చూడండి.

## ఆధ్యాత్మికం

# జ్ఞాన మార్గం !



ధ్యానం మన మనసుకు ప్రశాంతత చేకూరుస్తుంది. ధ్యానంఒక జ్ఞాన మార్గం మానవుడు ప్రతి నిత్యం తన దైనందిక పయనంలో ఈ ధాన్యం గురించి కాస్త సమయం కేటాయించాలి. శాశ్వతం కాని ఈ దేహం పై మోహం ఎందులకు? ఈ శరీరం పరుల సేవకే అంకితం అన్న విషయం ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ధ్యానం ఇహలోక పరమార్థం గురించి తెలియజేస్తుంది. మనిషిలో దాగివున్న ఒక విగూఢమైన శక్తిని ధ్యానం ద్వారా మనకు బోధ పడగలదు. ధ్యానం వలన మన శరీరంలో అజ్ఞానం సంపూర్ణంగా తొలగిపోతుంది. విజ్ఞాన కాంతులు ప్రసరిస్తాయి. మనలో ఏవో తెలియని నూతన శక్తి ఈ ధ్యానం ద్వారా మనకు లభిస్తుంది. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస లగ్నం చేయడమే. ధ్యానం ద్వారా మనిషి సపరిపూర్ణస్థితికి చేరుకుంటాడు. హృదయం నందనవనం కాగలదు శ్రీకృష్ణుడు తన దివ్యమైన గీతా ఉపదేశంలో అర్జునుడికి ఈ ధ్యానం గురించి కూడా ఒక అధ్యాయనంలో వివరించడం జరిగింది. మానవ జీవితం సమస్యల వలయం ఈ సమస్యల చికాకు నుండి బయట పడేందుకు ధ్యానం ఎంతో ఉపయోగపడుతుంది. బుద్ధబగవానుడు ధ్యానం దాౠప్రశాంతత కల జీవితం పొందిన అనుభూతిని మనకు తన బౌద్ధ మార్గం ద్వారా ప్రబోధిస్తాడు. ఆ పరమార్థం గ్రహించిన వారికి ఈ పరమ సత్యం తెలియగలదు అందుకే ధ్యానం గురించి అవగాహన అందరికీ అవసరం.

ధ్యానంలో పర మార్థం గ్రహిం చిన మహ నీయులు ఎందరో మహా మునులు కాగలిగారు. ఎందరో ధ్యాన జిజ్ఞానులు అందరికీ వందనాలు మహాభక్తుడు ధ్రువుడు ధ్యానం ద్వారా శ్రీ మహావిష్ణువుని ప్రసన్నం చేసుకోగలిగాడు. ఆత్మ జ్ఞానం కోసం ధ్యానం యొక్క పరమార్థం గ్రహించడం ఎంతో అవసరం. ధ్యాన పరమార్థం గ్రహించిన మహనీయుడు రమణ మహర్షి ఈ లోకానికి అందించిన సందేశం మౌన సిద్ధాంతం మరువలేనిది.

- ఎల్ ప్రఫుల్ల చంద్ర.

ఆట

# ట్విట్టర్ ఫాలోయర్లలో కూడా కోహ్లీ కింగ్!



## 50 మిలియన్లకు పెరిగిన ఫాలోయర్లు

**న్యూఢిల్లీ:** భారతమాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ ఖాతాలో మరో రికార్డుచేరింది. ఇటీవల ముగిసిన ఆసియా కప్‌లో సెంచరీ బాది ఫామ్‌లోకి వచ్చిన కోహ్లీ 1020 రోజుల శతక నిరీక్షణకు తెరదించాడు. దాంతో ఆతని క్రేజ్‌మరింతగా పెరిగింది. కోహ్లీకి ట్విట్టర్ ఫాలోయర్ల సంఖ్య తాజాగా 50 మిలియన్లకు చేరింది. ఇప్పటివరకూ క్రికెట్‌ప్రపంచంలో ఏ క్రికెటర్‌కీ కూడా ట్విట్టర్‌లో ఇంతమంది ఫాలోయర్లులేరు. 2019నుంచి ఈ ఏడాది సెప్టెంబరు 8వరకూ కోహ్లీ మూడెంక్ల స్కోరురేఉ నమోదుచేయలేకపోయాడు. అయినా కూడా ఆతనిగురించి ట్విట్టర్‌లోచర్చ జరుగుతోంది. కోహ్లీసెంచరీ సాధించి వెయ్యిరోజులయిందంటూ ట్విట్టర్‌లో ఇంగ్లండ్, పాక్ అభిమానులు ట్రోల్‌చేసినపుడు భారత అభిమానులు ఆతనికి అండగా నిలిచారు. అయితే ఎట్టకేలకి ఫామ్ అందుకున్న విరాట్‌కోహ్లీ సెంచరీ బాదగానే అభిమానులు ట్వీట్లతో ట్విట్టర్‌షేక్ అయింది. దాంతో ఆతని ఫాలోవర్లసంఖ్యకూడా ఒక్కసారిగాపెరిగింది. ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీ ఫాలోవర్ల సంఖ్య ఇప్పటికే 211 మిలియన్లు దాటిపోయింది. ప్రపంచంలో అత్యధికమంది ఫాలో అవుతున్న మూడో క్రీడా పర్సన్‌గా కోహ్లీ ప్రస్తుతం నమోదయ్యాఆడు. కోహ్లీకంటేముందు క్రిస్టియానో రొనాల్డో 4.5 కోట్లుతో ఉంటే లియోనల్‌మెస్సీ 3.33 కోట్లతో రెండోస్థానంలో ఉన్నాడు.



# ఓపెనర్లుగా రోహిత్, కోహ్లీలే బెటర్!

## టి20 ఓపెనర్లపై రోహన్‌గవాస్కర్

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌కి భారత్‌జట్టు కొత్త ఓపెనింగ్‌జోడీతో బరిలోకి దిగాలని మాజీ క్రికెటర్ రోహన్ గవాస్కర్‌సూచించాడు. వచ్చేనెల 16 నుంచి నవంబరు 13వరకూ ఆస్ట్రేలియా గడ్డపై టి20 ప్రపంచకప్‌జరగనుంది. ఈ మెగా టోర్నీకోసం 15 మందితో కూడిన జట్టును సోమవారం సాయంత్రం భారత సెలక్టర్లుప్రకటించారు. ఈ టీమ్‌లోకి ఓపెనర్లుగా రోహిత్‌శర్మ కెఎల్‌రాహుల్ ఎంపికయ్యారు. కానీ రోహిత్‌శర్మతోకలిసి విరాట్‌కోహ్లీ ఓపెనర్‌గా ఆడితే బాగుంటుందని రోహన్ అభిప్రాయపడ్డాడు. కోహ్లీ ఓపెనర్‌గా ఆడటం మంచి ఆప్షన్ అని టి20ల్లో ఆతడి సగటు 55.57కాగా స్ట్రైకరేట్ 160కిపైగానే ఉంది. అన్నింటికీమించి ఆతడు చివరిగా ఓపెనర్‌గా ఆడిన టి20 ఇన్నింగ్స్‌లో అజేయంగా 122పరుగులుచేసాడని, కోహ్లీ ఓపెనర్‌గా కూడా సత్తా చాటగలడని ఈ రికార్డులే చెపుతున్నాయి. గతంలో కోహ్లీకూడా స్వయంగా తాను ఓపెనర్‌గా ఆడతానని చెప్పాడు. ఐపిఎల్‌లోకొన్ని మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా వచ్చి రాణించాడు. ఒకవేళ టి20 వరల్డ్‌కప్‌లో కోహ్లీ ఓపెనర్‌గా ఆడితే అపుడు సూర్యకుమార్ యాదవ్ నెంబర్3గా వస్తాడని రోహన్ గవాస్కర్‌చెప్పాడు. ఆసియా కప్ 2022లోభాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చిన కోహ్లీ 61 బంతుల్లోనే 12 ఫోర్లు, ఆరుసిక్స్‌లసాయంతో అజేయంగా 122 పరుగులుచేసాడు. 1020 రోజులతర్వాత కోహ్లీనమోదుచేసిన తొలిసెంచరీ ఇదేకాగా అంతర్జాతీయ టి20ల్లో భారత్ తరపున అత్యధికస్కోరుచేసిన బ్యాటర్‌గాను కోహ్లీనిలిచాడు. టి20ల్లో విరాట్‌కోహ్లీ ఓపెనర్‌గా ఆడితే అప్పుడు కెఎల్‌రాహుల్‌కి జట్టుస్థానం ప్రశ్నార్థకంగా మారుతుంది.

# సౌరాష్ట్ర మాజీ వికెట్ కీపర్ మృతి

**అహ్మదాబాద్:** సౌరాష్ట్ర, గుజరాత్ జట్ల మాజీ వికెట్‌కీపర్ జస్వంత్ బక్రానియా 74వ ఏట కన్నుమూసారు. గడచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బెంగళూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాసవిడిచారు. సౌరాష్ట్రక్రికెట్ అసోసియేసన్ ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించింది. 1970 నుంచి 1983 మధ్య బక్రానియా సౌరాష్ట్ర, గుజరాత్ తరపున 56 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడారు. ఆతని కెరీర్‌లో 3137 పరుగులతోపాటు ఐదు సెంచరీలుకూడా సాధించారు. అదేవిధంగా కూడా 51 క్యాచ్‌లు 12 స్టంపౌట్‌లు కూడా తన కెరీర్‌లో ఉన్నాయి. జస్వంత్‌భాయ్‌మృతిపట్ల సౌరాష్ట్రక్రికెట్ అసోసియేషన్ సంతాపం ప్రకటిస్తోందని, ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు అసోసియేషన్ ఒకప్రకటన విడుదలచేసింది.



# టి20 ప్రపంచకప్‌కు నమీబియా జట్టు ఇదే

**విండ్‌హాక్:** టి20 ప్రపంచకప్‌కోసం 16 మంది సభ్యులతోకూడిన జట్టును నమీబియా క్రికెట్‌బోర్డు మంగళవారం ప్రకటించింది. ఈ జట్టుకు గెర్హార్డ్ ఎరాస్మస్ సారథ్యం వహిస్తాడు. నమీబియా యువబ్యాటర్లు లోహన్ లౌరెన్స్, దివాన్ లా కాక్, పేసర్ తంగే లుంగమేని తొలిసారిగా టి20 ప్రపంచకప్‌లో పాల్గొంటున్నారు. గత ఏడాదియుఎఇ వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్‌లో నమీబియా అద్భుత ప్రదర్శన చేసింది. శ్రీలంక, నెదర్లాండ్స్, ఐర్లాండ్ వంటి జట్లను ఓడించి టి20 ప్రపంచకప్ 2021లో సూపర్12 దశకు నమీబియా చేరింది. సూపర్12లో తమ పోరాటపటిమతో అందరినీ నమీబియా ఆకర్షించింది. ఇక టి20 ప్రపంచకప్ 2022 రౌండ్‌వన్‌లో గ్రూప్‌ఎలో శ్రీలంక నెదర్లాండ్స్ యుఎఇ వంటిజట్లతో నమీబియా తలపడుతుంది. కాగా ఈ ఏడాది టి20 ప్రపంచకప్ ఆస్ట్రేలియా వేదికగా జరగనున్న సంగతి తెలిసిందే. నమీబియా జట్టులో కెప్టెన్ గెర్హార్డ్‌తోపాటు జెజెస్మిత్, దివాన్ లాకాక్, స్టీఫెన్ బార్డ్, నికోల్ లాఫ్టీ ఈటన్, జాన్‌ఫ్రైలింక్, డేవిడ్ వైస్, రూబెన్‌ట్రంపెల్‌మాన్, జేన్‌గ్రీన్, బెర్నార్డ్ స్కోల్జ్, టాంగెని లుంగమేని, మైఖేల్ వానలింగేన్, బెన్‌షికోన్‌గోస్ట్, లోహన్ లౌరెన్స్, హెలావో యాఫ్రాన్స్ సభ్యులుగా ఉన్నారు.



# సంజుశాంసన్ చేసిన తప్పేమిటి?

## దేశ విదేశీ మాజీల రుసరుసలు



**ముంబై:** టి20 ప్రపంచకప్ 2022కోసం ఎంపికచేసిన భారతజట్టులో సంజుశాంసన్‌కు చోటివ్వకపోవడంపై అటు విదేశీక్రికెటర్లతోపాటు స్వదేశంలోని మాజీ హెడ్‌కోచ్‌కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు. మాజీ హెడ్‌కోచ్ చేసిన సూచనలను కూడా సెలక్టర్లు పట్టించుకోలేదని తెలుస్తోంది. మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి ఆస్ట్రేలియా పిచ్‌లపై సంజు నిలకడగా రాణించగలడని చెప్పుకొచ్చినసంగతి తెలిసిందే. అలాగే పాక్‌క్రికెటర్ డానిష్ కనేరియా కూడా సంజును ఎంపికచేయకపోవడంపై తీవ్ర అంసతృప్తి వ్యక్తంచేసాడు. రిషబ్‌పంత్; దినేశ్‌కార్తీక్‌ని ఎంపికచేసిన సెలక్టర్లుసంజుశాంసన్‌కు రిక్తహస్తంచూపించారు. ఆసియాకప్‌కి కూడా సంజుశాంసన్‌ని ఎంపికచేయని విషయం తెలిసిందే. జట్టులోచోటివ్వకపోవడానికి ఆతడు చేసిన తప్పేమిటని డానిష్ నిలదీసాడు. తానైతే రిషబ్‌పంత్‌స్థానంలో సంజుశాంసన్‌ని టీమ్‌లోకి తీసుకునేవాడినని డానిష్ కనేరియా చెప్పాడు. మాజీ హెడ్‌కోచ్‌కూడా ఇదే వ్యాఖ్యలుచేసారు. ఆస్ట్రేలియా పిచ్‌లపై సంజు చక్కడా ఆడతాడని, బ్యాట్‌పైకి బంతిరావడాన్ని ఇష్టంగా చేస్తాడనా, భారత క్రికెటర్లు అందరికంటే సంజు మంచి షాట్స్ వస్తాడని అన్నాడు. బౌన్స్, పేస్‌పిచ్‌లపై సంజుకు మంచి అవగాహన ఉన్నదని ఆతడిని ఎంపికచేయకపోవడం జట్టుకు లోటేనని అన్నాడు.


# ఆసియాకప్ విజేత జట్టుకు శ్రీలంకలో అపూర్వ స్వాగతం



**కొలంబో:** ఆసియాకప్ 2022 విజేతగా నిలిచిన శ్రీలంక జట్టుకు స్వదేశంలో అపూర్వ స్వాగతం లభించింది. ఏమాత్రం అంచనాలు లేకుండా ఆసియాకప్ బరిలోకి దిగిన లంక అసాధారణ ప్రదర్శనతో టైటిల్ తన్నుకునిపోయింది. యావత్‌క్రికెట్‌ప్రపంచాన్ని కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. సూపర్‌ఫోర్‌లో తమకంటే బలమైన భారతజట్టును మట్టికరిపించిన లంక ఫైనల్‌లో పాక్‌ను చిత్తుచేసింది. ఈ విజయంతో దేశంలోని ఆర్థికసంక్షోభం కూడా ఆసియాకప్ విజయం ముందు చిన్నబోయింది. శ్రీలంక గెలిచిన మరుక్షణమే వీధుల్లోకివచ్చి లంకప్రజలు రచ్చచేసారు. తమ విజేతలకు ఊహించని స్వాగతం పలికారు. ఓపెన్‌టాప్ బస్‌లో ఆసియాకప్ టైటిల్‌తో లంక క్రికెటర్లు సందడిచేస్తుంటే బైక్స్ ర్యాలీగా ముందు వెనుక జాతీయ జెండాలతో అభిమానులు సందడిచేసారు. ప్రస్తుతం ఈ విడియో నెట్టింట వైరల్ అవుతోంది. కొలంబో ఎయిర్‌పోర్టునుంచి విక్టరీ పెరేడ్‌నిర్వహించారు. శ్రీలంక క్రికెట్‌బోర్డు, ఆదేశ క్రీడా మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో ఈర్యాలీ నిర్వహించగా ప్రజలు భారీ ఎత్తున ఈ ర్యాలీలోపాల్గొన్నారు.ఇక శ్రీలంక క్రికెట్‌బోర్డు అధికారులను, ఆటగాళ్లను లంకప్రభుత్వ పెద్దలు తస్కరించారు. శక్తివంచనలేకుండాపోరాడి టైటిల్‌ను తెచ్చారని అభినందనలతో ముంచెత్తారు.

# విప్రో బిల్డింగ్, ఐటి పార్కుల కూల్చివేత

**బెంగళూరు, సెప్టెంబరు 13:** ఇండియన్ సిలికాన్ సిటీగా పేరు తెచ్చుకున్న బెంగళూరులో ఆక్రమణల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరద కాల్వలను ఆక్రమించుకుని మరీ నిర్మించిన భారీ భవనాలు, అపార్ట్‌మెంట్ల బృహత్ బెంగళూరు కార్పొరేషన్ అధికారులు తొలగిస్తోన్నారు. దీనికోసం 60కిపైగా బుల్‌డోజర్లు, జెసిబిలను వినియోగిస్తోన్నారు. ఇదివరకు నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా స్పందించని భవనాలను కూడా నేలమట్టంచేస్తోన్నారు. ఇటీవల కురిసిన అతి భారీ వర్షం దెబ్బ నుంచి సిలికాన్ సిటీ బెంగళూరు సగం మునిగిన విషయం విదితమే. ప్రధాన ప్రాంతాలు, టెక్ పార్కులు చెరువులను తలపించాయి. ఆయా ప్రాంతాల్లో మూడురోజుల వరకు వర్షపునీరు నిలిచి ఉందంటే వర్షాల తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. యామలూరు, బెల్లందూరు, సర్జాపుర, వైట్‌ఫీల్డ్, బన్నేరుఘట్ట రోడ్, బసవేశ్వర నగర, యశ్వంతపూర్, పీణ్య, లగ్గెరె, విజయనగర, రాజాజీనగర, మల్లేశ్వరం, శేషాద్రిపురం, మల్లేశ్వరం, మార్థహళ్లి, ఎలక్ట్రానిక్ సిటీ, మాన్యత టెక్ పార్క్ ఇలా దాదాపు అన్ని ప్రాంతాలూ జలమయం అయ్యాయి. వర్షం కారణంగా 225 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ఐటి కంపెనీల యజమానులు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందచేశాయి. ఫ్లైఓవర్లు, మెట్రోలైన్లు నిర్మాణంలో ఉన్న రహదారుల్లో రాకపోకలు సాగించే వాహనదారులు నరకాన్ని చవిచూశారు. ఈ పరిస్థితులు తలెత్తడానికి ఆక్రమణలే ప్రధాన కారణమని ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అక్రమ కట్టడాలను కూల్చేయాలంటూ ఆదేశాలు జారీచేశారు. ఆ వెంటనే బిబిఎంపి అధికారులు బుల్‌డోజర్లు, జెసిబిలతో రంగంలోకి దిగారు. భారీ అపార్ట్‌మెంట్లను కూడా వదల్లేదు. అక్రమ కట్టడాలుగా గుర్తించిన వాటన్నింటినీ కూల్చివేసే పనులను అయిదారు రోజులుగా నిరంతరాయంగా కొనసాగిస్తోన్నారు. మహదేవపుర జోన్‌పరిధిలోకి చళ్లఘట్ట, చిన్నప్పనహళ్లి, బసవన నగర్, ఎస్‌ఆర్ లే అవుట్, జనవనపుర వార్డుల్లో అక్రమ కట్టడాల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. బాగ్‌మనె టెక్‌పార్క్, పూర్వ ప్యారడైజ్, రెయిన్‌బో డ్రైవ్, దొడ్డకనెల్లిలోని విప్రో, ఆర్‌ఎంజెడ్ ఎకోస్పేస్, గోపాలన్ ఎంటర్‌ప్రైజెస్, న దియా స్కూల్, రామగొండనహళ్లిలోని కొలంబియా ఏసియా ఆసుపత్రి, న్యూ హారిజాన్ కాలేజ్, ఆదర్శ్ డెవలపర్స్ ఎప్సిలాన్, దివ్యశ్రీ 77, ప్రెస్టీజ్ గ్రూప్, సాలార్‌పురియా గ్రూప్, నలపాడ్ వంటి ప్రతిష్టాత్మక భవనాలను బిబిఎంపి అధికారులు అక్రమ కట్టడాలుగా గుర్తించారు.




# నాలుగేళ్ల గరిష్టానికి ఎన్‌బిఎఫ్‌సిల వృద్ధి

**ముంబై, సెప్టెంబరు 13:** ఎన్‌బిఎఫ్‌సి రంగానికి సంబంధించి క్రిసిల్ రేటింగ్స్ సానుకూల అంచనాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాటి ఆస్తులు నాలుగేళ్ల గరిష్టస్థాయి అయిన 11-12 శాతం మేర వృద్ధి చెందుతాయని అంచనా వేసింది. కరోనా కారణంగా వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాల పాటు ఎన్‌బిఎఫ్‌సి ఆస్తుల వృద్ధి కుంటుపడిందని, 2021- 22లో కేవలం 5 శాతం వృద్ధికి పరిమితమైనట్లు వివరించింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో వాటి ఆస్తులు రెండంకెల స్థాయిలో పెరగొచ్చని అంచనా వేస్తూ కరోనా ముందున్న 20శాతం వృద్ధి కంటే తక్కువేనని పేర్కొంది. బ్యాంకుల నుంచి తీవ్ర పోటీ ఉండడం, వడ్డీరేట్ల పెరుగుదల కొన్ని విభాగాల్లో ఎన్‌బిఎఫ్‌సిల పోటీతత్వాన్ని ప్రభావితం చేస్తాయని అంచనా వేసింది. దీనివల్ల ఎన్‌బిఎఫ్‌సిలు అధిక రాబడులు వచ్చే విభాగాలపై దృష్టిసారించొచ్చని పేర్కొంది. ఎన్‌బిఎఫ్‌సి ఆస్తుల్లో సగం మేర వాహన రుణాలే ఉంటాయి. ఇవి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 11-13 శాతం వరకు పెరుగుతాయని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేసింది. క్రితం రెండు ఆర్థిక సంవత్సరాల్లోనూ వాహన రుణాల్లో వృద్ధి 3-4శాతంగానే ఉన్న విషయాన్ని గుర్తుచేసింది. పునర్ వినియోగ వాహన రుణాల్లో అధిక వృద్ధిని ఎన్‌బిఎఫ్‌సిలు చూస్తాయని, వీటిల్లో అధిక మార్జిన్లు ఉంటాయనే విషయాలను ప్రస్తావించింది. వాహన రుణాలు ఆశాజనకంగా ఉండడం, ఇన్‌ఫ్రా రంగం నుంచి వాహనాలను మార్చేందుకు బలమైన డిమాండ్ ఉంటుందని క్రిసిల్ తెలిపింది. తీవ్ర పోటీ, పెరిగే వడ్డీరేట్ల వల్ల కొత్త వాహన రుణాల్లో బ్యాంకులు పైచేయి చూపించొచ్చని పేర్కొంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 130 |
| డ్రెస్డ్ | (Dressed) | 152 |
| విత్ స్కిన్ | (with skin) | 220 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 251 |

# అలా చేస్తే ఉద్యోగాలు హుష్‌కాకి!

**ముంబై, సెప్టెంబరు 13:** కరోనా మహమ్మారి అన్ని రకాల ఆర్థిక వ్యవస్థలను కుప్పకూల్చితే కొందరి ఐటి ఉద్యోగులకు మాత్రం కలిసొచ్చింది. ముఖ్యంగా అనివార్యంగా మారిన వర్క్ ఫ్రమ్ హోం విధానంతో ఉద్యోగులకు ఎంచక్కా ఇంటి వద్దే ఉంటూ పనిచేసుకునే వెసులుబాటు కలిగింది. అయితే ఈ వెసులుబాటును కొందరు ఉద్యోగులు దుర్వినియోగం చేశారు. కరోనా తర్వాత పరిణామాల నేపథ్యంలో మూన్ లైటింగ్ అనే అంశం తెరపైకి వచ్చింది. ఒక కంపెనీలో ఉద్యోగం చూస్తూ మరో కంపెనీ కోసం పనిచేయడాన్ని మూన్ లైటిం విధానంగా అభివర్ణిస్తున్నారు. వర్క్ ఫ్రమ్ హోం విధానాన్ని ఆసరగా చేసుకొని ఒక కంపెనీకి తెలియకుండా మరో సంస్థలో పనిచేస్తూ కొందరు ఐటి ఉద్యోగులు రెండు చేతులా సంపాదిస్తున్నారు. అయితే ఇలా చేయడం కంపెనీల నిబంధనలకు విరుద్ధం. ఒక సంస్థకు చెందిన డేటా మరో కంపెనీకి లీకయ్యే ప్రమాదం ఉండడం వల్ల కంపెనీలు ఈ విధానాన్ని ఎంకరేజ్ చేయవు. ఈ నేపథ్యంలోనే దొంగచాటుగా రెండు కంపెనీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఐటి కంపెనీలు వార్నింగ్ ఇస్తున్నాయి. ఇప్పటికే విప్రో చైర్మన్ ప్రేమ్ జీ మూన్‌లైటింగ్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, సంస్థ నిబంధనలను ఉల్లంఘించిన వారిని తొలగించేందుకు కూడా వెనకాడమని తెలిపారు. ఇదిలా ఉండగా, తాజాగా ఈ వరుసలో మరో దేశీయ ప్రముఖ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ వచ్చి చేరింది. ఉద్యోగుల ప్రవర్తనా నియమావళి నిబంధనల ప్రకారం మూన్‌లైటింగ్ విధానం అనుమతించబోయేది లేదని ఉద్యోగులకు ఇన్ఫోసిస్ ఇ-మెయిల్స్ పంపించింది. ఈ విషయంలో ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని తెలిపింది. 'నో టూ టైమింగ్', 'నో మూన్‌లైటింగ్', 'నో డబుల్ లైఫ్' అనే ట్యాగ్‌లైన్‌లతో ఇన్ఫోసిస్ ఉద్యోగులు ఇతర సంస్థలకు చెందిన పనులు చేయకూడదనే సందేశాన్ని ఇచ్చింది. ఇన్ఫోసిస్‌లో ఉద్యోగంలో చేరే సమయంలో ఇచ్చే ఆఫర్ లెటర్‌లోనే ఇతర కంపెనీల కోసం పనిచేయకూడదనే నిబంధన ఉంటుందని సదరు మెయిల్‌లో ప్రస్తావించారు.




# ఆప్టెక్ ఏవియేషన్‌తో జిఎంఆర్ డీల్

**ముంబై, సెప్టెంబరు 13:** విమానాశ్రయ నిర్వహణ, కస్టమర్ల సేవలకు సంబంధించి కోర్సును ఆఫర్ చేసేందుకు ఆప్టెక్ ఏవియేషన్ అకాడమీతో, జిఎంఆర్ ఏవియేషన్ అకాడమీ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. ఈ కోర్సులో చేరే అభ్యర్థులకు ఆప్టెక్ తన కేంద్రాల్లో పూర్తిస్థాయి శిక్షణ అందించాల్సి ఉంటుంది. ఆ తర్వాత కోర్సులో మిగిలిన భాగాన్ని ఢిల్లీ ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోని జిఎంఆర్ ఏవి యేషన్ అకాడమీలో పూర్తి చేయాలి అని జిఎంఆర్ ప్రకటించింది. ఈ కోర్సు అనంతరం వారికి ఉపాధి లభించనుంది. ఎయిర్‌పోర్ట్ గ్రౌండ్ స్టాఫ్, టికెటింగ్, ప్యాసింజర్ సర్వీస్, సెక్యూరిటీ, క్యాబిన్ క్రూ తదితర విభాగాల్లో ఉపాధి అవకాశాలు ఉంటాయి.



# వాణిజ్యం

# నాలుగో రోజూ స్టాక్ సూచీల్లో లాభాలే

**ముంబై, సెప్టెంబరు 13:** అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో దేశీయ సూచీలు మంగళవారం లాభాల్లోనే ముగిసాయి. ఉదయం నుంచీ మార్కెట్లు కొనుగోళ్లతోనే కళకళలాడాయి. దీంతో వరుసగా నాలుగో రోజూ లాభాల్లోనే ముగిసాయి. సెన్సెక్స్ చివరికి 455.95 పాయింట్లు పెరిగి 60,571.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 133.70 పాయింట్లు పెరిగి 18,070.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, ఎల్అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స, టైటాన్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి, పవర్‌గ్రిడ్ కార్పొరేన్, ఐటిసి, రిలయన్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, డాక్టర్ రెడ్డీస్, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 79.14 రూపాయల వద్ద నిలిచింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఇంట్రాడేలో 3,568.90 రూపాయల వద్ద కొత్త గరిష్టానికి చేరింది. దీంతో కంపెనీ మార్కెట్ టర్నోవర్ 4.06 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. అదానీ గ్రూప్ కంపెనీల్లో రూ.4 లక్షల కోట్ల మార్కెట్ విలువ అందుకున్న నమోదిత సంస్థల్లో ఇది నాలుగోది. మొత్తంగా బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల్లో అత్యధిక మార్కెట్ విలువ గల కంపెనీల జాబితాలో 15వ స్థానంలో ఉంది. చివరకు కంపెనీ షేరు ధర 2.78 శాతం పెరిగి 3,560.10 రూపాయల వద్ద నిలిచింది.



# ఆపిల్‌కు భారీ జరిమానా

**బ్రెజిల్, సెప్టెంబరు 13:** టెక్ దిగ్గజం ఆపిల్ తయారు చేసే ఐఫోన్లకు ప్రపంచవ్యాప్తంగా ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఏదైనా ఐఫోన్ కొత్త మోడల్ వస్తుందంటే మొబైల్ ప్రియుల ఆనందం చెప్పనక్కర్లేదు. తాజాగా ఆపిల్ తీసుకువస్తున్న ఐఫోన్-14 మోడల్‌పైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బ్రెజిల్‌లో ఐఫోన్ కొత్త మోడల్‌కు చుక్కెదురైంది. బ్రెజిల్‌లో ఐఫోన్ కొత్త మోడల్‌కు చుక్కెదు రైంది. బ్రెజిల్‌లో ఐఫోన్-14 అమ్మకాలపై నిషేధం విధించారు. ఈ మోడల్ పవర్ అడాప్టర్ లేకుండా వస్తుండడమే అందుకు కారణం. తమ దేశంలో పవర్ అడాప్టర్ లేకుండా ఐఫోన్లను విక్రయిం చడంపై నిషేధం విధిస్తున్నట్లు బ్రెజిల్ న్యాయ, ప్రజాభద్రత శాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఆపిల్ సంస్థకు రూ.18.50 కోట్ల భారీ జరి మానా విధిం చింది. పవర్ అడాప్టర్ లేకుండా ఫోన్ ను విక్రయించడం వినియోగ దారుల పట్ల వివక్ష చూపించడమేనని, పవర్ అడాప్టర్ లేని ఫోన్ అసంపూర్ణ ఉపకరణం అవుతుందని బ్రెజిల్ వినియోగదారుల ఫోరం 'సెనాకాన్' స్పష్టం చేసింది. కాగా బ్రెజిల్ ప్రభుత్వ నిర్ణయంపై అప్పీలుకు వెళ్లాలని ఆపిల్ నిర్ణయించింది. బ్రెజిల్ ప్రభుత్వ అభ్యంతరాలపై సంప్రదింపులు జరుపుతామని పేర్కొంది.





VCI న్యూఢిల్లీ, భారత ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన మరియు RAJUVAS, బికనేర్‌కు అనుబంధం గలది
K-2021-9-సౌరభ్ కాలేజ్ (E-20108)
SHOURABH
COLLEGE OF VETERINARY SCIENCE
B.V.Sc. & A.H.
10 + 2 సైన్స్ స్ట్రీమ్,
NEET హాజరు (2022) అడ్మిషన్ కౌన్సిలింగ్ & కన్సల్టెన్సీ
మేనేజ్‌మెంట్ కోటా సీట్ సెషన్ 2022-23
జైపూర్ విమానాశ్రయం సమీపంలో హిండాన్ సిటీ, కరౌలీ (రాజస్థాన్)
8306980522, 7976977820

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.